Crime News

# ది క్రైమ్ న్యూస్

తెలుగు దినపత్రిక

మంగళవారం 14 జనవరి 2025 / సంపుటి: 24 సంచిక: 10 పేజీలు: 12 వెల: రూ.4.00

TELANGANA & ANDHRA PRADESH




## కిషన్ రెడ్డి నివాసంలో ఘనంగా సంక్రాంతి వేడుకలు

- ముఖ్య అతిథిగా హాజరైన ప్రధాని మోడీ,స్పీకర్ ఓం బిర్లా
- చిరంజీవి, పలువురు కేంద్రమంత్రులు, నేతల రాక



మిగతా 2లో..

## తెలుగు ప్రజలకు సిఎంల శుభాకాంక్షలు

- సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన బాబు, రేవంత్

హైదరాబాద్,జనవరి13 : కొత్త ఏడాదిలో వచ్చే తెలుగువారి పెద్ద పండుగ సంక్రాంతి. మూడు రోజుల పాటు జరిగే ఈ పండుగ తొలిరోజు భోగి. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, తెలంగాణ



మిగతా 2లో..

# ఇచ్చిన హామీలు నురువేరుస్తున్నాం

- మంచి పనులు చేసి శభాష్ అనిపించుకుంటాం
- సాగునీటి సమస్యలను తీర్చేలా కార్యాచరణ
- పది నియోజకవర్గాలకు నీరందించే బాధ్యత మాదే
- మంచుకొండ ఎత్తిపోతల పథకానికి మంత్రుల శంకుస్థాపన

ఖమ్మం,జనవరి13 : ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రాబోయే నాలుగేళ్లలో అన్ని ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తామని మంత్రులు స్పష్టం చేశారు. సీతారామ పూర్తి చేసి గోదావరి జలాలు.. ఖమ్మం జిల్లాకు తీసుకు వస్తామన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచిన మీ త్యాగాలు మర్చిపోమని పేర్కొన్నారు. గత ప్రభుత్వం రూ. పది వేల కోట్లు ఖర్చు చేసి ఒక్క ఎకరాకు కూడా సాగునీరు ఇవ్వలేదని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. జూలూరుపాడు టన్నెల్ పూర్తయితే.. పాలేరుకు గోదావరి జలాలు వస్తాయన్నారు.



ఖమ్మం జిల్లాలోని 10 అసెంబ్లీ నియోజకవర్గాలు సస్యశ్యామలం చేయాలన్నదే తన రాజకీయ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. అలాగే సీతారామ ప్రాజెక్ట్ పూర్తి కావడంతోపాటు భద్రాచలంకి రైల్వే లైన్, కొత్తగూడెంకు ఎయిర్ పోర్ట్ రావాలన్నారు. మీ కష్టాలు తెలుసు, మీ అవసరాలు సైతం తనకు తెలుసునన్నారు. అన్ని పనులు పూర్తి

మిగతా 2లో..






## తెలంగాణ పసుపు బోర్డు ఏర్పాటు

- చైర్మన్‌గా పల్లె గంగారెడ్డి నియామకం



న్యూఢిల్లీ,జనవరి13 : తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం సంక్రాంతి పండుగ సందర్భంగా శుభవార్త అందించింది. నిజామాబాద్

మిగతా 2లో..

## పేదల సొంత ఇంటి కల నెరవేరబోతోంది

- పేదలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తోంది
- మోడల్ ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన పొంగులేటి



ఖమ్మం,జనవరి13 :తెలంగాణ రాష్ట్రంలో పేదల సొంత ఇంటి కల నెరవేరబోతోందని రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. . తెలంగాణ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తోందని అన్నారు. ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగిస్తున్నామని తెలిపారు. ఖమ్మం జిల్లాలోని పాలేరు నియోజకవర్గం కుసుమంచిలో నిర్మించిన మోడల్ ఇందిరమ్మ ఇళ్లను సోమవారం ప్రారంభించారు. రూ. 5 లక్షల వ్యయంతో నిర్మించిన ఇంటిని మంత్రి శ్రీనివాస రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ఎన్ని

మిగతా 2లో..

# జడ్ మోడ్ సొరంగాన్ని ప్రారంభించిన ప్రధాని మోడీ

- పటిష్ట భద్రతను ఏర్పాటు చేసిన అధికారులు
- జడ్ మోడ్ సొరంగం పొడవు 6.5 కిలోమీటర్లు
- టన్నెల్ నిర్మాణం కోసం ఏకంగా రూ.2,500 కోట్లు ఖర్చు

న్యూఢిల్లీ, జనవరి 13 : ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం జమ్ముకశ్మీర్‌లోని సోన్‌మార్గ్ ప్రాంతంలో జడ్ మోడ్ సొరంగాన్ని ప్రారంభించారు. ప్రధాని రాక నేపథ్యంలో జమ్ముకశ్మీర్‌లో అధికారులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. టన్నెల్ ప్రారంభోత్సవంలో జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ తదితరులు పాల్గొన్నారు. శ్రీనగర్ నుంచి కార్గిల్ వెళ్లే దారిలో శ్రీనగర్-లేహ్ జాతీయ రహదారిపై ఈ టన్నెల్‌ను నిర్మించారు. ఈ టన్నెల్ నిర్మాణం కోసం ఏకంగా రూ.2,500 కోట్లు ఖర్చు చేశారు. భారత రక్షణ రంగానికి వ్యూహాత్మకంగా ఈ టన్నెల్ చాలా కీలకం కానుంది. ఈ జడ్ మోడ్ సొరంగం 6.5 కిలోమీటర్ల పొడవు ఉంది. ఈ టన్నెల్ ద్వారా ఏ సీజన్‌లోనైనా లడఖ్‌కు చేరుకోవడానికి వీలవుతుంది. టన్నెల్‌కు సంబంధించి 2015లో ప్రారంభమైన నిర్మాణ పనులు గత ఏడాది పూర్తయ్యాయి. ఈ జెడ్ మోడ్ టన్నెల్ భారత్‌కు వ్యూహాత్మకంగా చాలా కీలకమైనది. దాదాపు సముద్రమట్టానికి 8,500 అడుగుల ఎత్తులో దీన్ని నిర్మించారు. అత్యంత శీతలమైన లడఖ్‌ను ఏ సీజన్‌లో అయినా సందర్శించేందుకు ఈ టన్నెల్ ఉపయోగపడనుంది. ఈ సొరంగం రవాణా వ్యవస్థతోపాటు రక్షణ వ్యవస్థకు కూడా కీలకం కానుంది. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ సోనామార్గ్ పట్టణానికి టన్నెల్ ద్వారా వెళ్లొచ్చు. జమ్ముకశ్మీర్‌లో 'జడ్ మోడ్' టన్నెల్ ఏర్పాటుతో కార్గిల్ మరింత సురక్షితంగా మారింది. గతంలో కార్గిల్‌లో పాకిస్తాన్ ఉగ్రవాదులు దుశ్చర్యలకు పాల్పడగా భారత్ ఏకంగా యుద్ధమే చేయాల్సి వచ్చింది. శీతాకాలంలో తీవ్రంగా మంచు కురిసే సమయాన్ని ఆసరా చేసుకుని ఉగ్రవాదులు భద్రతాబలగాలపై దాడులకు తెగబడ్డారు. అప్పట్లో కార్గిల్ ప్రాంతం పాకిస్థాన్ ఉగ్రవాదుల హస్తగతమైతే శ్రీనగర్ లేహ్ మధ్య రాకపోకలు నిలిచిపోయేవి. ఇప్పుడు సొరంగం ద్వారా సైన్యం కార్గిల్‌కు వేగంగా చేరుకునే అవకాశం ఉంది.




## ఏపీలో ఐదుగురు ఐపీఎస్ అధికారుల బదిలీ

అమరావతి,జనవరి13 : ఏపీలో ఐదుగురు ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 2021-22 బ్యాచ్‌కు చెందిన ఐదుగురు ఐపీఎస్‌లను బదిలీ చేస్తూ సీఎస్ కె.విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. గ్రేహౌండ్స్ విభాగంలో అస్సాల్ట్ కమాండర్లుగా ఉన్న ఈ బ్యాచ్ కు చెందిన అధికారులందరికీ ఏఎస్పీలుగా పోస్టింగ్ ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నవజ్యోతి మిశ్రాను చింతపల్లి ఏఎస్పీగా, నంద్యాల ఏఎస్పీగా మందా జావళి అల్ఫోన్‌ను నియమించారు. రాజంపేట ఏఎస్పీగా మనోజ్ రామ్‌నాథ్ హెగ్డే, కాకినాడ ఏఎస్పీగా దేవరాజ్ మనీష్, తాడిపత్రి ఏఎస్పీగా రోహిత్ కుమార్ చౌదరిని బదిలీ చేశారు. అలాగే కాకినాడ ఏఎస్పీగా పాటిల్ దేవరాజ్ మనీశ్, తాడిపత్రి ఏఎస్పీగా రోహిత్ కుమార్ చౌదరి, రాజంపేట ఏఎస్పీగా మనోజ్ రామ్నాథ్ హెగ్డే బదిలీ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు.

## ప్రారంభమైన మహాకుంభమేళా

- తొలిరోజే కోటిన్నరమంది పుణ్యస్నానాలు



ప్రయాగ్‌రాజ్,జనవరి13 : ఉత్తరప్రదేశ్‌లోని ప్రయోగ్‌రాజ్ లో ప్రారంభమైన మహా కుంభమేళా కు తొలిరోజే భక్తులు పోటెత్తారు. గంగ, యమున, సరస్వతీ నదుల సంగమంలో 1.50 కోట్ల మంది పవిత్ర స్నానాలు చేశారు. సోమవారంనాడు పుష్య పౌర్ణమి

మిగతా 2లో..

## ఎక్కడా సమన్వయ లోపం లేదు

- సమిష్టి నిర్ణయాలతో ముందుకు వెళుతున్నాం
- సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారాలు తగవు
- స్పష్టం చేసిన టిటిడి ఇవో, చైర్మన్

తిరుమల,జనవరి13 : తిరుపతి తొక్కిసలాట ఘటన తర్వాత సోషల్ మీడియాలో టీటీడీపై రకరకాల పోస్టులు పెడుతున్నారు.. అయితే, సోషల్ మీడియాలో టీటీడీపై తప్పువు వార్తలు ప్రచారం చేయడం దురదృష్టకరం అని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు అన్నారు..తిరుమల అన్నమయ్య భవన్‌లో సోమవారం టిటిడి ఈవో, టిటిడి అదనపు ఈవోలతో కలసి టిటిడి ఛైర్మెన్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. దర్శన టిక్కెట్లు తిరుపతిలోనే జారి చేస్తామని స్పష్టం చేశారు.. అయితే, మార్పులు చేయాల్సి వస్తే వచ్చే ఏడాదికి నిర్ణయం తీసుకుంటాం అన్నారు..



మిగతా 2లో..

## జగన్ సంక్రాంతి శుభాకాంక్షలు



అమరావతి,జనవరి13 : ఈ పండుగ అందరి కుటుంబాల్లో భోగభాగ్యాలు నింపాలి' అని వైసిపి అధినేత వైఎస్.జగన్ ఆకాంక్షించారు. నేడు భోగి పండుగను పురస్కరించుకొని ? వైఎస్.జగన్ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు.

మిగతా 2లో..

## తెలుగు ప్రజలకు సిఎంల శుభాకాంక్షలు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలు తెలుగు ప్రజలకు భోగి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎక్స్‌లో ట్వీట్ చేశారు. భోగిమంటలతో సమస్యలు తీరిపోయి ప్రతి ఇంటా భోగ భాగ్యాలు కలగాలని ఇద్దరు సీఎంలు ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరికి సీఎం చంద్రబాబు భోగి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. 'పవిత్రమైన ఈ భోగి పండుగ మీకు, మీ కుటుంబానికి కొత్త వెలుగులు తేవాలని, పాత బాధలు పోయి సానుకూల దృక్పథంతో జీవితంలో ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. భోగి మంటలతో మీ సమస్యలన్నీ తీరిపోయి మీకు భోగ భాగ్యాలు కలగాలని ఆకాంక్షిస్తున్నాను. మీ ఆశలు, ఆశయాలూ తీర్చడానికి ప్రజాప్రతినిధులుగా మేం అన్ని వేళలా మీతోనే ఉంటామని ఈ సందర్భంగా హామీ ఇస్తున్నాను. మీ అందరికి మరొక్క మారు భోగి పండుగ శుభాకాంక్షలు.' అని ట్వీట్ చేశారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తెలుగు ప్రజలకు భోగి పండుగ సందర్భంగా శుభాకాంక్షలు చెప్తూ ఇలా ట్వీట్ చేశారు. 'పాత నిర్బంధపు చీకట్లను రూపుమాపుతూ, కొత్త కాంతులు పంచే భోగి మంటలు... ప్రజా పాలన తెచ్చిన మంచి మార్పులతో ప్రతి ఇంటా భోగభాగ్యాలు వెల్లివిరియాలని' ముఖ్యమంత్రి ఆకాంక్షిస్తూ అధికారిక ఖాతాలో ట్వీట్ చేశారు.

## కిషన్ రెడ్డి నివాసంలో ఘనంగా సంక్రాంతి వేడుకలు

న్యూఢిల్లీ,జనవరి13 : తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి. రంగురంగుల రంగవల్లులతో గ్రామాలు, పట్టణాలు ముస్తాబు కాగా.. కోడి పందేలు, ఎడ్ల పందేలతో పండగను ఘనంగా నిర్వహిస్తున్నారు. మరోవైపు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఇంట్లో సంక్రాంతి సంబరాలు హోరెత్తిపోతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలోని ఆయన నివాసంలో సోమవారం సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ వేడుకకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీతోపాటు పలువురు కేంద్ర మంత్రులు, సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలన చేశారు. ఈ వేడుకల్లో స్పీకర్ ఓం బిర్లా, కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసరాజు, సినీనటుడు చిరంజీవి, ఏఐజీ ఆసుపత్రి ఛైర్మన్ డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి, పీవీ సింధు వివిధ రంగాల ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను మోదీ వీక్షించారు. గాయని సునీత పాటలతో అలరించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీకి వెంకటేశ్వరస్వామి ప్రతిమను కిషన్‌రెడ్డి అందజేశారు. ఎంపీలు లక్ష్మణ్, అనురాగ్ ఠాకూర్, ఈటెల రాజేందర్, ధర్మపురి అరవింద్, రఘునందన్ రావు, లక్ష్మణ్, గోడెం నగేష్, బాలశౌరి, కొండ విశ్వేశ్వర్ రెడ్డి , డి.కె.అరుణ సహా పలువురు తెలంగాణ బీజేపీ నేతలు సైతం వేడుకలో పాల్గొన్నారు. అలాగే లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్ర మంత్రులు గజేంద్ర సింగ్ షెకావత్, జ్యోతి రాధిత్య సింధియా, మనోహర్ లాల్ కట్టర్, పెమ్మసాని చంద్రశేఖర్, బండి సంజయ్, సతీశ్ చంద్ర దూబే, శ్రీనివాస్ వర్మ హాజరయ్యారు. మరోవైపు పలువురు ఎంపీలు, పారిశ్రామికవేత్తలు, బీజేపీ నేతలు కిషన్ రెడ్డి నివాసానికి భారీగా చేరుకున్నారు. కేంద్ర మంత్రి నివాసానికి చేరుకున్న ప్రధాని మోదీకి కిషన్ రెడ్డి, చిరంజీవి, పెమ్మసాని చంద్రశేఖర్ సాదర స్వాగతం పలికారు. సంక్రాంతి వేడుకల నేపథ్యంలో తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా కిషన్ రెడ్డి ఇంటిని ముస్తాబు చేశారు. అతిథులకు తెలుగు వంటలను సైతం రుచి చూపించేలా పలు వంటకాలను సిద్ధం చేశారు.

## తెలంగాణ పసుపు బోర్డు ఏర్పాటు

కేంద్రంగా కొత్తగా పసుపు బోర్డ్ ఏర్పాటు చేయాలని కేంద్రం నిర్ణయించింది. ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించి, పల్లె గంగారెడ్డిని పసుపు బోర్డు ఛైర్మన్‌గా నియమించినట్లు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఎంపి బండి సంజయ్ ప్రయత్నం ఫలించి బోర్డు ఏర్పాటు జరిగింది. గతంలో స్పైసెస్ బోర్డు ఏర్పాటు చేయగా, ప్రత్యేకించి పసుపుబోర్డు ఏర్పాటు చేయాలన్న డిమాండ్ వచ్చింది. ఈ నిర్ణయంతో తెలంగాణలో పసుపు రైతుల క్రయ, విక్రయాలు, ప్రాసెసింగ్‌కు మరింత ప్రోత్సాహం లభించనుంది. నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డు ప్రారంభోత్సవం జరగనున్నది. ఈ కార్యక్రమం తెలంగాణకు మరో ప్రాముఖ్యమైన మైలురాయి కానుంది. ఈ కార్యక్రమానికి కేంద్ర వాణిజ్య, పరిశ్రమల, వ్యవసాయ శాఖల అధికారులు, పశ్చిమ రాష్ట్రాల ఇతర వ్యవసాయ సంబంధిత నాయకులు, తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నట్లు తెలిసింది. ప్రారంభోత్సవం సందర్భంగా పసుపు రైతులకు సంబంధించి వ్యూహాలు, నూతన ప్రాజెక్టులు, కేంద్ర ప్రభుత్వ విధానాలు, సహాయ కార్యక్రమాలను ప్రకటించే అవకాశం ఉంది. రైతులకు పసుపు విక్రయాలు, మార్కెట్‌కు ఉన్న అవరోధాలు, రుణాల వంటి అంశాలపై పలు ముఖ్యమైన చర్చలు జరగనున్నాయి. పసుపు రైతుల సమస్యలు, అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టేందుకు కేంద్రం ఈ బోర్డు స్థాపించనుంది. తెలంగాణ రాష్ట్రంలో పసుపు సాగులో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్న నిజామాబాద్, కొమురంభీం ఇతర జిల్లాలలోని రైతులకు ఈ బోర్డు ద్వారా మరింత సాయం అందనుంది. కేంద్ర ప్రభుత్వం పసుపు పంటను ఒక ప్రత్యేకమైన పరిశ్రమగా భావించి, రైతుల సమస్యలు పరిష్కరించేందుకు ఈ బోర్డు ఏర్పాటును ప్రకటించింది. మరోవైపు ప్లలె గంగారెడ్డి రైతు సంక్షేమం కోసం పోరాడిన వ్యక్తి. ఆయన వ్యవసాయ రంగం మీద అవగాహన, పసుపు రైతుల సమస్యలను అర్థం చేసుకోవడంలో అనుభవం ఉన్న వ్యక్తి కావడంతో ఆయన నియామకాన్ని కేంద్రము సమర్థించింది. ఆయన మార్కెట్ ప్రవర్తన, గుణాత్మక అభివృద్ధిపై అనేక మార్గదర్శకాలపై అభిప్రాయం వెల్లడించారు. పసుపు బోర్డు ఏర్పాటు ద్వారా రైతులకు అనేక కొత్త అవకాశాలు రానున్నాయి. రైతులు పసుపు పంటను మరింత మంచి ధరలలో విక్రయించేందుకు మరింత సహాయాన్ని అందుకుంటారు. దీంతోపాటు పసుపు ప్రాసెసింగ్, ఎగుమతుల ప్రోత్సాహం, నూతన టెక్నాలజీలను ఉపయోగించి పంటల ఉత్పత్తి పెంచడం వంటి అంశాలపై రైతులకు మరింత అవగాహన పెరుగుతుంది. ఈ కొత్త బోర్డు ఏర్పాటుతో రైతులకు మంచి అవకాశం దక్కనుంది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల అనేక మంది రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## పేదల సొంత ఇంటి కల నెరవేరబోతోంది

కుట్రలు, ఎన్ని ఆటంకాలు ఎదురైనా పేదల కల నెరవేర్చుతామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రంలో రాజకీయాలు, కులమతాలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు జరుగుతుందని తెలిపారు. ఒక్క రూపాయి ఎవరికీ ఇవ్వాల్సిన పని లేదని స్పష్టం చేశారు. కేవలం పేదవారయితే చాలు ఇందిరమ్మ ఇల్లు వస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు నిరంతర పక్రియ అని చెప్పారు. సంక్రాంతి పండుగ సందర్భంగా రాష్ట్రంలో పేదవాడికి తీయని కబురు చెబుతున్నామని అన్నారు. త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేయబోతున్నామని అన్నారు. నాలుగేళ్లలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరుగబోతోందన్నారు. రైతులకు రైతు బంధు పథకం ద్వారా ఎకరాకు రూ. 12 వేలు ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో అర్హులైన పేదలకు రేషన్ కార్డు ఇవ్వబోతున్నామని చెప్పారు. రాష్ట్రంలో భూమి లేని నిరుపేదలకు దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఇందిరమ్మ భరోసా పథకం ద్వారా రూ.12 వేలు రెండు విడతలుగా ఇవ్వబోతున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

# ప్రారంభమైన మహాకుంభమేళా

సందర్భంగా బీహార్, హర్యానా, బెంగాల్, ఒడిశా, ఢిల్లీ, ఉత్తరాఖండ్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ సహా పలు రాష్ట్రాల నుంచి వేలాదిగా భక్తులు తరలిరావడంతో వివిధ ఘాట్లు కిటకిలలాడాయి. మహాకుంభమేళా వేలాదిగా తరలి వస్తున్న భక్తులకు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అభినందనలు తెలిపారు. పుష్యమాస పౌర్ణమి రోజున త్రివేణి సంఘంలో పవిత్ర స్నానాల కోసం విచ్చేసి సాధువులు, కల్పవాసీలు, భక్తులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. 'మహా కుంభమేళా తొలిరోజు సనాతన ధర్మాన్ని ఆచరించే 1.50 కోట్ల మంది స్వచ్ఛమైన త్రివేణీ జలాల్లో పవిత్ర స్నానాలు చేయడం ద్వారా ఈ పండుగను విజయవంతం చేశారు. ఇందుకు సహకరించిన మహాకుంభ మేళా అడ్మినిస్ట్రేషన్, ప్రయాగ్‌రాజ్ అడ్మినిస్ట్రేషన్, మున్సిపల్ కార్పొరేషన్ ప్రయాగరాజ్, స్వచ్ఛాగ్రహీలు, గంగా సేవాదూత్‌లు, కుంభ్ సేవక్లు, మత-సామాజిక సంస్థలు, వివిధ వాలంటీర్లు, మిత్రులు, మీడియా ప్రపంచం సహా మహాకుంభ్‌తో మమేకమైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన వివిధ శాఖలకు ధన్యవాదాలు తెలియజేస్తు?న్నాను' అని యోగి పేర్కొన్నారు. 'మహాకుంభ్' భిన్నత్వంలో ఏకత్వం సందేశాన్ని చాటుతూ భిన్న సంస్కృతులను ఏకం చేస్తోందని యోగి ఆదిత్యనాథ్ ఒక ట్వీట్‌లో అభివర్ణించారు. సాంస్కృతీ సమ్మేళనం ఎక్కడుంటుందో విశ్వాసం, సామరస్యం అక్కడే ఉంటుందన్నారు. ప్రయోగ్‌రాజ్ సనాతన ధర్మానికి ప్రతీకగా నిలుస్తోందని చెప్పారు. కాగా, తెల్లవారుజాము నుంచి దట్టమైన పొగమంచు, తీవ్రమైన చలిగాలులు ఉన్నప్పటికీ లెక్కచేయకుండా వేలాది మంది భక్తులు త్రివేణీ సంగమంలో పవిత్ర స్నానాలకు ఎంతో ఉత్సాహంగా తరలివచ్చారు. వయోభేదం లేకుండా అన్ని రంగాలకు చెందిన ప్రజలు పవిత్ర స్నానాలతో పులకించిపోయారు. భజనలు, జై గంగా మయ్యా నినాదాలు మధ్య 'మహాకుంభ్' అంగరంగ వైభవంగా మొదలైంది.

# ఇచ్చిన హామీలు నురువేరుస్తున్నాం

చేసి.. మీతో శబాష్ అనిపించుకుంటా నని.. అంతే తప్ప. ఛీ ఛీ అని మాత్రం అనిపించుకోనని ఆయన పేర్కొన్నారు. సోమవారం ఖమ్మం జిల్లాలోని రఘునాథపాలెం మండలం మంచుకొండ ఎత్తిపోతల పథకానికి తుమ్మలతోపాటు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగిలేటి శ్రీనివాసరెడ్డి తదితరులు శంకుస్థాపన చేశారు. అనంతరం వరుసగా మంత్రులు మాట్లాడారు. ఆ క్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఈ ఏడాది సత్తుపల్లి ట్రంక్ పూర్తి చేసి గోదావరి జలాలను పూర్తి చేస్తానని స్పష్టం చేశారు. పామాయిల్ సాగు చేయాలని ఈ సందర్భంగా రైతులకు ఆయన పిలుపు నిచ్చారు. ప్రతి జిల్లాలో పామాయిల్ ఫ్యాక్టరీలు స్థాపించి.. రైతులను రాజులుగా నిలబెట్టే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదని ఆయన పేర్కొన్నారు. 46 మండలాలకు సాగు నీరు అందించే భాగ్యం తనకు దక్కిందంటూ మంత్రి తుమ్మల ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేశారు. ఒక్క రఘునాథ పాలెం మండలానికి సాగు నీరు ఇవ్వలేక పోయానన్న బాధ గతంలో ఉండేదని.. ఇప్పుడా ఆ బాధ సైతం తనకు లేదన్నారు. మీరు పామాయిల్ సాగు చేయండి.. ఉగాది నాటికి సాగు నీరు తీసుకు వచ్చి మీ మొక్కలు బతికిస్తాంటూ రైతులకు మంత్రి తుమ్మల భరోసా ఇచ్చారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యం వచ్చి ఏడాది పూర్తియిందని గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను ఒకోక్కటిగా నెరవేరుస్తున్నామని అన్నారు. ప్రతిపక్షం అవాక్కులు చవాక్కులు పేలినా.. వాటిని పట్టించుకోకుండా అభివృద్ధి, సంక్షేమం కొనసాగిస్తున్నామని తెలిపారు. ప్రతి పేద వాడికి అభివృద్ధి సంక్షేమం అందజేస్తామన్నారు. అలాగే మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. 2500 ఎకరాలకు సాగునీరు అందించే ఎత్తిపోతల పథకం పనులు ప్రారంభించటం సంతోషంగా ఉందన్నారు. అపర భగీరథుడు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మీకు మంత్రిగా ఉండటం అదృష్టమని పేర్కొన్నారు. మంత్రులమంతా సమన్వయంతో పని చేస్తున్నామని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మంచుకొండ ఎత్తిపోతల ప్రాజెక్ట్ ను తక్కువ ఖర్చు రూ. 54 కోట్లతో 2,500 ఎకరాలకు సాగునీరు అందించనుండడం సంతోషంగా ఉందన్నారు. చరిత్రలో ఏ ప్రభుత్వం చేయని విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు తాము అమలు చేస్తున్నామని చెప్పారు. ఖమ్మం జిల్లాకు వ్యవసాయంతో పాటు పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ను మంత్రి తుమ్మల పట్టబట్టి మరి సాధించారన్నారు. సంక్రాంతి కానుకగా రఘునాథపాలెం ప్రజలకు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ఇవ్వాలని తుమ్మల పట్టుబట్టారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మంత్రులమందరం అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్నామని చెప్పారు. రూ.1.8 లక్షల కోట్లు ఖర్చు చేసి నామమాత్రంగా ఆయకట్టు నిర్మించినా.. సాగులోకి మాత్రం తీసుకు రాలేదన్నారు. రూ. లక్ష కోట్లు ఖర్చు చేసి కాళేశ్వరం నిర్మించి.. ఒక్క ఎకరాకు సైతం సాగు నీరు అందించలేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ ఏడాది ఎన్నడూ లేని విధంగా రైతులు పంట పండించారన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రాబోయే నాలుగేళ్లలో అన్ని ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. సీతారామ పూర్తి చేసి గోదావరి జలాలు.. ఖమ్మం జిల్లాకు తీసుకు వస్తామన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచిన మీ త్యాగాలు మర్చిపోమని ఆయన పేర్కొన్నారు.

# ఎక్కడా సమన్వయ లోపం లేదు

తొక్కిసలాట ఘటనపై సీఎం నారా చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం చేశారు.. ఆ ఒక్క ఘటన మినహా మిగిలినవి అన్ని బాగా జరిగాయని తెలిపారు. తిరుమల శ్రీవారి భక్తులకు మరింత మెరుగైన, పటిష్టమైన, పారదర్శకమైన సేవలు అందించేందుకు సమిష్టిగా నిర్ణయాలు తీసుకుంటున్నామని టిటిడి ఛైర్మెన్ శ్రీ బీఆర్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా టిటిడి ఛైర్మెన్ శ్రీ బీఆర్ నాయుడు మాట్లాడుతూ శ్రీవారి భక్తులకు పాదర్శకంగా సేవలు అందించేందుకు పాలక మండలిలో సమిష్టిగా చర్చించి నిర్ణయాలు తీసుకుంటున్నామని చెప్పారు. పాలకమండలి తీసుకునే నిర్ణయాలను అమలు చేయడంలో కొన్ని సాంకేతిక కారణాలతో ఆలస్యం అవుతుండవచ్చునేమో కాని, ఆలస్యం అవుతోందని తొందరపడి అసత్య ప్రచారం చేయవద్దని మీడియాను విజ్ఞప్తి చేశారు. తిరుమల విషయంలో ఒకటికి రెండు సార్లు పరిశీలించి, సంబంధిత వ్యక్తుల నుంచి వాస్తవ సమాచారాన్ని తెలుసుకుని వార్తలు రాయాలని సూచించారు. ఒకరిద్దరు మీడియా, సోషల్ మీడియాలో టిటిడి ఛైర్మెన్ కు, ఈవో శ్రీ శ్యామల రావుకు మనస్పర్థలు ఉన్నాయంటూ వార్తలు రాయడం సరికాదన్నారు. వైకుంఠ ఏకాదశికి శ్రీవారి భక్తులకు మెరుగైన సేవలు అందించామన్నారు. విద్యుత్ కాంతులు, పుష్పాలంకరణలు, క్యూలైన్లు, శ్రీవారి దర్శనం, అన్న ప్రసాదాలు, లడ్డూ ప్రసాదాలలో మరింత నాణ్యతగా అందించామన్నారు. తిరుపతిలో జరిగిన తోపులాట సంఘటన జరగడం సీఎం శ్రీ నారా చంద్రబాబు నాయుడు, తమను, దేశాన్ని, ప్రపంచాన్ని భాధించిందన్నారు. ఈ సంఘటనలో మృతి చెందిన కుటుంబాలకు , తీవ్రంగా గాయపడిన కుటుంబాలకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. ఇప్పటికే 31 మందికి పరిహారం అందించామని, మరో 20 మందికి రెండు మూడు రోజుల్లో పరిహారం అందిస్తామన్నారు. చిన్న పొరపాట్లు చేయకుండా చాలా ముందు జాగ్రత్తతో సేవలు అందిస్తున్నామన్నారు. టిటిడికి సంబంధించి సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేయవద్దని టిటిడి ఈవో శ్రీ జె. శ్యామలరావు విన్నవించారు. కొన్ని మీడియా సంస్థలు, సోషల్ మీడియా చేస్తున్న అసత్య వార్తలను నమ్మవద్దని సూచించారు. టిటిడిలో పాలక మండలిలో చర్చించి తీసుకునే నిర్ణయాలను అమలు చేయడం తమ బాధ్యతన్నారు. టిటిడి ఛైర్మెన్ , ఈవో మధ్య ఎలాంటి మనస్పర్థలు లేవు, సమన్వయ లోపం అసలు లేదన్నారు. టిటిడి ఛైర్మెన్ ను నేను ఏకవచంతో మాట్లాడినట్లు వచ్చిన వార్తలు నిజం కాదన్నారు. సాధారణ భక్తులకు పెద్ద పీట వేయాలని ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు సూచించిన సూచన మేరకు అమలు చేస్తున్నామన్నారు. గత 6 నెలల కాలంలో భక్తులకు నాణ్యమైన అన్నప్రసాదాలు, లడ్డూ ప్రసాదాలు, నెయ్యి సేకరణ, వసతి తదితర సేవలు అందిస్తున్నామన్నారు. టిటిడిలో దళారి వ్యవస్థను పూర్తిగా కట్టడి చేస్తున్నామని, ఆన్ లైన్ లో మోసాలను ఎప్పటికప్పుడు అప్రమత్తంగా టిటిడి విజిలెన్స్ విభాగం గుర్తించి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. టిటిడిలో విజన్ డాక్యుమెంట్ ప్రకారం మాస్టర్ ఎ÷-లాన్ ను అమలు చేస్తున్నామన్నారు. భక్తుల సౌకర్యార్థం అవసరమైన సందర్భాలలో వివిధ రంగాల నిపుణుల సూచనలు, సహకారం తీసుకోవడం గత కొన్ని సంవత్సరాలుగా జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు టిటిడి ఈవో మాట్లాడుతూ, తిరుమలలో భక్తులకు శ్రీవారి దర్శనం, క్యూలైన్లు, అన్నప్రసాదాలు, కంపార్ట్‌మెంమెంట్ల నిర్వహణ, వసతి, మరుగుదొడ్ల నిర్వహణ, తదితర అంశాలు పూర్తిగా టిటిడి పరిధిలో ఉంటుందన్నారు, తిరుపతిలో జన రద్దీని ఎలా అదుపు చేయాలి, జన రద్దీ నిర్వహణ, క్యూలైన్ మేనేజ్మెంట్ , భద్రతా ఏర్పాట్లు, క్యూలైన్లు ఎక్కడ ఏర్పాటు చేయాలి, ఎంత ఎత్తులో ఉండాలి, ఎన్ని ఏర్పాటు చేయాలి, వాటి పటిష్టత ఎంత ఉండాలనే అంశాలు పూర్తిగా జిల్లా మేజిస్ట్రేట్ , జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో ఉంటుందన్నారు. వారి సూచనల మేరకు టిటిడి ఏర్పాట్లు చేసిందన్నారు. జిల్లా కలెక్టర్, ఎస్పీలతో సమన్వయం చేసుకుని, వారి సూచనల మేరకు టోకెన్లు జారీ చేస్తామన్నారు. ఎక్కడైనా జన రద్దీని పూర్తిగా అదుపు చేయాల్సిన బాధ్యత జిల్లా ఎస్పీ చేతిలో ఉంటుందన్నారు. భక్తుల తోపులాట అంశంపై జ్యూడిషియల్ ఎంక్వైరీ జరుగుతోందని, న్యాయ విచారణలో పూర్తి విషయాలు వెల్లడవుతాయన్నారు.ఇక, టీటీడీలో సమన్వయం లోపం ఉందంటూ జరుగుతోన్న ప్రచారాన్ని ఈవో శ్యామలరావు కొట్టిపారేశారు టీటీడీలో సమన్వయ లోపం లేదని స్పష్టం చేసిన ఆయన.. టీటీడీలో చైర్మన్ కీలకం.. పాలకమండలిలో చర్చించి తీసుకున్న నిర్ణయాలు అమలు చేశాం అన్నారు. అయితే, బైరాగిపట్టెడ లో భక్తులను అనుమతించే సమయంలో ప్రోటోకాల్ మేరకు విధానం పాటించలేదన్నారు.. చైర్మన్ కి నాకు మధ్య ఎలాంటి విభేదాలు లేవు.. ఆరు నెలలుగా ఎన్నో మంచి పనులు చేశాం.. వాటిని పక్కన పెట్టేసి తొక్కిసలాట ఘటన పైనే విమర్శలు చేస్తున్నారని టీటీడీ ఈవో శ్యామలరావు ఆవేదన వ్యక్తం చేశారు.తిరుమలలో ప్రతి భక్తుడికి నాణ్యమైన సేవలు అందించేందుకు గత ఆరు నెలలుగా అనేక సంస్కరణలు తీసుకువస్తున్నామని అడిషనల్ ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి తెలిపారు. దాతల విభాగాన్ని పూర్తిగా ఆడిట్ చేయించి అర్హులైన దాతలకు సేవలు అందేలా, మధ్యవర్తులను పూర్తిగా నిషేధించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. భక్తులకు వసతి ఎవరికి కేయించాలో తెలియని అగమ్య పరిస్థితి నుంచి మరింత పూర్తి పారదర్శకంగా వసతి గదులు కేటాయిస్తున్నామన్నారు. రాబోవు రోజులలో వసతి గదులు కేటాయింపులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భక్తుల వాట్సాప్ కే పూర్తి సమాచారం, రిజిస్ట్రేషన్ చేసే ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఇటీవల భక్తులు ఎక్కువ సేపు వేచియుండకుండా శ్రీవారి దర్శనం కల్పిస్తున్నామని అన్నారు. విచక్షణ కోటాను , మానవ జోక్యాలను తగ్గించి భక్తులకు త్వరితిగతిన దర్శనం చేసేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. వైకుంఠ ఏకాదశి, ద్వాదశి సందర్భంగా తిరుమల శ్రీవారి దర్శనాన్ని అన్ని తరగతుల వారికి భేషుగ్గా ఏర్పాటు చేశామన్నారు.

# ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్ట్

### ఎమ్మెల్యే సంజయ్‌పై దాడిపై కేసు నమోదు



హైదరాబాద్,జనవరి13 : హుజూరాబాద్ భారాస ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ని కరీంనగర్ పోలీసులు అరెస్టు చేశారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో ఓ న్యూస్ ఛానల్ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని తిరిగి వెళ్తుండగా 35 మంది పోలీసులు వచ్చి అదుపులోకి తీసుకున్నారు. కౌశిక్‌రెడ్డిని హైదరాబాద్ నుంచి కరీంనగర్ తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. ఆదివారం కరీంనగర్ కలెక్టరేట్‌లో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్‌కార్డుల జారీ సన్నద్ధతపై నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ సంజయ్ మాట్లాడే సమయంలో.. ఆయన పక్కనే కూర్చున్న కౌశిక్‌రెడ్డి లేచి అభ్యంతరం తెలిపారు. 'ఈయనకు మైకు ఇవ్వొద్దు.. నువ్వు ఏ పార్టీవయా..?' అంటూ వేలెత్తి చూపిస్తూ మాటల దాడికి దిగారు. దీంతో డాక్టర్ సంజయ్ 'నీకేం సంబంధం.. నాది కాంగ్రెస్ పార్టీ.. నువ్వు కూర్చో' అన్నారు. ఈ క్రమంలో వాగ్వాదం పెరిగింది. ఒక దశలో సంజయ్ చేతిని కౌశిక్‌రెడ్డి తోసేశారు. అనంతరం కౌశిక్‌రెడ్డి పరుష పదజాలం వాడటంతో గొడవ పెద్దదై పరస్పరం తోసుకునే స్థాయికి చేరింది. అనూహ్య పరిణామానికి వేదికపై ఉన్న మంత్రులతో పాటు ప్రజాప్రతినిధులు నిర్ఘాంతపోయారు. పక్కనే ఉన్న రామగుండం, పెద్దపల్లి ఎమ్మెల్యేలు మక్కాన్‌సింగ్, విజయరమణారావులు వారించే యత్నం చేసినా కౌశిక్‌రెడ్డి వినలేదు. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు ఆయనను బలవంతంగా సమావేశం నుంచి బయటకు తీసుకెళ్లారు. ఈ ఘటనపై కరీంనగర్ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఎమ్మెల్యే సంజయ్ ఫిర్యాదు మేరకు కౌశిక్‌రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. సమావేశంలో గందరగోళం, పక్కదారి పట్టించారని ఆర్డీవో మహేశ్వర్ ఫిర్యాదు మేరకు మరో కేసు నమోదైంది. తన పట్ల దురుసుగా ప్రవర్తించారని జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మల్లేశం ఇచ్చిన ఫిర్యాదుపై కౌశిక్‌రెడ్డిపై ఇంకో కేసును ౖ÷ల్ చేశారు. ఈమేరకు వేర్వేరుగా మూడు కేసులను పోలీసులు నమోదు చేశారు.

## రోడ్డు భద్రత గురించి తెలుసుకోండి

### వాహనదారులకు మంత్రి సీతక్క హెచ్చరిక

ఆసిఫాబాద్,జనవరి13 :కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో రోడ్డు భద్రత మాసాతోత్సవాల్లో స్త్రీ-శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వాహనదారలు రోడ్డు భద్రత గురించి తెలుసుకోవాలి అన్నారు. బీర్లకు, బార్లలో ఖర్చు చేస్తున్నారు.. కానీ ప్రాణానికి రక్షణనిచ్చే హెల్మెట్ కోసం మాత్రం ఖర్చు చేయడం లేదని వాపోయారు. జిల్లాలో గత ఏడాదిలో 213 మంది చనిపోయారు.. మనతో పాటు మనల్ని నమ్ముకున్న వాళ్లు ఉంటారు.. అందుకే రోడ్డు భద్రత ప్రతి ఒక్కరు పాటించాలని మంత్రి సీతక్క తెలిపారు. ఇక, వాహనాలు ఎక్కి డ్రైవింగ్ చేసేటప్పుడు మద్యం సేవించరాదు.. సెల్ ఫోన్ మాట్లాడుతూ.. డ్రైవింగ్ చేయరాదు అని సీతక్క సూచించారు. అలాగే, ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని వెల్లడించింది. శిరస్త్రం లేకుండా వాహనం నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే, మితిమీరి వేగంతో వెళ్లరాదు అని పేర్కొన్నారు. దీంతో పాటు వాహనదారులు రోడ్డు మీదకు వచ్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవడం వల్ల ప్రమాదాలు తగ్గిపోతాయని మంత్రి సీతక్క చెప్పారు.

## జగన్ సంక్రాంతి శుభాకాంక్షలు

తెలుగు ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ అందరి కుటుంబాల్లో భోగ భాగ్యాలు నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. 'తెలుగువారి సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి. ఈ పండుగ అందరి కుటుంబాల్లో భోగ భాగ్యాలు నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు ' అని చెప్పారు.

# సొంతూరు సంక్రాంతి వేడుకల్లో బాబు కుటుంబం

### ప్రజలకు పండగ శుభాకాంక్షలు తెలిపిన చంద్రబాబు

చిత్తూరు,జనవరి13 చిత్తూరు జిల్లా నారావారిప్లలెలోని సంక్రాంతి వేడుకల్లో సీఎం చంద్రబాబు కుటుంబం సందడి చేస్తోంది. గ్రామంలోని మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ అందమైన రంగవల్లులను ముఖ్యమంత్రి చంద్రబాబు, భువనేశ్వరి బ్రాహ్మణి లు కలిసి పరిశీలించారు. ఈ ముగ్గుల పోటీల్లో 126 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారా భువనేశ్వరి మాట్లాడుతూ అందరికీ భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. పోటీల్లో భాగంగా రంగవల్లులు తీర్చిదిద్దిన వారందరికీ రూ.10,116 చొప్పున కానుక ఇస్తున్నట్లు తెలిపారు. అందరికీ సుఖ సంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. పిల్లలకు నిర్వహించిన వివిధ రకాల పోటీలను చంద్రబాబు చూసి ఆనందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలందరికి భోగి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా పోస్టు చేశారు. 'పవిత్రమైన ఈ భోగి పండుగ మీకు, మీ కుటుంబానికి కొత్త వెలుగులు తేవాలని, పాత బాధలు పోయి సానుకూల దృక్పథంతో జీవితంలో ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. భోగి మంటలతో మీ సమస్యలన్నీ తీరిపోయి మీకు భోగ భాగ్యాలు కలగాలని ఆకాంక్షిస్తున్నాను. మీ ఆశలు, ఆశయాలూ తీర్చడానికి ప్రజాప్రతినిధులుగా మేం అన్ని వేళలా మీతోనే ఉంటామని ఈ సందర్భంగా హామీ ఇస్తున్నాను. మీ అందరికి భోగి పండుగ శుభాకాంక్షలు.' అంటూ పోస్ట్ లో పేర్కొన్నారు.



ది క్రైమ్ న్యూస్ తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

# నడవడమే సంక్రాంతి పరమార్థం !



ప్రకృతితో కలసి మన వేదాలు, ఉపనిషత్తులు సృష్టిలోని ప్రతి దానిలోనూ భగవంతుడిని చూడాలని చెప్పాయి. ప్రతి ఒక్కరూ తనలాగే చూడగలిగితే జీవితం సంతోషంగా సాగిపోతుంది. ప్రకృతి పట్ల కృతజ్ఞతతో ఉండటం అంటే ప్రకృతిని నాశనం చేయకుండా ఉండడమే. ప్రకృతితో కలిసి బతకడమే. అలా జీవించగలిగినప్పుడే ఎలాంటి విపత్తులు రావు. సంక్రాంతి కూడా ప్రకృతికి కృతజ్ఞత చెప్తూ జరుపుకునే పండుగే. సంక్రమణంలో భాగంగా పుష్య మాసంలో సూర్యుడు ధనూరాశి నుంచి మకరరాశిలోకి ప్రవేశిస్తాడు. ఆ పర్వకాలమే సంక్రాంతి. ఇది మూడు రోజుల పర్వం. పంట చేతికి అందటం వల్ల రైతులు ఆనందోత్సాహాలతో గడిపే సమయం ఇది. తమకు పాడిపంటలనిచ్చిన పండుగగా రైతులు సంక్రాంతిని కృతజ్ఞతా పూర్వకంగా జరుపుకొంటారు. పంటను చేతికిచ్చిన భగవంతుడికి, పొలాల్ని దున్నే ఎద్దులకు ఈ పండుగ ద్వారా ధన్యవాదాలు తెలుపుతారు. భోగి, సంక్రాంతి, కనుమ పర్వాల్లోని అంతరార్థం ఇదే. ఈ పండుగ నాటికి రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం ఇంటికి చేరుతుంది. అందుకే సంతోషంతో ఈ పండుగ చేసుకుంటారు. తమకు వ్యవసాయంలో సహాయం చేసిన పశువులకు కృతజ్ఞతతో పూజిస్తారు. విత్తనం వేసింది మొదలు పంట నూర్పుళ్ళ వరకు సహాయం చేసినందుకు కూలీలకు పండిన ధాన్యంలో కొంత ఇస్తారు. అలాగే గంగిరెద్దుల హరిదాసులు, జంగాలు అందరూ ఈ పండగ రోజుల్లో కనిపిస్తారు. ప్రజలు సంతోషంగా వాళ్లకు దానధర్మాలు చేస్తారు. అందరూ కలిసి జీవించే సమైక్య జీవనానికి ప్రతీక సంక్రాంతి పండుగ. మకర సంక్రాంతి సూర్యుణ్ని ఉద్దేశించి చేసే మహా పర్వదినం. సూర్యుడు మానవ ప్రపంచానికి నేత్రం వంటివాడు. అతను లేకుంటే ప్రపంచానికి వెలుగు ఉండదు. సూర్యుడే మానవాళికి ఆరోగ్య ప్రదాత. సూర్యకాంతి వల్లే ప్రకృతి వికసిస్తుంది. సౌందర్యాన్ని ఆవిష్కరిస్తుంది. మేఘాలు ఏర్పడతాయి. వర్షాలు కురుస్తాయి. పంటలు పండుతాయి. చెట్లు పెరుగుతాయి. మానవుల జఠరాగ్ని ఆరిపోకుండా ఉంటుంది. శరీర అవయవాలన్నీ చక్కగా పనిచేస్తాయి. ఈ విధంగా మకర సంక్రాంతి ఆరోగ్య కారకమైన పండుగగా కూడా విరాజిల్లుతున్నది.శ్రమైక జీవన సౌందర్యానికి, సామాజిక సమైక్య మాధుర్యానికి ప్రతీక సంక్రాంతి. సర్వజన హితాన్ని ఆకాంక్షిస్తూ, సమష్టి తత్వాన్ని ప్రతిబింబిస్తుంది ఈ పండుగ. తెలుగు లోగిళ్లను వెలుగు వాకిళ్లుగా మార్చే ముచ్చటైన, ముగ్ధమనోహరమైన మూడు పండుగల సమాహారంగా సంక్రాంతి సౌందర్యం వెల్లివిరు స్తుంది. సంక్రాంతి అంటే 'చేరుట' అని అర్థం కూడా ఉంది. సంక్రాంతికి ఒక రోజు ముందు భోగి పండుగతో సంబురాలు మొదలవుతాయి. భోగి అంటే భోగ భాగ్యాలను అనుభవించే రోజని అర్థం. పాడి పంటలు సమృద్ధిగా ఇళ్లకు వచ్చే సమయం కావటంతో రైతులు ఎంతో ఆనందంగా ఉంటారు. ఈ రోజు సూర్యోదయా నికి పూర్వమే నిద్రలేచి అభ్యంగన స్నానం చేసి, ప్రతి ఇంటి ముందు భోగి మంటలు వేస్తారు. పాతకు స్వస్తి చెప్పి నూతనత్వానికి స్వాగతం పలుకుతూ భోగి మంటల్లో పనికిరాని దుస్తులు, వస్తువులను వేసి పీడలను, అరిష్టాలను తొలగించుకుంటారు. భోగి పండుగ రోజు ఉదయం పిల్లలకు స్నానాలు చేయించి కొత్తదుస్తులు వేసి వారిని తూర్పు వైపునకు కూర్చోబెట్టి రేగుపళ్లు, చిల్లర నాణేలను కలిపి వారి తలపై పోస్తారు. తర్వాత పిల్లలకు హారతి ఇస్తారు. ఇలా చేయడం ద్వారా వారిపై పడిన దిష్టి తొలగిపోతుందని భావిస్తారు. అంతేకాకుండా పిల్లల ఎదుగుదలకు తోడ్పడుతుంది. బాహ్య నేత్రాలకు కనిపించని బ్రహ్మరంధ్రం తలపై భాగంలో ఉంటుంది. భోగిపళ్లను తలపై పోయడం ద్వారా అవి బ్రహ్మ రంధ్రాన్ని ప్రేరేపిస్తాయి. తద్వారా పిల్లల బుద్ధి వికసిస్తుందని శాస్త్రాలు చెబుతున్నాయి. మకర సంక్రాంతి విశేష పర్వదినం. సూర్యుడు ఉత్తరాయణంలోకి ప్రవేశించే ఈ పుణ్యదినాన సూర్యునికి అర్ఘ్యాలు ఇవ్వడం, పూజలు చేయడం, దాన ధర్మాలు చేయడం పరిపాటి. కాల గమనం దక్షిణాయనం నుంచి ఉత్తరాయణంలోకి ప్రవేశిస్తున్నందున శరీరానికి సమతౌల్యం అవసరం. ఇందుకోసం నువ్వులు కలిపిన చక్కెరను తినడం, బెల్లంతో కలగలిపి చేసిన నువ్వుల లడ్డూలను తినడం కనబడుతుంది. పండుగ రోజున నెయ్యిని, కంబళ్లనూ, బెల్లాన్నీ, దానం ఇవ్వడం, ఇళ్ల ముందు రంగురంగుల ముగ్గులను వేయడం సంప్రదాయంగా వస్తున్నది. సూర్యుడి రథాన్ని ముగ్గుగా వేసి, దానిపై పేడతో చేసిన గొబ్బెమ్మలను, నువ్వులు, బియ్యం, చెరుకుగడలను ఉంచడం ప్రతి ఇంటి వాకిటా కనబడుతుంది.శ్రమైక జీవన సౌందర్యానికి, సామాజిక సమైక్య మాధుర్యానికి ప్రతీక సంక్రాంతి. సర్వజన హితాన్ని ఆకాంక్షిస్తూ, సమష్టి తత్వాన్ని ప్రతిబింబిస్తుంది ఈ పండుగ. తెలుగు లోగిళ్లను వెలుగు వాకిళ్లుగా మార్చే ముచ్చటైన, ముగ్ధమనోహరమైన మూడు పండుగల సమాహారంగా సంక్రాంతి సౌందర్యం వెల్లివిరుస్తుంది. ఎన్నో ఆచారాలు, సంప్రదాయాలు, సంస్కృతులు, వైజ్ఞానికపరమైన అంశాలు ఈ వేడుకలో దాగి ఉన్నాయి. బొమ్మల పండుగ, ముగ్గుల పండుగ, పంటల పండుగ, పశువుల పండుగ, పెద్దల పండుగ, పెద్ద పండుగ? ఇలా సంక్రాంతికి ఎన్నో పేర్లు. వీటన్నిటికన్నా సంక్రాంతి అనగానే మనకు గుర్తుకు వచ్చేవి ప్రతి ఇంటి ముంగిటా మెరిసిపోయే ముగ్గులు, గొబ్బెమ్మలు, హరిదాసుల భజనలు, గంగిరెద్దుల ఆటలు, భోగిమంటలు, అరిసెలు, బొమ్మల కొలువు వంటివి ఆనందాన్ని ఇస్తాయి. సంక్రాంతి పుష్యమాసంలో వస్తుంది. వరుస ప్రకారం పుష్యమాసం సంవత్సరంలో పదో మాసం. ఈ నెలలో పూసగుచ్చడానికి కూడా పొద్దు ఉండదని నానుడి.చల్లచల్లని గాలులు మేనును స్పృశించడం, మంచుజల్లులు పుడమిని ముద్దాడటం. ఇవన్నీ పుష్య సోయగాలే. పుష్య అంటే పోషణ శక్తి కలదని అర్థం. పుష్య పూర్ణిమ నాటి రాత్రి సిద్ధాంతులు దూదిని మంచులో ముంచి ఆ మర్నాడు దాన్ని పిండి ఆ పక్రియలో వచ్చిన నీటి చినుకుల్ని బట్టి వర్ష నిర్ణయం చేసేవారని చెబుతారు. ఎన్ని చుక్కలు జారిపడితే అన్ని కుంచాల వాన కురుస్తుందని అంచనా వేసేవారు. ప్రాచీన కాలంలో ప్రకృతి పరిశీలన ద్వారా మనిషి సాధించిన వైజ్ఞానిక ప్రగతికి ఇది ప్రతీకగా కనిపిస్తుంది.అలాగే దేవుడికి కృతజ్ఞతతో పూజలు చేస్తారు. కళ్లాపి చల్లడం. ముగ్గులు వేయడం. గొబ్బిళ్ళు పెట్టడం, పతంగులు ఎగరవేయడం. భోగిమంటలు వేయడం ద్వారా ఈ పండగ రోజుల్లో ప్రకృతిని అరాధిస్తారు. అందుకే ప్రజలు ఒకరితో మరొకరు కృతజ్ఞతతో మెలగాలని వాటి చెప్పే పండుగ పరమార్థం.

# మకర సంక్రాంతితో ఉత్తరాయణం ప్రారంభం

### పుణ్యాకార్యాలకు ఆరోజు మంచిదని నమ్మకం




**తిరుమల,జనవరి13 :**
హిందువుల పండుగలలో ముఖ్యమైనది..తెలుగువారికి అతి పెద్ద పండుగ మకర సంక్రాంతి. ఈ రోజు సూర్యుడు తన దిశను దక్షిణం వైపు నుంచి ఉత్తరం వైపు మార్చుకుంటాడు. ఉత్తరాయణం మొదలయ్యే ఈ సమయం దేవతలకు రాత్రి పూర్తై సూర్యోదయం అయ్యే సమయం. దేవతలు నిద్రలేచే ఈ సమయాన్నే ఉత్తరాయణ పుణ్యకాలం అంటారు. ఇంత విశేషమైన రోజు చేసే స్నానం, దానం అనంత ఫలితాన్ని అందిస్తాయి. ఈయేడు మకర సంక్రాంతి జనవరి 14 మంగళవారం వచ్చింది. ఈ రోజు స్నానం, దానం చేసేందుకు పుణ్యకాలంగా భావిస్తారు. జనవరి 14 మంగళవారం మకర సంక్రాంతి - ఉత్తరాయణం ప్రారంభం కానుంది. పాడ్యమి తిథి - మంగళవారం రాత్రి 3.28 నిముషాలవరకూ ఉంది..అంటే తెల్లవారితే బుధవారం శ్రీరామచంద్రుడి నక్షత్రం అయిన పునర్వసు ఉదయం 10.52 వరకు ఉంది. మృత ఘడియలు ఉదయం 8.28 నుంచి 10.03 వరకు ఉన్నాయి తిరిగి రాత్రి తెల్లవారుజామున 4.43 నుంచి 6.20వరకు ఉంటాయి. దుర్ముహూర్తం ఉదయం 8.51 నుంచి 9.35 వరకు తిరిగి రాత్రి 10.49 నుంచి 11.41 వరకు ఉంటుంది. సూర్యోదయం ఉదయం 6.38 ,సూర్యాస్తమయం సాయంత్రం 5.40 సూర్యోదయానికి ముందే స్నానమాచరించి..సూర్యభగవానుడికి అర్ఘ్యం విడిచిపెడతారు. వర్జ్యం, దుర్ముహూర్తం లేని సమయంలో పెద్దలకు తర్పణాలిస్తారు. పెద్దలను పూజిస్తారు. మకర సంక్రాంతి రోజు పెద్దలను పూజించాల్సిన పుణ్యకాలం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 వరకు ఉంటుందని చెబుతున్నారు. దేశవ్యాప్తంగా మకర సంక్రాంతిని విశేషంగా జరుపుకుంటారు. వివిధ ప్రాంతాల్లో వివిధ పేర్లతో , విభిన్న సంప్రదాయాలను అనుసరించి పండుగ చేసుకుంటారు.

ఈ రోజు పిండివంటలు ఇరుగు పొరుగు పంచుకుంటారు. శక్తికొలది దానాలు చేస్తారు. చలికాలం కావడంతో దుప్పట్లు, దుస్తులు దానం చేస్తారు. వీటితో పాటూ పిండి వంటలు, నువ్వులు, లడ్డూలు పంచిపెడతారు. ఏడాది మకర సంక్రాంతికి ఓ రోజు ముందు భోగి నుంచి కుంభమేళా ప్రారంభమవుతోంది. సంక్రాంతి పర్వదినం, కుంభమేళా సందర్భంగా ప్రయాగ్ రాజ్ త్రివేణి సంగమంలో స్నానమాచరించేందుకు భక్తులు పోటీపడతారు. సాధారణంగా సంక్రాంతి రోజు నదీస్నానం ఉత్తమం.. అత్యంత పవిత్రంగా భావించే కుంభమేళా జరిగే ప్రదేశాల్లో నదీస్నానం ఆచరించడం మరింత పుణ్యఫలం అని పండితులు చెబుతున్నారు. మకర సంక్రాంతి రోజు సూర్య భగవానుడు తన దిశను మార్చునే సమయంలో శని దేవుడి గృహంలో సంచరిస్తాడని చెబుతారు. సూర్యుడి తనయుడు శని. మకర సంక్రాంతి రోజు శనిని పూజించడం ద్వారా గ్రహదోషాలు తొలగిపోతాయని..అందుకే ఈ రోజు నదీ స్నానం ఆచరించిన తర్వాత సూర్యుడికి అర్ఘ్యం ఇవ్వడంతో పాటూ శని భగవానుడిని స్మరించాలని చెబుతారు. నువ్వులు దానం చేయడం, నువ్వులతో చేసిన పిండివంటలు పంచిపెట్టడం ఈ కోవకే చెందుతుంది.

# భగవంతుడికి కృతజ్ఞతగా ఉండాలి



తిరుమల,జనవరి13 : సూర్యుడు మకరరాశిలో ప్రవేశించిన రోజే సంక్రాంతి. దేవుడికి ఎన్నో సార్లు మొక్కాం కానీ మా మొర ఆలకించడం లేదని అంటుంటారు కొందరు. భక్తితో మొక్కకేస్పొయినా, వాళ్లను మాత్రం లక్షణంగా చూస్తున్నాడని ఆరోపిస్తుంటారు ఇంకొందరు. రోజు గుడికి వెళ్లే వాళ్లు, ఇంట్లో పూజలు చేసి. భగవంతుడిని కొలిచే వాళ్లను పట్టించుకోవడం లేదని వాపోతుంటారు మరి కొందరు. ఆ దేవుడికి మా మీద ఇంకా యకలగలేదని మరికొందరు బాధపడుతూ ఉంటారు. నిజానికి పూజలు, వ్రతాలు, ప్రార్థన... దేవుడి మీద, సమ్మకంతో చేసేవి. మరి భగవంతుడు కరుణించాలంటే... మంచి ప్రవర్తన కలిగి ఉండాలి. కృతజ్ఞతతో మెలగాలి. దేవుడికి పూజలు చేసేటప్పుడు కోర్కెలు తీర్చమని అడిగేటప్పుడు మనసులో ఎలాంటి దురుద్దేశ్యం ఉండకూడదు. అలాగే అవి ఇతరులకు కీడు చేసేవి కాకూడదు. సుఖాలు, సంతోషాలు కావాలని దేవుడిని అడగడం కంటే నీతి నిజాయితీతో ప్రవర్తిస్తామని.. దేవుడికి మాట ఇవ్వడం ముఖ్యం. భక్తులు దేవుడిపట్ల కృతజ్ఞతతో వ్యవహరిస్తారు. అందుకోసమే పూజలు ప్రార్థరలు, వ్రతాలు చేస్తారు. అలా కాకుండా ఐశ్వర్యం, ఉద్యోగం, పదవి లాంటివి ఇవ్వాలని అడగకూడదు. తెలివి తేటలు, ప్రతిభతో మనిషి వాటిని సాధించుకోవాలి. 'దేవుడా నీవే నాకు దిక్కు, నేనేం చేయను, నీవే నాకు అన్ని చేసిపెట్టాలని మొక్కుకుంటే ఫలితం ఉండదని పురాణాలే చెప్తున్నాయి. ప్రతి ఒక్కరూ తప్పక ప్రయత్నం చేయాలని సూచించాయి. గుడికి వెళ్లినప్పుడు దేవుడిని పూజిస్తూ, లోపలున్న చెడు స్వభావాన్ని తొలగించుకోవాలని పురాణాలు చెప్తున్నాయి. దేవుడు గుడి మాత్రమే కాదు ప్రకృతిలోని ప్రతి ఒక్కటి పూజనీయమే. సాటి మనుషులు, చెట్లు, పుట్టలు, ఆకులు,నదులు.. అన్నీ.అందుకే. నదులు, చెట్లను పూజించే సంప్రదాయం వచ్చింది. అంటే మనిషి జీవించడానికి యోగపడే ప్రతిదానికీ కృతజ్ఞత తెలపాలి. పూజించడం. ప్రార్థన చేయడం కూడా అలాంటివే.

# గొబ్బెమ్మలు..ఆటపాటలు...పిండింవటలు

### సంక్రాంతి సంబరాల్లో అన్నీ ప్రత్యకమే

భీమవరం,జనవరి13 : తెలుగు ప్రజలు జరుపుకొనే అతి పెద్ద పండుగ సంక్రాంతి.. ముఖ్యంగా కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంత వాసులు ఈ పండుగను నాలుగు రోజుల పాటు చేసుకుంటారు. సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించిన రోజునే మకర సంక్రాంతిగా జరుపుతారు. గొబ్బెమ్మలు, భోగి మంటలు, గంగిరెద్దులు, పిండి వంటలు, హరిదాసు కీర్తనలు, రథం ముగ్గులు, కోడి పందేలతో సంబరాలు చేసుకుంటారు. ఈ పండుగ తొలి రోజును 'భోగి'గా, రెండో రోజును 'మకర సంక్రాంతి'గా, మూడో రోజును 'కనుమ' పండగగా పిలుస్తారు. ఇక, నాలుగో రోజును 'ముక్కనుమ' అంటారు. కాగా, ఈ రోజు సూర్యోదయానికి ముందే నిద్రలేచి స్నానాలు చేసిన తర్వాత ప్రతి ఇంటి ముందు భోగి మంటలు వేసుకొని పాతకికి స్వస్తి పలికి నూతనత్వానికి స్వాగతం పలుకుతూ భోగి మంటలల్లో పాత పనికిరాని వస్తువులను, పీడలను వేసి, తమకు ఉన్న అరిష్టాలను తొలగించుకుంటారు. తెల్లవారక ముందే భోగి మంటలతో మొదలుకుని కుటుంబంలో ఆనంద కోలాహలం స్టార్ట్ అవుతుంది. మనలో ఉన్న బద్ధకాన్ని, అశ్రద్ధను, మనసులో ఉన్న చెడును ఈ భోగి మంటలలో వేసి నేటి నుంచి నూతన ఆనంద, ఆప్యాయతలతో ఉన్న జీవితాన్ని ప్రారంభిస్తున్నామని ఆత్మారామునికి ప్రజలు మాట ఇస్తారు. రేగి పండ్లను బదరీఫలం అని కూడా పిలుస్తుంటారు. ఆ పరమ శివుడ్ని ప్రసన్నం చేసుకోవడానికి నారాయణులు బదరికావనంలో ఘోర తపస్సు చేసినప్పుడు.. ఆ సమయంలో దేవతలు వారి తలల మీద బదరీ ఫలాలని కురిపించడంతో.. ఆనాటి సంఘటనకు ప్రతీకగా పిల్లలను నారాయణుడిగా భావించి భోగిపండ్లను పోసే సంప్రదాయం వచ్చిందని చెప్తుంటారు. ఇక, భోగి ముగిశాక సూర్యుడు దక్షిణాయణం నుంచి ఉత్తరాయణంలోకి వస్తాడు. ఆ రోజే మకర రాశిలోకి ప్రవేశిస్తాడు.. సంక్రాంతి సూర్యుడి పండుగ.. కాబట్టి సూర్యుణ్ని పోలిన గుండ్రని రూపం, ఎర్రటి రంగుతో దీనికి అర్కఫలం అనే నామాకరణం వచ్చింది. సూర్య భగవానుడి ఆశీస్సులు పిల్లవాడికి లభించాలనే సూచనగా ఈ భోగిపండ్లను పిల్లలపై పోస్తుంటారు. కౌమర్యంలోకి అడుగు పెట్టడానికి ముందే అంటే.. దాదాపు 12 ఏళ్లలోపు చిన్నారుల తలపై ఈ భోగి పండ్లను పోయవచ్చు అన్నమాట. సూర్యుడు దక్షిణాయనంలో ఉండే చివరి రోజే భోగి పండగా. ఈ రోజు చలి తారస్థాయికి చేరుకుంటుంది. కాబట్టి, భోగిమంటలు వేసుకోమని సంప్రదాయం వచ్చింది. భోగినాటికి ఉధృతంగా ఉండే చలి వల్ల క్రిమికీటకాలు ప్రబలే ఛాన్స్ ఉంటుంది.. కనుక, భోగిమంటలు వాతావరణంలోకి వెచ్చదనాన్ని నింపడంతో.. సంక్రాంతి నాటికి పంట కోతలు పూర్తవడంతో పాటు పొలాల నుంచి పురుగూ పుట్రా కూడా ఇళ్ల వైపుగా వస్తుంటాయి. వీటిని తిప్పికొట్టేందుకు కూడా భోగి మంటలు ఎంతో ఉపయోగపడతాయి. ఇక, భోగి మంట వెనక మరో అంశం కూడా ఉంది. సంక్రాంతి రోజు నుంచి సూర్యుడు ఉత్తరాయణంలోకి అడుగుపెడతాడు. దీంతో ఎండ వేడిలో ఒక్కసారిగా చురుకుదనం స్టార్ట్ అవుతుంది. పరిసరాలలోని ఉష్ణోగ్రతలలో ఒక్కసారిగా వచ్చే ఈ మార్పుని తట్టుకునేందుకు శరీరం ఇబ్బందికి గురైతుంది. దీంతో జీర్ణ సంబంధమైన సమస్యలు ఏర్పడే అవకాశం ఉంది. భోగి మంటలతో రాబోయే మార్పుకి శరీరాన్ని రెడీ చేసినట్లవుతుంది. ఇక్కడ మనం ఒక విషయం గమనించాలి.. భోగి మంటలు కేవలం చలి మంటలే కాదు.. అగ్ని దేవుడిని ఆరాధించుకునే ఒక సందర్భం కూడా.. కాబట్టి భోగిమంటలు వేసుకునేందుకు పెద్దలు కొన్ని సూచనలు చేశారు. హోమాన్ని ఎంత పవిత్రంగా రాజేస్తామో భోగి మంటను కూడా అంతే పవిత్రంగా ప్రారంభించాలట. ఇందుకోసం సూర్యాదయానికి ముందే నిద్రలేచి స్నానం చేసి.. శుచిగా ఉన్న వ్యక్తి చేతనే భోగి మంటని వెలిగింప చేయాలి.. అది కూడా కర్పూరంతో వెలిగిస్తే చాలా మంచిదని చెబుతారు.

# నదీస్నానం ఎంతో మంచిది

### సంక్రాంతికి సూర్య నమస్కారం తప్పనిసరి



విజయవాడ,జనవరి13 : సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించినప్పుడు మకర సంక్రాంతి పండుగను జరుపుకుంటారు. ఈ రోజున గంగాతోపాటు ఇతర పవిత్ర నదులలో స్నానానికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. కానీ అలా కుదరని పక్షంలో ఇంట్లోనే స్నానం చేసే నీటిలో గంగాజలం కలుపుకుని స్నానం చేయాలి ఇలా చేయడం వల్ల గంగాస్నానం చేసినంత ఫలితం ఉంటుంది. మత విశ్వాసాల ప్రకారం మకర సంక్రాంతి రోజున స్నానం చేయడం, దానం చేయడం వల్ల వారి సంపదకు హాని ఉండదు. ఇది కాకుండా మకర సంక్రాంతి రోజున ఉడకబెట్టిన పప్పు, బియ్యం దానం చేస్తారు. అంతేకాకుండా నువ్వులు, చిర్వా, ఉన్ని బట్టలు, దుప్పట్లు మొదలైన వాటిని దానం చేయడం కూడా మంచిది. వైదిక క్యాలెండర్ ప్రకారం మాఘ మాసంలోని రోజున ఆత్మకు కారకుడైన సూర్యభగవానుడు ధనుస్సు రాశి నుంచి బయటకు వెళ్లి మకరరాశిలోకి ప్రవేశిస్తాడు. అందుకే జనవరి 14, 2025న మకర సంక్రాంతిని జరుపుకుంటారు. ఈ రోజున ఉదయం 09.03 గంటల నుంచి సాయంత్రం 05.46 గంటల వరకు శు భముహూర్తం. ఈ కాలంలో స్నానం, ధ్యానం, పూజలు, జపం, తపస్సు, దాన ధర్మాలు చేయవచ్చు. అదే సమయంలో మహా పుణ్యకాలం ఉదయం 09.03 నుంచి 10.48 వరకు ఉంటుంది. ఈ కాలంలో పూజలు, దానం చేయడం వల్ల సూర్యభగవానుడి విశేష ఆశీస్సులు లభిస్తాయి. జ్యోతిష్యుల అభిప్రాయం ప్రకారం జనవరి 14న సూర్యభగవానుడు ధనుస్సు రాశిని వదిలి ఉదయం మకరరాశిలోకి ప్రవేశిస్తాడని తెలిపారు. సంక్రాంతి సూర్యభగవానుడి రాశి మారిన తేదీన జరుపుకుంటారు. అందుకే జనవరి 14న మకర సంక్రాంతిని జరుపుకుంటారు. మకర సంక్రాంతి రోజున సూర్యోదయానికి ముందే నిద్ర లేవాలి. ఈ సమయంలో సూర్య భగవానుడికి నమస్కరిస్తూ రోజును ప్రారంభించండి. మీ ఇంటిని శుభ్రం చేసుకోవాలి. అరోజువారీ పనులు పూర్తి చేసిన తర్వాత, సౌకర్యవంతంగా ఉంటే గంగా లేదా పవిత్ర నదిలో స్నానం చేయండి. సౌకర్యం లేకుంటే గంగాజలం ఉన్న నీటితో స్నానం చేయండి. పసుపు రంగు దుస్తులు ధరించండి. ఆ తరువాత సూర్య భగవానుడికి నీటిని సమర్పించి, నువ్వులను తీసుకుని ప్రవహించే నీటి ప్రవాహంలో తేలే విధంగా వేయండి. సరైన ఆచారాలతో సూర్య భగవానుడిని పూజించండి. పూజ సమయంలో సూర్య చాలీసా పఠించండి. చివరగా హారతి చేయడం ద్వారా పూజను ముగించండి. పూజ తర్వాత అన్నదానం చేయండి. మకర సంక్రాంతి రోజున పూర్వీకులకు నైవేద్యాలు, పిండదానం కూడా చేస్తారు.సంక్రాంతి మరుసటి రోజు కనుము. ఇది రైతులకు ఎంతో ముఖ్యమైన పర్వదినం. వ్యవసాయమే ఆధారమైన మన దేశంలో ఈ కనుము నాడు వ్యవసాయ పరికరాలను చక్కగా అలంకరించడం, పశు సంపదకు పూజలు చేయడం, ఎడ్లబండ్లను రంగురంగుల కాగితాలతో అలంకరించడం, పూజించడం కనబడుతుంది. ఈ పర్వదినం రోజు వ్యవసాయదారులందరూ తమ ఇళ్లల్లో చక్కగా పూజలు నిర్వహించుకొని, ఎడ్లబండ్లపై గ్రామవీధులలో ఊరేగుతారు. ప్రధానకూడళ్లలో ఎడ్లబండ్లను ప్రదర్శనగా ఉంచడం పరిపాటి.

# సుదర్శన చక్రం తిరుగులేని ఆయుధం



తిరుమల, :శ్రీమహావిష్ణుకు చెందిన అత్యంత శక్తివంతమైన ఆయుధమే సుదర్శన చక్రం.హిందూ పురాణాల ప్రకారం ఈ ఆయుధం చాలా శక్తివంతమైన ఆయుధం కావడమే కాకుండా దైవిక శక్తి కలిగి ఉండి దుష్టశక్తులను సంహరిస్తుంది. మానవుని జీవితంలో లేదా కుటుంబంలో జరుగుతున్న ప్రతికూల అంశాలకు కారణమైన దుష్టశక్తుల నుండి రక్షింపబడడానికి, నరదృష్టి తొలగించ డానికి ఈ సుదర్శన హోమం చేయడం జరుగుతుంది. తమిళనాడు - చెంగల్పట్టు జిల్లాలోని తిరుపుళ్కుషి గ్రామంలో ఒకానొకప్పుడు ప్రజలు తీవ్రజ్వరంతో బాధపడుతుంటారు. ఆ సందర్భాన నిగమాతదేశికులవారు సుదర్శనాన్ని ఎంతో విశ్వాసంతో ప్రార్థిస్తారు. తను రచించిన రమణీయమైన సుదర్శనాష్టకాన్ని పఠిస్తారు. అప్పుడు ఆ గ్రామస్తులు జ్వరపీడ నివృత్తులై ఆరోగ్యవంతులవుతారు.చక్రత్తాళ్వా ర్లు సర్వకాల సర్వావస్థల యందు కూడ భగవానుని సన్నిధానంలోనే ఉంటారు. పెరుమాళ్ళు హిరణ్యాక్షుని సంహరించిన సందర్భం లో చక్రత్తాళ్వార్లు వరహాస్వామివారి కోరలరూపంలో ఉన్నారని విశసించబడుతోంది. హిరణ్యాక్షుని చీల్చిన నరసింహుని పదివేళ్ళకు ఉండే నఖాల రూపంలో సుదర్శనుడు ఉన్నాడంటారు. పరశురామావతారంలో సుదర్శనం పరశువుగా మారినట్లు చెప్తారు. రామావతారంలో సుదర్శనం ఒక జ్యోతి ఆకారంలో రాముని అంటిపెట్టుకొని ఉండేదట. రాముని విల్లు అంబులుగా సుదర్శనం అవతరించిందని కూడా చెప్తారు. జ్యోతిశ్శాస్త్రరీత్యా గ్రహపీడ కలిగిన వారు ఆయా గ్రహాలను పూజించి నవగ్రహాది జపాలను చేస్తుండటం అద్వైతాది మతాలలో కనిపిస్తుంది. అయితే విశిష్టాద్వైతులు మాత్రం ఆయా బాధల నివారణార్థం సౌలభ్య చూడామణి స్తోత్రం, సుదర్శన కవచం, సుదర్శనశతకం, సుదర్శన నారసింహం, సుదర్శనాష్టోత్తర శతనామస్తోత్రాలను జపించటం, పారాయణం చేయటం సంప్రదాయంగా వస్తోంది. వైష్ణవ సంప్రదాయ పూర్వ వర్తమాన పంచాంగాలను పరిశీలిస్తే కూడా ఈ విషయం స్పష్టమౌతుంది. అందుకే కేవల విశిష్టాద్వైత సంప్రదాయ దేవాలయ పరిధులలో నవగ్రహాది ప్రతిష్టలు కానరావు, సుదర్శన ప్రతిష్టలు దర్శనమిస్తాయి. సుదర్శన విగ్రహాలకు ముందు వైపు సుదర్శనుడు దర్శనమివ్వగా వెనుకవైపు నారసింహుడు దర్శనమి స్తాడు.దుర్మాంత్రికుల బెడదను నివారించేందుకు శ్రీరంగక్షేత్రంలో శీసుదర్శన నారసింహమూర్తి ప్రష్టించబడిందని పెద్దలమాట. నేడు కూడా శత్రుభయ నివారణార్థం సుదర్శన నారసింహ మంత్రాన్ని పారాయణం చేయటం ఉంది. పరవిద్యాభేదనం, వశీకరణం, ఆకర్షణం, సంమోహనం అనే పేరుతో లభిస్తున్న వివిధ సుదర్శన మంత్రాల ప్రయోజనం, వాటి పేరే సూచిస్తున్నాయని వేరుగా చెప్పనవసరం లేదు. చక్రాంకనం కానివాడు శ్రీవైష్ణవుడే కాదు అని విశిష్టాద్వైత సంప్రదాయ గ్రంథాలు తెలుపుతున్నాయి.

# 2022లో నాపై విషప్రయోగం జరిగింది : జకోవిచ్




మెల్‌బోర్న్: టెన్నిస్ స్టార్ నోవాక్ జకోవిచ్ సంచలన ఆరోపణ చేశాడు. 2022లో తనపై విషప్రయోగం జరిగినట్లు తాజా ఇంటర్వ్యూలో వెల్లడించాడు. 2025 ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీకి ముందు జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ జకో ఈ వ్యాఖ్యలు చేశాడు. 2022లో మెల్‌బోర్న్‌లోని ఓ హోటల్‌లో తనకు విషపూరిత ఆహారం ఇచ్చినట్లు, సీసం, పాదరసం కలిసి ఉన్న ఆహారాన్ని ఇచ్చినట్లు తెలిపాడు. కోవిడ్ వ్యాక్సిన్ వేసుకోని కారణంగా.. ఆ ఏడాది ఆస్ట్రేలియా నుంచి తాను వైదొలగాల్సి వచ్చిందని, అలాగే వీసాను రద్దు చేసి ఆ టోర్నీ ఆడకుండా వెనక్కి పంపించేశారంటూ పలు ఆసక్తికర విషయాలు వెల్లడించాడు. 24 గ్రాండ్‌స్లామ్ టైటిళ్లు గెలిచిన జకోవిచ్.. ఈ ఏడాది జరిగే ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో పాల్గొంటున్నాడు. ఆదివారం నుంచి ఆ టోర్నీ జరగనుంది. 11వ సారి అతను ఈ టోర్నీలో పాల్గొంటున్నాడు. 2022 ఆస్ట్రేలియా వివాదం తన కెరీర్‌ను ఇబ్బంది పెట్టినా.. ఆస్ట్రేలియా ప్రజల పట్ల తనకు ఎటువంటి ద్వేషభావం లేదన్నాడు. తానేమీ వ్యాక్సిన్‌ను అనుకూలం, వ్యతిరేకం కూడా కాదని, కానీ శరీరానికి తగినట్లుగా వాటిని తీసుకునే హక్కు తనకు ఉందని, ఆ అంశంలో మరొకరి ప్రోద్భలం అవసరం లేదని తెలిపాడు.

# ఢిల్లీ ఎన్నికల్లో ఓబీసీ ఫైట్

న్యూఢిల్లీ, జనవరి 11, : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా 26 రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి. కానీ అంతకు ముందే రాజధాని ఢిల్లీలో రాజకీయ గందరగోళం నెలకొంది. జాట్ కమ్యూనిటీని కేంద్రంలోని ఓబీసీ జాబితాలో చేర్చాలని ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ప్రధాని నరేంద్ర మోడీని డిమాండ్ చేశారు.ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఒక లేఖ రాశారు. ఈ లేఖలో జాట్ కమ్యూనిటీని కేంద్రం ౼ఃఅ జాబితాలో చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఇది మాత్రమే కాదు ప్రధాని మోడీ 'జాట్ సమాజానికి' ద్రోహం చేశారని కేజ్రీవాల్ ఆరోపించారు. ఢిల్లీలో ఓబీసీ హోదా ఉన్న జాట్లను ఇతర అన్ని కులాలను కేంద్రం ఓబీసీ జాబితాలో చేర్చాలని కేజ్రీవాల్ అన్నారు.ఏ కులాన్ని అయినా ౼ఃఅ జాబితాలో చేర్చే ప్రక్రియ ఏమిటో తెలుసా.. సమాచారం ప్రకారం, ఏదైనా కులాన్ని ౼ఃఅ జాబితాలో చేర్చాలంటే లోక్‌సభ , రాజ్యసభలో ఒక బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించాల్సి ఉంటుంది. ఆ తరువాత బిల్లు చివరకు రాష్ట్రపతికి వెళుతుంది. అక్కడి నుండి, రాష్ట్రపతి ఆమోదం పొందిన తరువాత ఆ బిల్లును అమలు చేయడానికి నోటిఫికేషన్ జారీ చేయబడుతుంది.దేశంలో కొత్త చట్టం తీసుకురావాలంటే లోక్‌సభ, రాజ్యసభలో బిల్లును ఆమోదించాల్సిన విధానం. అదేవిధంగా, ౼ఃఅలో కొత్త కులాన్ని చేర్చడానికి, బిల్లును ప్రవేశపెట్టడం ద్వారా కొత్త చట్టాన్ని తీసుకురావాలి. ప్రభుత్వం ఏదైనా కులాన్ని ౼ఃఅలో చేర్చడానికి బిల్లు తీసుకురావాల్సి వస్తే, ముందుగా ఆ విషయంపై సాధారణ ప్రజలు, దాని నిపుణులు, తదితరులు అభిప్రాయాన్ని తీసుకుంటారు. అభిప్రాయాలను స్వీకరించిన తర్వాత అందులో వచ్చిన సూచనల ఆధారంగా నిపుణుల బృందం ద్వారా ప్రభుత్వం దానిని రూపొందిస్తుంది. ముసాయిదాను రూపొందించిన తర్వాత, దానిని న్యాయ మంత్రిత్వ శాఖకు పంపుతారు. అక్కడ బిల్లు చెల్లుబాటు, చట్టపరమైన అంశాలను పరిశీలిస్తారు.దీని తరువాత బిల్లును మంత్రివర్గానికి పంపుతారు. మంత్రివర్గం ఆమోదించిన తర్వాత, బిల్లును పార్లమెంటులో ప్రవేశపెడతారు. దేశంలోని ఉభయ సభలలో బిల్లు ఆమోదం పొందిన తర్వాత, దానిని రాష్ట్రపతికి పంపుతారు.రాష్ట్రపతి ఆమోదం పొందిన తర్వాత, బిల్లుకు సంబంధించిన నోటిఫికేషన్ జారీ చేయబడుతుంది. ఆ తరువాత ఆ కులం ౼ఃఅ జాబితాలో చేర్చబడుతుంది.

# పార్టీలో నేతలు చెరో దారి

కాకినాడ, జనవరి ,: తూర్పుగోదావరి జిల్లాలోని కొవ్వూరు నియోజకవర్గం టీడీపీకి కంచుకోటగా పేరు పడింది. పార్టీ పుట్టినప్పటి నుంచి 1999, 2019 మినహా ప్రతి ఎన్నికలోనూ టిడిపినే ఇక్కడ గెలిచింది. పార్టీ కష్టాల్లో ఉన్న 2004,2009లో సైతం కొవ్వూరులో తెలుగుదేశం అభ్యర్థులే గెలిచారు. అలాంటి చరిత్ర ఉన్న కొవ్వూరులో టీడీపీని చేజేతులా పార్టీ అధిష్టానమే నాశనం చేసుకుంటుందన్న విమర్శలు వెలువెత్తుతున్నాయి. కారణం అక్కడ పార్టీలో పెరిగిపోయిన వర్గ పోరు.. కుమ్ములాటలు.కొవ్వూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఎవరైనా అక్కడ శాసనం మాత్రం దొమ్మేరు దివాణందే. దొమ్మేరు జమీందార్లుగా పేరున్న పెండ్యాల వెంకట కృష్ణారావు (కృష్ణబాబు), ఆయన సోదరుడు అచ్చిబాబు చెప్పిన మాటే వేదంగా అక్కడ చెల్లుబాటు అయ్యేది. కృష్ణ బాబు ఐదుసార్లు కొవ్వూరు నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. 2009లో నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా కొవ్వూరు ఎస్సీలకు రిజర్వ్ అయ్యింది. అప్పటి నుంచి టీవీ రామారావు, ఖా జవహర్, తానేటి వనిత (వైసీపీ), ముప్పిడి వెంకటేశ్వర రావు కొవ్వూరు నుంచి గెలిచారు. వీరి గెలుపు వెనుక ఉ న్నది పెండ్యాల కుటుంబమే అన్నది బహిరంగ రహస్యం. దాదాపు 23 ఏళ్ళు ఓఎం గా పని చేసిన చరిత్ర ఉన్న కృష్ణ బాబు అనూహ్యంగా 2012లో వైసీపీలో చేరారు. దీంతో కంగారుపడిన టిడిపి శ్రేణులకు ఆయన సోదరుడు అచ్చిబాబు అండగా నిలబడ్డారు. ఆ తర్వాత ఎన్నికల్లో ఖా జవహర్ టీడీపీ నుంచి గెలిచి మంత్రి అయ్యారు. 2019లో జగన్ హవాలో తానేటి వనిత కొవ్వూరులో గెలిచి హోం మంత్రి అయ్యారు. ఆ గెలుపు వెనక ఉన్నది కృష్ణ బాబు అల్లుడు రాజీవ్ కృష్ణ అని ఆయన వర్గం ప్రచారం చేసుకుంది. ఆ టైంలో వైసిపిలో రాజీవ్ కృష్ణ ఒక వెలుగు వెలిగారు. అయితే 2024లో సీన్ మారింది. కూటమి ప్రభంజనంలో టిడిపి అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు ఇక్కడ నుంచి గెలిచారు. ఆ గెలుపునకు అచ్చిబాబు మద్దతు తోడ్పడింది. ఈ తరుణంలో కృష్ణబాబు మృతి చెందడం, ఆయన అల్లుడు రాజీవ్ కృష్ణ టిడిపి గూటికి చేరడం జరిగిపోయాయి. అయితే ఈ చేరిక తనకు తెలియకుండానే జరిగిందని స్థానిక ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తనను కలిసిన కార్యకర్తలతో చెప్పినట్టు తెలుస్తోంది. అటు అచ్చిబాబు కూడా అధిష్టానం వైఖరితో అలకబూనారు. 2019-24 మధ్యకాలంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఇబ్బందులు పడుతున్నప్పుడు వారికి అండగా నిలబడింది స్థానిక తెలుగుదేశం నాయకులు. అయితే తమకు తెలియకుండా రాజీవ్ కృష్ణను అధిష్టానం పార్టీలో చేర్చుకోవడంపై వారు మనస్థాపం చెందినట్టు చెబుతున్నారు. ఎవరైతే తమని ఇబ్బందులు పెట్టారో వాళ్లకి పార్టీలో పెద్దపీట వేయడం ఏంటనేది వారి వాదన. మరోవైపు అన్ని సర్దుకుంటాయని పార్టీ హై కమాండ్ భావిస్తోంది. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి అలా కనిపించడం లేదు. మొదటి నుంచి మాజీ మంత్రి జవహర్‌ను కొవ్వూరు టీడీపీలోని ఒక వర్గం వ్యతిరేకిస్తోంది. ఇప్పుడు రాజీవ్ కృష్ణ, జవహర్ ఏకం అయ్యారు అనేది వారి వెర్షన్. రాజీవ్ కృష్ణ, జవహర్ ఆశీస్సులతో సంక్రాంతి శుభాకాంక్షలు చెబుతూ ఫ్లెక్సీలు వెలియడాన్ని సాక్ష్యంగా చెబుతున్నారు. నిజానికి 2024లో కొవ్వూరు సీటు తనకే అని జవహర్ భావించారు. 2019 ఓటమి తర్వాత టిడిపిలో బలంగా వాయిస్ వినిపించిన వాళ్లలో ఆయన ఒకరు. కానీ గోపాలపురం నుంచి వచ్చిన ముప్పిడి వెంకటేశ్వరరావుకు అధిష్టానం ఎమ్మెల్యే సీటు ఇవ్వడంతో జవహర్ సైలెంట్ అయ్యారు. అంతా చల్లబడింది అనుకున్న సమయంలో కొవ్వూరులో కొత్త గ్రూపులు బయలుదేరడం నియోజకవర్గంలో కుమ్ములాట్లకు కారణమైంది. వైసీపీని ఇబ్బందులు పెట్టాలనుకునే ప్రయత్నంలో ఆ పార్టీ నాయకులను ఆకర్షించి సొంత పార్టీలో కుమ్ములాట్లకు కారణం అవుతోంది అద్దిష్టానం అనేది కొవ్వూరు పరిస్థితులను గమనిస్తున్న వారి విశ్లేషణ. టిడిపి హై కమాండ్ మేల్కొని కొవ్వూరు గ్రూపు తగాదాలకు వెంటనే ఫుల్ స్టాప్ పెట్టకపోతే పార్టీ కంచుకోటగా ఉన్న కొవ్వూరు చేజారిపోయే ప్రమాదం లేకపోలేదు.

# రామగుండంలో డైవర్షన్ పాలన సాగుతోంది

**-దినదినగండంగా చిరు వ్యాపారుల పరిస్థితి నెలకొంది.**
**-ఎన్నికల అప్పుడు ప్రజలకు ఇచ్చిన హామీలు ఏమైనట్లు.**
**-రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ**
**-అధ్యక్షులు కోరుకంటి చందర్**

గోదావరిఖని : రామగుండం నియోజకవర్గంలో డైవర్షన్ పాలన నడుస్తుందని... అభివృద్ధి జపంతో కుల్చివేతల పర్వం సాగుతుందని, చిరు వ్యాపారుల ఎలాంటి ప్రత్యామ్నాయం చూపకుండా దుకాణ కూల్చివేతలు చేయడంతో వారి జీవితాలను పద్దాయాని రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు శనివారం గోదావరిఖని టీబీజీకేఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో అభివృద్ధి సుందరీకరణ పేరుతో ఎన్టీపీసీ గోదావరిఖని లో చిరు వ్యాపారుల దుకాణాలను కూల్ చేస్తూ వారి జీవితాలను రోడ్డుమీద తీసుకువచ్చరని వారు దినదిన గండంగా బతికే పరిస్థితి నేడు నెలకోందన్నారు. ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామిలను నెరవేర్చకుండా ఈ ప్రభుత్వం ఈ ఎమ్మెల్యే దాట వేస్తున్నరని ప్రజల గొంతుకగా ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని స్థానిక ఎమ్మెల్యే ను




ప్రశ్నిస్తున్నమన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన మహాలక్ష్మి పథకం కింద మహిళలు నెలకు 2500 వృద్ధులకు నాలుగు వేల రూపాయల పెన్షన్ రైతులకు రైతు భరోసా కింద 15 వేల రూపాయల పెట్టుబడి సహాయంఇప్పటి వరకు అమలు కాలేదని ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు ఏమైనావో స్థానిక ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజు ఠాగూర్ సమాధానం చెప్పాలన్నారు. ఎన్నికల సమయంలో ఏడుపులు పెడబొబ్బలు పెడుతూ మహిళలకు 2500 రూపాయలు వృద్ధులకు నాలుగు వేలు రైతు లకు 15 వేలు ఇస్తామని హామీ ఇచ్చి ఎన్నికల్లో గెలిచి ఇప్పుడు సంవత్సర కాలం గడుస్తున్న ఈ ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. గత వైభవాన్ని పూర్వ వైభవాన్ని తెస్తా అని స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతున్నడని గత వైభవం అంటే ఈ ప్రాంతం ఒక గ్రామపంచాయతి... ఒక నోట్ ఫైడ్ ఏరియా.. ఒక మున్సిపల్ ప్రాంతం అన్నారు. ఓసిపి 5 బాస్టింగ్ లతో పరిసర ప్రాంతాల నివాసాలు పూర్తిగా దెబ్బతీంటున్నాయన్నాయని వాటిపై సింగరేణి యాజమాన్యంతో మాట్లాడాలన్నారు. సింగరేణి క్వాటర్స్ కు మౌళిక వసతుల కల్పించడం కోసం మాట్లాడాలన్నారు. దుకాణాలను కుల్చడం కాదని ఉన్న ఇళ్లను క్వాటర్లను కపాడాలన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామిలను నెరవెర్చాలని స్దానిక ఎమ్మెల్యే ను డిమాండ్ చేశారు. ఈ విలేఖరుల సమావేశం లో రామగుండం కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు కార్పోరేటర్లు కుమ్మరి శ్రీనివాస్ కల్వచర్ల కృష్ణ వేని నాయకులు నడిపెల్లి మురళీధర్ రావు నారాయణదాసు మారుతి బోడ్డు రవీందర్ నూతి తిరుపతి సట్టు శ్రీనివాస్ జక్కుల తిరుపతి ఇరుగురాళ్ల శ్రావన్ శేషగిరి వెంకన్న ఆవునూరి వెంకటేష్ ముద్దసాని సంధ్యా రెడ్డి రాజేష్ ఆతరోద్దీన్ తదితరులు పాల్గొన్నారు

# పెరుగుతున్న అంతరాలు!




ప్రస్తుతం దేశంలో ఆదాయ అంతరాలు 1950వ దశకంలో కంటే అధికంగా ఉన్నాయని పీపుల్ రిసెర్చ్ ఆన్ ఇండియాస్ కన్స్యూమర్ ఎకానమీ (ప్రైస్) సంస్థ ఇటీవల విడుదల చేసిన పత్రంలోని సమాచారం ఆందోళన కలిగిస్తోంది. నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లయిడ్ ఎకనమిక్ రిసెర్చ్, ప్రైస్ తదితర సంస్థలు నిర్వహించిన కుటుంబ ఆదాయ సర్వేల ఆధారంగా ఈ పత్రాన్ని రూపొందించారు. అసమానతలను నిర్ధారించడానికి ఉపయోగించిన గణాంక పద్ధతి 'గినీ కోయిఫిషెంట్' ప్రకారం అసమానతల సూచీ 1953-55 మధ్య 0.371గా ఉంటే 2022-23లో 0.410గా ఉంది. అంటే ఆదాయ అంతరం అంతకంతకూ పెరిగిపోతోందన్నమాట. కేంద్ర ప్రభుత్వం ఆత్మనిర్భర్ భారత్ అని మొదలుబెట్టి, ఆ తరువాత వికసిత్ భారత్ అని చెబుతూ దేశం కోవిడ్ సంక్షోభం అనంతరం మళ్లీ ఆదాయాలు పుంజుకొని అభివృద్ధి ఉరకలు వేస్తుందన్నారు. అందుకు ఇంగ్లీషు అక్షరం వి తరహా అభివృద్ధి అంటే గతంలో క్షీణించిన వృద్ధి రేటు తిరిగి పెరుగుతూ పోతుందన్నారు. ప్రొఫెసర్ ప్రభాత్ పట్నాయక్ వంటి వామపక్ష ఆర్థికవేత్తలు బిజెపి పాలనలో భారత ఆర్థిక వ్యవస్థ ఇంగ్లీషు అక్షరం వి నమూనా కాకుండా కె తరహాలో పరిణామం చెందుతోందన్నారు. అంటే కొద్దిమంది సంపన్నుల సంపద పెరుగుతోందనీ (కె లో పైభాగం) అత్యధికులుగా వున్న మధ్యతరగతి, పేదలు ఇంకా కునారిల్లుతున్నారని (కె లో కింది భాగం) వివరించారు. తాజా ఆదాయ అంతరాల నివేదిక ఈ విశ్లేషణ ఎంత సత్యమో విదితపరుస్తోంది.దేశంలోని సంపన్నులు జాతీయాదాయంలో తమ వాటాను గణనీయంగా పెంచుకుంటుంటే గ్రామీణ, అల్పాదాయ వర్గాల ప్రజలు అత్యవసర సేవలు, విద్య, ఆరోగ్య రక్షణ, ఆర్థికావసరాలు పరిమితంగానే పొందగలుగుతున్నారని ఆ పత్రం తెలిపింది. వరల్డ్ ఇనీక్వాలిటీ డాటాబేస్ (విడ్) ప్రకారం 2023లో దేశంలో అత్యంత సంపన్నులైన ఒక శాతం ప్రజలు 22.6 శాతం జాతీయాదాయంపై ఆధిపత్యాన్ని చెలాయించారని పేర్కొంది. దేశంలో ఓ మోస్తరు సంపాదన కలిగిన 40 శాతం జనాభా వాటా జాతీయాదాయంలో 43.9 నుండి 46.6 శాతం వరకూ ఉన్నదని కుటుంబ సర్వేలు తెలిపాయి. అయితే విడ్ అంచనాల ప్రకారం జాతీయాదాయంలో మధ్య తరగతి ప్రజల వాటా గణనీయంగా పడిపోయింది. 1953-55లో 41.5 శాతంగా ఉన్న వాటా 2022-23లో కేవలం 27.3 శాతానికి తగ్గిపోయింది. ఇక జనాభాలో చివరి 50 శాతంగా ఉన్న పేదలు, అల్పాదాయ వర్గాల ప్రజలు జాతీయాదాయంలో 25.5 (1961-65) నుండి 15.8 (2020-21) శాతం మధ్య ఆదాయ వాటాను కలిగి ఉన్నారని కుటుంబ సర్వేలు తెలిపాయి. కాబట్టి జాతీయ అంతర్జాతీయ నివేదికలు వేటిని పరిశీలించినా అదానీ, అంబానీ, టాటా, బిర్లా వంటి శత కోటీశ్వరుల సంపద పెరగడం, పేదలు మరింత నిరుపేదలవుతున్న వాస్తవాన్ని నివేదిస్తున్నాయి. ప్రపంచంలో పేదరికం తగ్గింపు కోసం అనేక దేశాల్లో ఆయా ప్రభుత్వాలు ఆర్థిక విధానాలను రూపొందిస్తున్నాయి. అయితే ముఖ్యంగా సోషలిస్టు దేశాలు అదేవిధంగా స్కాండినేవియా దేశాలు ఆదాయ అంతరాల తగ్గింపు కోసం కృషి చేస్తున్నాయి. అందులో భాగంగా సంపద పోగు పడుతున్న వారి నుండి అధిక పన్నులు వసూలు చేయడం, మధ్య, అల్పాదాయ వర్గాల వారికి ప్రభుత్వ తోడ్పాటు పెంచడం వంటి విధానాలు అనుసరిస్తున్నాయి. ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వరంగ పాత్రను పెంచుతున్నాయి. ఇంకొన్ని దేశాల్లో ఆదాయంలో పన్ను చెల్లింపు వాటాను కొలబద్దగా తీసుకొని, అధికాదాయ వర్గాలవారి నుండి ఎక్కువగా వసూలు చేస్తున్నారు. అంతరాల తగ్గింపు లక్ష్యంగా వివిధ చర్యలు చేపడుతున్నారు. అందుకు భిన్నంగా నరేంద్ర మోడీ పాలనలో సంపన్నులపై విధించే కార్పొరేట్ పన్ను తగ్గించారు. వారు బ్యాంకులకు చెల్లించవలసిన లక్షల కోట్ల రూపాయల రుణాన్ని మాఫీ చేశారు. ప్రోత్సాహకాల పేరిట కేంద్ర బడ్జెట్‌లో ఏటా లక్షల కోట్ల రూపాయలు కుమ్మరిస్తున్నారు. మరోవైపున మధ్యతరగతి వారిపై విధించిన ఆదాయ పన్ను ఖజానాకు ఏడాదికేడాది ఎక్కువగా పోగుపడుతోంది. ఇక పేదలను ఎంతలా దిగజార్చుతున్నదీ అందరికీ తెలిసిన విషయమే! ప్రభుత్వ విధానాలే ఆదాయ అంతరాల పెరుగుదలకు కారణం కనుక వాటిని మార్చాల్సిందే. అందుకు బలమైన ప్రజా ఉద్యమాలు కావాలి.

# సంక్రాంతి పండుగ రద్దీ దృష్ట్యా 26 అదనపు రైళ్లు : దక్షిణ మధ్య రైల్వే



హైదరాబాద్ : సంక్రాంతి పండుగ రద్దీ దృష్ట్యా దక్షిణ మధ్య రైల్వే అదనపు రైళ్లను నడిపించేందుకు చర్యలు చేపట్టింది. 26 అదనపు రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే అధికారులు ప్రకటించారు. ఈ నెల 17వ తేదీ వరకు ఈ అదనపు రైళ్లు అందుబాటులో ఉండనున్నాయి. చర్లపల్లి నుంచి విశాఖకు, సికింద్రాబాద్-బెంగళూరు మధ్య అదనపు రైళ్లను నడపనున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లే ప్రయాణికులను దృష్టిలో ఉంచుకుని చర్లపల్లి -విశాఖ మధ్య జనసాధారణ్ అన్‌రిజర్వుడ్ రైళ్లను నడుపుతోంది. చర్లపల్లి నుంచి విశాఖకు ఈ నెల 11, 13, 16, 18, 20, 25 తేదీల్లో రైళ్లు అందుబాటులో ఉండనున్నాయి. చర్లపల్లిలో ఉదయం 10 గంటలకు బయల్దేరి విశాఖకు రాత్రి 10 గంటలకు చేరుకోనున్నాయి. విశాఖ నుంచి చర్లపల్లికి ఈ నెల 10, 12, 15, 17, 20, 25 తేదీల్లో రైళ్లు నడవనున్నాయి. విశాఖ నుంచి సాయంత్రం 6.20కి బయల్దేరి ఉదయం 8 గంటలకు చర్లపల్లికి చేరుకోనున్నాయి.

# ఆరు గ్యారంటీలను అడుగుతే దాడులు అరెస్టులు ..!!

## - కాంగ్రెస్ ప్రజాపాలనా పేరుతో విధ్వంస పాలనా చేస్తోంది - మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**ధర్మారం, జనవరి,13 (ది క్రైమ్ న్యూస్):** ప్రజలకు ఇచ్చిన హామీలను అడిగి ప్రశ్నిస్తే దాడులు చేస్తున్నారు పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మండల నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇచ్చిన ఆర్గారంటీలో ప్రశ్నించి అడిగితే దాడులు రెస్టులు చేస్తున్నారని మండిపడ్డారు యాదాద్రి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి మాజీ శాసన సభ్యులు పైల్ల శేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల గురించి ప్రశ్నించినందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు యాదాద్రి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై దాడి చేసి పార్టీ కార్యాలయంలోని ఫర్నిచర్ ధ్వంసం చేసి, తెలంగాణ మాజీ ముఖ్య మంత్రి కెసిఆర్ మరియు మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి చిత్ర పటాలను పగులగొట్టడం హేయమైన చర్యగా భావించి అలాగే హుజురాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి కరీంనగర్ లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన రివ్యూ మీటింగ్ లో పాల్గొని, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ లతో పాటు, పార్టీ మారిన జగిత్యాల శాసన సభ్యులు సంజయ్ కుమార్ ను ప్రశ్నించి నందుకు సమావేశం నుండి పోలీసుల తో బయటకు పంపించి అక్రమ కేసులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన పేరుతో విధ్వంస పాలన చేస్తున్నాదని, హామీలపై ప్రశ్నిస్తే కేసులు పెడుతూ ప్రతిపక్షాన్ని అనగ దొక్కే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. శ్రీరామ్ సాగర్ లో పుష్కలంగా నీరు ఉన్న సాగునీరు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. కెసిఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీళ్ళు ఎత్తిపొస్తే రైతులకు సాగునీరు అందేదని అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చి సంవత్సరం గడిచిన రైతు భరోసా ఇవ్వలేదని, పూర్తి స్థాయి రుణమాఫీ చేయలేదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులకు పూర్తి స్థాయి రుణమాఫీ చేసి 15 వేల రూపాయలు రైతు భరోసా ఇవ్వాలని, భూమి లేని నిరుపేదలకు 12 వేల రూపాయలు ఇవ్వాలని డైమండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పుసుకూరు జితేందర్ రావు మాజీ సర్పంచ్ ధర్మారం, పాకాల రాజయ్య మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు, గుర్రం మోహన్ రెడ్డి, కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు పార్టీ అవుల శ్రీనివాస్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కల్లు గీత జిల్లా కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**సంగారెడ్డి జిల్లా (ది క్రైమ్ న్యూస్):** పఠాన్ చేరులో సంగారెడ్డి జిల్లా కల్లు గీత కార్మిక సంఘం 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన పటాన్ చేరు కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు మిద్దెల వెంకటేశం గౌడ్, కల్లుగీత కార్మిక సంఘంజిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్ జిల్లా నాయకులు మల్లికార్జున గౌడ్, యాదయ్య గౌడ్ కుమార్ గౌడ్ తదితరులు నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించారు. జిల్లా నాయకులు మాట్లాడుతూ కల్లుగీత కార్మికులకు ఎలాంటి సమస్యలున్న కల్లుగీత సంఘం దృష్టికి తీసుకొస్తే సమస్యలను పరిష్కరిస్తాం జిల్లా కల్లుగీత కార్మికులకు ఎల్లప్పుడుసంఘంనాయకులుఅండగాఉంటారని తెలిపారు.

# త్వరలో జమ్మికుంటలో మెగా జాబ్ మేళా...

## - అర్హత కలిగిన యువతకు అద్భుతమైన అవకాశం

## - నిరుద్యోగ యువత భవిష్యత్తుకు బంగారు బాట వేసే దిశగా సబ్బని వెంకట్ అడుగులు..





**జమ్మికుంట జనవరి 13 (ది క్రైమ్ న్యూస్):** వేల మందికి పలు ప్రైవేట్ రంగంలో ఉపాధి కల్పించే యోచనలో సబ్బని వెంకట్ ఉన్నట్టు విశ్వసనీయ సమాచారం. డిగ్రీ కనీస విద్యార్హతతో మార్చిలో జమ్మికుంట పట్టణ కేంద్రంగా మెగా జాబ్ మేళా నిర్వహించనున్నారు. సబ్బని వెంకట్ ఆధ్వర్యంలో హుజురాబాద్ కు ప్రాముఖ్యతనిస్తూ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లోని వేల మంది నిరుద్యోగ యువతీ యువకుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని మార్చి నెలలో జమ్మికుంట పట్టణ కేంద్రంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తారని సబ్బని వెంకట్ వ్యక్తిగత సహాయకులు అర్జున్ మేడుదల, అరవింద్ అక్కేపల్లి తెలిపారు. యువత అవకాశాల కోసం వెంకట్ ని సంప్రదిస్తున్న సందర్భంగా, ఇటీవల ఐటీ కంపెనీలు, బ్యాంకులు, ఎలక్ట్రికల్ ఇండస్ట్రీస్, హాస్పిటల్స్, మాల్స్ తదితర రంగాల్లోని ప్రముఖ కంపెనీ ప్రతినిధులతో సమావేశం జరిపారు. వారు కూడా సానుకూలంగా స్పందించి, మార్చి నెలలో జాబ్ మేళా జరపడానికి సన్నాహాలు చేస్తున్నారు.

# సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో భోగి పండుగ



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 13:-** రామగిరి మండలం సెంటినరీ కాలనీలో సింగరేణి యువబలగం ఆధ్వర్యంలో సోమవారం తెల్లవారుజామున భోగి పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించు కున్నారు. సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో టీటూ ఫస్ట్ లైన్ లో కార్మికుల కుటుంబ సభ్యులతో కలిసి భోగి మంటలు ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం యువబలగం టీం సభ్యులు మాట్లాడుతూ మకర సంక్రాంతి పండుగకు ముందు రోజు వచ్చే భోగి పండుగ సందర్భంగా పిడకలను, కట్టెలను పాత వస్తువులను భోగి మంటల్లో వేడుకలను ప్రారంభిస్తారు. ఈ భోగి మంటల్లో మీ యొక్క పీడల్ని బాధల్ని చేసి కొత్త జీవితాన్ని ప్రారంభించాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బూడిగే క్రాంతి, మేకల మారుతి, సతీష్, గుండం సురేష్, సదానందం, హరిబాబు, అఖిల్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీకగా

## ముజీబ్ భాయ్‌కి అయ్యప్ప స్వాములు సన్మానం




**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 13:-** రామగిరి మండలం రత్నాపూర్ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో సోమవారం కల్వచర్లకు చెందిన బాబా మోటార్స్ యజమాని ఎండి ముజీబ్ భాయిని స్థానిక మాజీ మూడవ ఎంపీటీసీ, అయ్యప్ప భక్తుడు ధర్మల రాజా సంపత్ ఆధ్వర్యంలో భక్తులు ఘనంగా సన్మానించారు. మతసామరస్యానికి ప్రతీకగా ముజీబ్ తనకు తోచిన విధంగా అయ్యప్ప, హనుమాన్, శివ భక్తులుకు, ఇతర భక్తులకు అన్న ప్రసాద వితరణకు నిధులు సహకరిస్తాడు. ఇదే క్రమంలో అయ్యప్ప స్వాములు ఇరుముడికి ఆయన హాజరు కాగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు, బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు శంకేషి రవీందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, మాజీ రైతు బంధు అధ్యక్షులు మ్యాదరవేన కుమార్, కాపరబోయిన భాస్కర్, మండల బీజేవైఎం అధ్యక్షులు కొండు లక్ష్మణ్, స్థానికులు వేగోలపు మల్లయ్య, సందవేణ కుమార్, దామేర శ్రీనివాస్, గుమ్మడి ప్రసాద్, కొండువేణు మాధవ్, దర్మల సాయి చరణ్, చిదురాల శివ శంకర వరప్రసాద్, మహేష్, బాద్రపు రంగయ్య, రాజన్న, మనిదీప్ ముక్కెర, మేకల రమేష్, బైన సతీష్, సుంక మధుకర్, సోమేష్, కార్తీక్, గుండయ్య , మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వచ్ఛంద సేవకుడు.... మాదాసు లింగయ్య..!



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 13:-** కమాన్ పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ముందు గల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రతినిత్యం స్వచ్ఛందంగా గత కొంత కాలంగా మండల కేంద్రంలోని రాంనగర్ కు చెందిన మాదాసు (పొట్టి) లింగయ్య సేవ చేస్తున్నారు. ఆ. అంబేద్కరుడిపై ఉన్న అభిమానం.. మమకారంతో.. ప్రతి నిత్యం అంబేద్కర్ విగ్రహం ప్రాంగాణంలో గల గడ్డి పెంపుదల కోసం నీళ్లు పట్టడంతో పాటు అందులో పెరిగే కలుపు మొక్కలను తొలిగిస్తూ... తనకు అంబేద్కర్ పై ఉన్న అభిమానాన్ని చాటుకుంటున్నాడు. అతను పేదరికంలో ఉన్నా.. తన జీవనోపాది కోసం కూలి పని చేస్తూ. కుటుంబాన్ని పోషించుకుంటూ.. జీవన ప్రయాణం సాగిస్తున్నాడు. అంబేద్కర్ జయంతి, వర్ధంతి కార్యక్రమాల్లో జనంలో ఒక్కడిగా పాల్గొంటూనే ఉంటాడు. వక్తల మాదిరిగా పెద్ద పెద్ద ఉపాన్యాసాలు అతను ఇవ్వక పోయిన.. కానీ అతను తన అభిమానాన్ని మాత్రం అంబేద్కర్ పై తన సేవతో చాటుతున్నాడు. అనూహ్య రీతిలో సోమవారం మాదాసు లింగయ్య అంబేద్కర్ విగ్రహం ప్రాంగాణంలో గల గరికలో కలుపు మొక్కలను తీసివేస్తూ.. ఆ గరికకు నీళ్లు పడుతూ కనిపించాడు. ఈ క్రమంలో అతన్ని పాలకరించగా.. ఈ అంబేద్కర్ విగ్రహం ఆవరణలో పని చేయమని ఎవరైనా చెప్పారా.. కూలికి పని చేస్తున్నావా అని ప్రశ్నించగా.. అతను ఎమన్నాడంటే.. నేను ప్రతి నిత్యం వాకింగ్ కు వెళ్లే సమయంలో ప్రతి నిత్యం అంబేద్కర్ విగ్రహం ప్రాంగణంలో గరిక తో పాటు మొక్కలకు నీలు పడుతుంటాను, అలాగే ఇందులో పెరిగే కలుపు మొక్కలను కూడ తొలిగిస్తుంటాను అని వెల్లడించారు. ఈ విషయం విని అక్కడ ఉన్నవారు హ్యాట్సాఫ్.. మాదాసు లింగన్న అంటూ ప్రతి ఒక్కరూ కొనియాడరు.

# కౌశిక్ రెడ్డికి కేసీఆర్ కుటుంబం పై ఉన్న ప్రేమ హుజురాబాద్ ప్రజలపై లేదు...

## - కౌశిక్ రెడ్డి తీరును కేటీఆర్ హరీష్ రావు సమర్ధిస్తారా ?
## - ఫిరాయింపులపై మాట్లాడే అర్హత లేదు - జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ పై దాడిని తీవ్రంగా ఖండించిన ప్రణవ్....




**హుజూరాబాద్ జనవరి 13 (ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పై బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చేసిన దాడిని ఖండిస్తున్నట్లు, పదేళ్లపాటు కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇలాంటి చిల్లర పనులు ఏరోజు చేయలేదని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు.వారు మాట్లాడుతూ పార్టీ ఫిరాయింపులపై గగ్గోలు పెట్టే ఎమ్మెల్యే తను ఏ పార్టీ నుంచి ఫిరాయించి బిఆర్ఎస్ లో చేరాడో తెలుసుకోవాలని సూచించారు. సంవత్సరం గడుస్తున్నా కౌశిక్ రెడ్డికి అధికారం ఇంకా తగ్గలేదని దమ్ముంటే హుజురాబాద్‌లో రాజీనామా చేసి మళ్లీ గెలవాలని సవాల్ విసిరారు. ఈ సవాల్ స్వీకరించి ఎమ్మెల్సీగా, విప్ గా ఉన్న సమయంలో హుజురాబాద్ అభివృద్ధికి ఏం చేశారో, గడిచిన సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏం అభివృద్ధి చేశామో ప్రజలకు వివరించి ఎన్నికలకు పోదామని తెలిపారు. ఎమ్మెల్యే పదవి పరువు తీస్తున్నాడని, చనిపోతా అంటే ఓట్లు వేసినా హుజురాబాద్ ప్రజల పరువు తీస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో హుజురాబాద్ నుండి ఎన్నికైన ప్రజాప్రతినిధులు ఈ ప్రాంత పరువు నిలబెట్టేలా వ్యవహరించారే తప్ప ఇలాంటి చిల్లర పనులు చేసి హుజురాబాద్ పరువు తీయలేదని అన్నారు.నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం చిత్తశుద్ధిగా ఉందని ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో ప్రజా సమస్యల వినిపించాల్సిన కౌశిక్ రెడ్డి అధికారులతో, నాయకులతో గొడవలు పెట్టుకుని హుజురాబాద్ కు రావాల్సిన నిధులను కూడా రాకుండా చేస్తున్నాడని ఇలాంటి చర్యలు బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం సమర్ధిస్తుందా? అని ప్రశ్నించారు. హుజరాబాద్ లో గతంలో చెప్పినట్టుగా చివరి ఆయకట్టు వరకు తాము సాగునీరు అందిస్తామని దానికి కట్టుబడి ఉన్నామని ఇటీవలే కౌశిక్ రెడ్డి సొంత మండలమైన వీణవంక ప్రజలకు చివరి ఆయకట్టు వరకు నీరు అందించామని గుర్తు చేశారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి సోషల్ మీడియాలో హైప్ అవ్వడానికి కౌశిక్ రెడ్డి చేస్తున్న చిల్లర ప్రయత్నాలు అన్ని ప్రజలు గమనిస్తున్నారని, కౌశిక్ రెడ్డి కేటీఆర్, హరీష్ రావు కు డ్రైవర్ ఆ లేక హుజురాబాద్ ప్రాంత ఎమ్మెల్యే నా అని ప్రశ్నించారు. కేటీఆర్, హరీష్ రావు ఇప్పటికైనా స్పందించి కౌశిక్ రెడ్డిని ఏదైనా మెంటల్ హాస్పిటల్ లో చేర్పించాలని కోరారు. బేషరతుగా తక్షణమే ఎమ్మెల్యే సంజయ్ కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి

## - రూ. 5016/-లు అందజేసిన మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమపీవీరావు
## - అన్న ప్రసాద వితరణ అందజేసిన అధ్యక్షుడు బాద్రపు ప్రశాంత్



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 13:-** రామగిరి మండలం రత్నాపూర్ గ్రామం పంచాయతీ పరిధిలో సోమవారం శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. గురుస్వాములు ప్రకాశం, ఓసీపీ-టు విశ్రాంత ఉద్యోగి రమణారెడ్డి, 13 మంది అయ్యప్ప స్వాములు కొండు వేణుగోపాల్, కెక్కర్ల మోహన్, ఏకుల సతీష్, వేగోలపు కుమార్, అబ్బ తిరుపతి, సల్పాల సురేష్, రంజిత్, కేక్కర్ల వెంకటేష్, బబ్లు, గణేష్, రాజేష్, మణికంఠ తదితరులకు ఇరుముడి కట్టారు. గ్రామ బి.ఆర్.ఎస్ అధ్యక్షులు బాద్రాపు ప్రశాంత రావు అన్న ప్రసాద వితరణ చేయగా, మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు రూ.5 వేల నగదును అయ్యప్ప లకు అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు శంకేషి రవీందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, మాజీ ఎంపీటీసీ దర్ముల సంపత్, మాజీ రైతు బంధు అధ్యక్షులు మ్యాదరవేన కుమార్, కాపరబోయిన భాస్కర్, మండల బీజేవైఎం అధ్యక్షులు కొండు లక్ష్మణ్, స్థానికు నాయకులు వేగోలపు మల్లయ్య, సందవేణ కుమార్, దామేర శ్రీనివాస్, గుమ్మడి ప్రసాద్, కొండువేణు మాధవ్, దర్ముల సాయి చరణ్, చిదురల శివ శంకర, వరప్రసాద్, మహేష్, బాద్రపు రంగయ్య, గుండయ్య, ముజీబ్ భాయ్, మెడగొండ.రాజన్న, ముక్కెర. మనిదీప్ ముక్కెర, మేకల రమేష్, బైన సతీష్, సుంక మధుకర్, సోమేష్, కార్తీక్, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కమాన్ పూర్ మండలంలో ఘనంగా భోగి వేడుకలు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్) జనవరి 13:-** కమాన్ పూర్ మండలంలో భోగి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. సంక్రాంతికి ఒకరోజు ముందు ఈ భోగి వేడుకలను నిర్వహించడం ఆనవాయితీ. కమాన్ పూర్ మండలంలోని గుండారం రాజాపూర్ జూలపల్లి పీరాపల్లి రొంపి కుంట పెంచికలపేట్ నాగారం సిద్ది పల్లె గొల్లపల్లి గ్రామాల్లో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. తమ తమ ఇండ్ల ముందు ఆవు పేడతో కలాపి చల్లి దానిపై యువతులు రంగురంగుల హరివిల్లు ముగ్గులను వేశారు. ముగ్గుల మధ్యలో ఆవు పేడతో గొబ్బెమ్మను చేసి అందులో నవధాన్యాలతో పాటు గడ్డి తో పాటు పలు వాటిని వేయడం జరిగింది. కొన్నిచోట్ల తెల్లవారుజామునే లేచి భోగి మంటలు వెలిగించారు. ఈ ధనుర్మాసంలో 30 రోజులపాటు ఇంటిముందు గొబ్బెమాలు పెడతారు. ఈ వేడుకల్లో చిన్న పెద్ద పార్లమెం లేకుండా వేడుకలను నిర్వహించుకున్నారు అలాగే తమత మహిళలు చకినాలు గారెలు తోపాటు తీపి వంటకాలను చేసుకున్నారు.

## ఈ రెండు విటమిన్లు లోపిస్తే క్యాన్సర్ ముప్పు తప్పదు.. ఆ మార్పులను తేలికగా తీసుకోవద్దు!



క్యాన్సర్ అత్యంత ప్రాణాంతక వ్యాధి. అయితే, చికిత్సలు, మందులతో క్యాన్సర్ ఆటకట్టించొచ్చు. కానీ చికిత్స ఆలస్యమైతే రోగిని రక్షించడం కష్టం. అంతేకాకుండా క్యాన్సర్ చికిత్స చాలా ఖర్చుతో కూడుకున్నది అందువల్లనే క్యాన్సర్ ప్రాణాంతక వ్యాధిగా నేటికీ పరిగణిస్తుంటారు. ప్రస్తుతం క్యాన్సర్ చికిత్సలు, మందులు ఎంతో అభివృద్ధి చెందినప్పటికీ చికిత్స ఆలస్యమైతే, రోగిని రక్షించడం కష్టం. ముఖ్యంగా శరీరంలో మూడు విటమిన్లు లోపిస్తే క్యాన్సర్ ముప్పు పెరుగుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. శరీరంలోని ఏ భాగంలోనైనా క్యాన్సర్ రావచ్చు. జన్యుపరమైన కారకాలు, విటమిన్లు, ఖనిజాల లోపం వల్ల కూడా క్యాన్సర్ వస్తుంది. శరీరంలో విటమిన్ సి లోపం క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుంది. విటమిన్ సిని ఆస్కార్బిక్ ఆమ్లం అని కూడా పిలుస్తారు. శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ లక్షణాలతో పాటు విటమిన్ 'సి' కొల్లాజెన్ సంశ్లేషణ, గాయాల నయం, వ్యాధుల నివారణలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఈ విటమిన్ లోపం వల్ల అన్నవాహిక, కడుపు, ఊపిరితిత్తుల క్యాన్సర్ల ప్రమాదాన్ని పెంచుతుంది.రోగనిరోధక శక్తిని పెంచడానికి, క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడానికి విటమిన్-సి అధికంగా ఉండే ఆహారాలు (పాలు, పాల ఉత్పత్తులు, నిమ్మకాయలు, టమోటాలు, క్యారెట్లు, చింతపండు మొదలైన సిట్రస్ పండ్లు) తినాలని నిపుణులు సిఫార్సు చేస్తున్నారు. విటమిన్ సితోపాటు విటమిన్ ఎ కూడా క్యాన్సర్‌తో సంబంధం కలిగి ఉంటుంది. ఇది కంటి చూపుతో పాటు రోగనిరోధక శక్తిని పెంపొందించడంలో, జన్యు నిర్మాణంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. విటమిన్ ఎ లోపం ఊపిరితిత్తులు, అన్నవాహిక, కడుపు క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. క్యారెట్, గుమ్మడికాయ, పండిన బొప్పాయి, పాలకూర, నెయ్యి, వెన్న, కొవ్వు చేపలు, మాంసం, గుడ్లు వంటి వివిధ కూరగాయలలో విటమిన్ ఎ అధిక స్థాయిలో ఉంటుంది. కాబట్టి ఈ ఆహారాలను డైట్‌లో ఉంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు విటమిన్ డి ఎముకల ఆరోగ్యం, రోగనిరోధక శక్తిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. సాధారణంగా విటమిన్ ఎ సూర్యకాంతి నుండి లభిస్తుంది. విటమిన్ డి లోపం వల్ల రొమ్ము, ప్రోస్టేట్, కొలొరెక్టల్, ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ విటమిన్ లోపాన్ని భర్తీ చేయడానికి సూర్యరశ్మి తగిలేలా ఉండాలి. గుడ్డు సొనలు, సముద్రపు చేపలు, పండ్లను ఆహారంలో భాగంగా తీసుకోవాలి.

## ఇప్పటి మీరు ప్లాస్టిక్ బాటిళ్లలోనే నీళ్లు తాగుతున్నారా..? మీ ఆరోగ్యం అంతే సంగతి.. తస్మాత్ జాగ్రత్త..



క్యాన్సర్ వచ్చే ప్రమాదం: ప్లాస్టిక్‌ను అధికంగా ఉపయోగించడం వల్ల శరీరం దానిలోని రసాయనాలతో ప్రత్యక్ష సంబంధంలోకి వస్తుంది. దీని కారణంగా మన శరీరం అనేక వ్యాధులకు రిజర్వాయర్‌గా మారుతుంది. ప్లాస్టిక్‌లోని సీసం, కాడ్మియం, మెర్క్యురీ వంటి రసాయనాలు శరీరంలో క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతాయి. రోగనిరోధక వ్యవస్థపై ప్రభావం: ప్లాస్టిక్ బాటిళ్లలో నీరు తాగడం వల్ల ప్లాస్టిక్ బాటిళ్ల నుంచి విడుదలయ్యే రసాయనాలు మన శరీరంలోకి ప్రవేశిస్తాయి. ఇది మన రోగనిరోధక వ్యవస్థపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. రోజుల తరబడి ప్లాస్టిక్ బాటిల్స్ లో నీరు తాగుతూ ఉంటే మనిషిలోని రోగనిరోధక శక్తి సన్నగిల్లే ప్రమాదం ఉంది. కాలేయ క్యాన్సర్: ప్లాస్టిక్ బాటిళ్లలో నీరు తాగడం వల్ల థాలేట్స్ అనే రసాయనాలు మన శరీరంలోకి చేరి కాలేయ క్యాన్సర్ వచ్చే ప్రమాదం కూడా పెరుగుతుంది. అసలే ఇది వేసవి కాలం.. ప్లాస్టిక్ బాటిల్స్ పై ఎండ పడితే అవి మైక్రోప్లాస్టిక్ ను విడుదల చేస్తాయి. ఆ నీరు తాగితే హార్మోన్ల సమతుల్యత దెబ్బతింటుంది. అండాశయ క్యాన్సర్: ప్లాస్టిక్ బాటిళ్లలో నీరు తాగడం వల్ల ప్లాస్టిక్‌లోని రసాయనాల వల్ల మహిళల్లో అండాశయ సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. ప్లాస్టిక్ బాటిల్‌కు ఎండ తగిలితే..డయాక్సిన్ లాంటి విషపదార్ధాలు నీటిలో కలుస్తాయి. ఆ నీరు తాగడం వల్ల బ్రెస్ట్ క్యాన్సర్ వచ్చే ప్రమాదం కూడా పొంచివుంది. ప్లాస్టిక్ బాటిల్‌తో ఇన్ని అనార్థలను ఎదుర్కొకక తప్పదని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అందుకే ప్లాస్టిక్ బాటిళ్లకు ప్రత్యామ్నాయంగా రాగి బాటిల్స్,ప్రస్తుతం మార్కెట్లో లభిస్తున్న స్టీల్, మట్టి, వెదురు బాటిల్స్ వంటివి వాడితే మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. తప్పనిసరిగా ప్లాస్టిక్ బాటిళ్లు ఉపయోగించుకోవాల్సి వస్తే ఒకసారి మాత్రమే వినియోగించే ప్లాస్టిక్?ను వాడాలని నిపుణులు సూచిస్తున్నారు.

## చెవి నొప్పిని లైట్ తీసుకోకండి.. అది తీవ్రమైన వ్యాధి లక్షణం కావచ్చు



చెవి నొప్పి.. కంటికి కనిపించకుండా మనిషిని ముప్పుతిప్పలు పెట్టే అనారోగ్య సమస్య.. మీరు తరచుగా చెవి నొప్పి సమస్యతో ఇబ్బంది పడుతున్నారా..? మెడికల్ షాపులో లభించే ఏదో ఒక డ్రాప్స్ వేసి ఉపశమనం పొందుతున్నారా..? ఇలా చేయటం ప్రమాదం అంటున్నారు ఆరోగ్య నిపుణులు. తరచూగా వచ్చే చెవి నొప్పిని నిర్లక్ష్యం చేయకూడదని హెచ్చరిస్తున్నారు. ఎందుకంటే ఇది చాలా తీవ్రమైన వ్యాధులకు కారణం కావచ్చునని చెబుతున్నారు. చెవి నొప్పిని తేలికగా తీసుకుంటే, అది భవిష్యత్తులో మరింత ప్రమాదకరంగా మారుతుందని చెబుతున్నారు. చెవి నొప్పిని వదిలించుకోవడానికి ప్రజలు తరచుగా ఆయుర్వేదం లేదా, ఏదొక నొప్పి నివారణ మందులు తీసుకుంటారు. వాటివల్ల ఈ నొప్పి నయమవ్వచ్చు.. కాకపోవచ్చు. చెవి నొప్పి ఒకటి రెండు రోజులకంటే ఎక్కువ ఉంటే, దానిని నిర్లక్ష్యం చేయడం సరికాదంటున్నారు. అలాంటప్పుడు వెంటనే వైద్యుడిని సంప్రదించాలని సూచిస్తున్నారు. చెవి నొప్పి సమస్య ఉన్నప్పుడు నీరు, షాంపూ చెవుల్లోకి వెళ్లకుండా చూసుకోవాలి. దీని వల్ల కూడా చెవి నొప్పి మరింత తీవ్రమవుతుంది. కాబట్టి స్నానం చేసేటప్పుడు చెవ్వుల్లో కాటన్ పెట్టుకోవడం మంచిది.

# సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

## - సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎరవెల్లి ముత్యంరావు




**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎరవెల్లి ముత్యంరావు పిలుపునిచ్చారు. సోమవారం సిపిఎం రాష్ట్ర మహాసభల కరపత్రాలను శాంతినగర్ లోని ఆఫీసులో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ సిపిఎం తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు జనవరి 25 నుండి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో జరుగుతున్నాయని, ఈ మహాసభల సందర్భంగా జనవరి 25న భారీ ప్రజా ప్రదర్శన, బహిరంగ సభ ఉంటుందని, ఈ మహాసభలకు సిపిఎం అఖిలభారత నాయకులు ప్రకాష్ కరత్, విజయ రాఘవన్, బృందా కరత్, బి.వి.రాఘవులు తదితరులు హాజరవుతారని, ఈ మహాసభల్లో తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు చర్చించి వాటి పరిష్కారానికి భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తారని, నిరంతరం ప్రజా సమస్యల కోసం పోరాడుతున్న సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతాంగ వ్యతిరేక విధానాలతో వ్యవసాయ రంగాన్ని కార్పోరేట్ సంస్థలకు అప్పజెప్పే నిర్ణయాలు చేస్తుందని, కార్మిక వర్గం పోరాడి సాధించిన చట్టాలని నిర్వీర్యం చేస్తూ పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తుందని అన్నారు. విద్యా, వైద్యం పేద,సామాన్య, మధ్యతరగతి ప్రజలకు అందకుండా కుట్రలు చేస్తుందని అన్నారు. ధరల పెరుగుదల, నిరుద్యోగ సమస్యతో దేశం అతలాకుతలం అవుతుంటే "ఒకే దేశం ఒకే ఎన్నిక" పేరుతో ప్రజలను పక్కదోవ పట్టించే ప్రయత్నం చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వాగ్దానాలను అమలు చేయకుండా దాటవేసే ధోరణిలో అనుసరిస్తుందని, ఎన్నికల సందర్భంగా వివిధ వర్గాల ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు. రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు, ఉద్యోగులు, మహిళలు, యువకులు, విద్యార్థులు, బడుగు బలహీన వర్గాల సమస్యలపై నిరంతరం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్న సిపిఎం రాష్ట్ర మహాసభల జయప్రదానికి ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సిపెల్లి రవీందర్, పెద్దపల్లి మండల సిపిఎం కార్యదర్శి కల్లేపల్లి అశోక్, నాయకులు మోదుంపల్లి శ్రావణ్, సావనపెల్లి వెంకటస్వామి, ఎండి, కాజా, అశోక్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ ఉద్యోగుల సంఘం క్యాలెండర్

## ఆవిష్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్..



**కరీంనగర్ ప్రతినిధి:-** జనవరి 13 (క్రైమ్ న్యూస్): బీసీ ఉద్యోగుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మర్రి శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ను బీసీ సంక్షేమ,రవాణా శాడ పొన్నం ప్రభాకర్ తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను నిజమైన లబ్ధిదారులకు చేరే వేసే విధంగా తమ వంతు బాధ్యతగా విధులు నిర్వర్తించాలని ఈ సందర్భంగా సూచించారు. రాబోయే రోజులలో బీసీ సమాజానికి మెరుగైన అవకాశాలు కల్పిస్తామని బీసీ రిజర్వేషన్లు పెంచడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉన్నదని అన్నారు. బీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా బీసీ ఉద్యోగుల సంఘం ప్రతినిధులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ ఉద్యోగుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మర్రి శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షులు పుల్లెల. సుధీర్, ముడారి. ప్రవీణ్. అనిల్ కుమార్, కార్యదర్శులు ఆరే. సుమన్ గౌడ్, పూదరి రాజు గౌడ్, బోనాల రాము, రెడ్డి శ్రీనివాస్, భీమరి శ్రీనివాస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నగునూరి రమేష్, సెక్రటరీ ఎస్ మధుసూదన్, చెన్నబోయిన కుమారస్వామి, పటెం శ్రీనివాస్, గోస్కుల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# కౌశిక్ రెడ్డి పదే పదే మంత్రుల, ఎమ్మెల్యేల పై

# దాడి చేయడం సిగ్గు చెటు...

## - వెనుకాల ప్రతిపక్షనాయకుడు ప్రోత్సహిస్తున్నట్టు అనుమానం కలుగుతోంది...

## - సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్ టౌన్, జనవరి13(ది క్రైమ్ న్యూస్):** సోమవారం రోజున కలెక్టరేట్ ఆడిటోరియంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పై కౌశిక్ రెడ్డి దాడి పథకం ప్రకారమే జరిగిందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. పేదలను రైతులను మరియు అన్ని వర్గాలను ఈ ప్రభుత్వం ఆదుకుంటుంటే ఓర్వలేక వ్యక్తిగత దాడులకు పాల్పడుతున్నారు. ఇటువంటి దాడులను ఇప్పటికైనా ఆపాలంటే దాడిలో ప్రత్యక్షంగా పాల్గొన్న కౌశిక్ రెడ్డి తో పాటు దాడులను పరోక్షంగా ప్రోత్సహిస్తున్న కేసిఆర్ పై కూడా కేసు నమోదు చేయాల్సిందిగా టౌన్ ఏసిపి వెంకటస్వామికి ఫిర్యాదు చేశామని,ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కి పార్టీలు మారడం భాదయితే పథకం ప్రకారం దాడి చేయలేదు అని రుజువు చేసుకోవాలనుకుంటే కేసిఆర్ దగ్గరికి వెళ్ళి 2018 లో 88 మంది ఎమ్మెల్యేలు గెలిచినప్పటికి 15 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను ఎందుకు చేర్చుకున్నావని దళితుడు మల్లు బట్టి విక్రమార్క సిఎల్పి లీడర్ గా ఉంటే ఎందుకు ప్రతి పక్ష హెూదా లేకుండా చేశావని ప్రజలకు తెలిసేలా మీడియా ప్రతినిధుల ముందు నిలదీయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో గుండటి శ్రీనివాస్ రెడ్డి, మామిడి సత్యనారాయణ రెడ్డి,ఎండి తాజ్, శ్రవణ్ నాయక్, కొరివి అరుణకుమార్,దండి రవీందర్ ,కుర్ర పోచయా, జీడీ రమేష్, అస్తపురం రమేష్, భారీ, బషీరుద్దీన్, సలీముద్దీన్,మాసుఖాన్, ఖలీల్,బొబ్బిలి విక్టర్,మహాలక్ష్మి, షబానా, రజిత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు ప్రధానం



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి మండలం గౌరెడ్డిపేటలో కొమ్ము అభిలాష్ ఆద్వర్యంలో సోమవారం సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని వివిధ రకాల రంగవల్లులు వేశారు. న్యాయనిర్ణేతలు ముగ్గులను పరిశీలించి విజేతలను ఎంపిక చేశారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ముఖ్య అతిథులుగా హాజరైన జైపాల్ రెడ్డి, సాదుల వెంకటేశ్వర్లు, అనిల్ చారి చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో సొన్నాయిటకం రమ్య, కవిత, వాణి, తిరుమల, స్వర్ణలత, పద్మ, శ్రీలత, శ్వేత, పావని, తదితరులు పాల్గొన్నారు.

# ఖబర్దార్ కౌశిక్ రెడ్డి..

## - ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ మీద దాడి సిగ్గుచేటు.

## - కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి గాదం స్వామి.



**కరీంనగర్ ప్రతినిధి:- జనవరి 13 (క్రైమ్ న్యూస్):** ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ మీద, కౌశిక్ రెడ్డి దాడి సిగ్గుచేటు అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గాదం స్వామి హెచ్చరించారు. కరీంనగర్ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గాదం స్వామి మాట్లాడుతూ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అయిన డాక్టర్ సంజయ్ మీద దాడి సిగ్గుచేటు అని కౌశిక్ రెడ్డి ప్రవర్తన గత కొన్ని రోజులుగా చూస్తే అతని మానసిక పరిస్థితి సరిగా లేదని మాకు అనిపిస్తుందని ఎద్దేవా చేశారు ఒక అధికారిక సభ నడుస్తున్నప్పుడు ఒక తోటి ఎమ్మెల్యే పై దాడి చేయడం ఏంటి అని ప్రశ్నించారు. ఒక ఎమ్మెల్యే అయి ఉండి సమాజానికి ఏం చెబుతున్నట్టు కనీస రాజకీయ అవగాహన మరియు విలువలు లేనటువంటి కౌశిక్ రెడ్డి నీకు తగిన గుణపాఠం కాంగ్రెస్ కార్యకర్తలు చెప్తారని నీ ప్రవర్తన మార్చుకోకపోతే రానున్న రోజులలో హుజురాబాద్ నియోజకవర్గం లో ఒక్క జడ్పిటిసి ఎంపీపీ స్థానాన్ని కూడా నువ్వు గెలుచుకోలేవని హెచ్చరించారు. మీలాంటి వల్ల యువత రాజకీయాల్లోకి రావడానికి భయపడుతున్నారు మీ ప్రవర్తన చూస్తే హుజురాబాద్ ప్రజలు మేము అనవసరంగా కౌశిక్ రెడ్డిని గెలిపించామని మీ నియోజకవర్గంలో అనుకుంటున్నారని అన్నారు.

# కన్నుల పండువగా..

# గోదా రంగనాయకుల కళ్యాణం..!



**రామగిరి(ది క్రైమ్ న్యూస్) జనవరి 13:-** కమాన్ పూర్ మండల కేంద్రంలోని వేణుగోపాలస్వామి ఆలయం ఆవరణలోని కళ్యాణ మండపంలో సోమవారం దనుర్మాసోత్సవాల్లో భాగంగా గోదా రంగనాయకుల కళ్యాణోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారి ఉత్సవ మూర్తుల విగ్రహాలను అలంకరించి వేదిక పై ఆశీనులను చేసి కళ్యాణోత్సవాన్ని వేద పండితులు శాస్త్రోక్తంగా, సంప్రదాయ బద్దంగా మంత్రోశ్చరణాల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోదా రంగనాథస్వామిల కళ్యాణ విశేషాలను వేద పండితులు భక్తులకు ఆసక్తికరంగా వివరించారు. స్వామి వారి కళ్యాణోత్సవం సందర్భంగా భక్తులు పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. అనంతరం వేదపండితులు భక్తులకు ఆశీర్వాచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు సముద్రాల వేణుగోపాల చార్యులు, శ్రీనివాస చార్యులు, రామానుజంలతో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మనం తప్పు చేస్తూ ఇతరుల ప్రాణాలను ప్రమాదంలో పడేయవద్దు

- రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటించాలన్న రామగిరి ఎస్ఐ చంద్రకుమార్
- బైక్‌పై వెళ్లేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని వెల్లడి
- ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చన్న రామగిరి ఎస్ఐ చంద్రకుమార్
- లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం
- రోడ్డు భద్రతపై అవగాహన అవసరం - రామగిరి ఎస్ఐ చంద్రకుమార్






**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 13:** ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా మనం తప్పు చేస్తూ ఇతరుల ప్రాణాలను ప్రమాదంలో పడేయవద్దని రామగిరి ఎస్ఐ చంద్రకుమార్ సూచించారు.రామగిరి మండలం సెంటినరీ కాలనీలో రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటనరీ కాలనీ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు మొలుమూరి శ్రీనివాస్, డైరెక్టర్స్ , మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి విన్యాత కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. దీనిలో భాగంగా యమధర్మరాజు వేషధారణతో వాహన చోదకులు వాహనంపై వెళ్తున్నప్పుడు హెల్మెట్ ధరించనివారు తమ వెంటనే ప్రమాదం ఉందని తెలుపుతూ, ధరించిన వారికి పూలు ఇచ్చి అభినందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామగిరి ఎస్సై చంద్రకుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలంటే అందరూ రోడ్డు భద్రతా ప్రమాణాలను పాటించాలన్నారు. బైక్‌పై వెళ్లేవారు తప్పనిసరిగా హెల్మెట్ దరించాలన్నారు. పార్టీలకు వేలాది రూపాయలు ఖర్చు చేసే మనం హెల్మెట్ కోసం వెయ్యి రూపాయలు ఖర్చు చేయకపోవడం బాధాకరమన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చన్నారు.రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించినందుకు లయన్స్ క్లబ్ సభ్యులకు అభినందనలు తెలిపారు అలాగే ప్రజలు రోడ్డు ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం, రోడ్డు భద్రతా చర్యలు పాటించకపోవడమే ఇలాంటి ప్రమాదాలకు ప్రధాన కారణం. రాంగ్ సైడ్ డ్రైవింగ్, రోడ్డు భద్రతా నియమాలు లేకపోవడం, చర్యలు, అతివేగం, మద్యం తాగి వాహనాలు నడపడం మొదలైన వాటి వల్ల రోడ్డు ప్రమాదాల గురించి మనం ఎప్పుడూ వార్తల్లో లేదా మా స్నేహితుల ద్వారా వింటూనే ఉంటాం. చాలావరకు ప్రమాదాలు హెల్మెట్ ధరించకపోవడం వలన జరుగుతున్నాయని కాబట్టి ప్రతి ఒక్కరు తమ కుటుంబం గురించి ఆలోచించి హెల్మెట్ ధరించాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని ఒకవేళ ఇచ్చినట్లయితే ఏదైనా జరిగితే మైనర్లపై మరియు వాహన యజమానిపై కేసు నమోదు చేయడం జరుగుతుంది. ముఖ్యంగా మద్యం తాగి వాహనం నడపడం చాలా ప్రమాదకరం మీతో పాటు తోటి వారికి కూడా నష్టం చేకూరుస్తుంది. వాహనం నడిపేటప్పుడు అన్ని రకాల పత్రములను వెంట ఉంచుకోవాలని తెలిపారు. అజాగ్రత్త వల్ల జరిగే ప్రమాదంతో కుటుంబం చిన్న భిన్నం అయ్యే అవకాశం ఉందని కావున అందరూ రోడ్డు భద్రత నియమాలను పాటించి సురక్షితంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ డైరెక్టర్ డాక్టర్ శరణ్య మారుతి యాదవ్, కళాదర్ రెడ్డి వీరితో పాటు పోలీసు సిబ్బంది శ్రీనివాస్, చంద్రమౌళి, రాజ్ కుమార్, క్లబ్ సభ్యులు శ్రీనివాస చారి, సురేష్ మరియు సింగరేణి యువ బలగం సభ్యులు క్రాంతి, సంతోష్ ,శ్రీనివాస్ రెడ్డి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఉర్సు ఉత్సవాలకు ముస్తాబైన బేగంపేట పిర్ పహాడీ బాబా దర్గా

- సర్వమతాల సమ్మేళనానికి,మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిన బేగంపేట పిర్ పహాడీ బాబా దర్గా
- రంగురంగుల విద్యుత్ దీపాలతో బేగంపేట ఉర్స్ ఉత్సవాలు వేలాదిగా తరలిరానున్న భక్తులు






**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 13:** రామగిరి మండలం బేగంపేట గ్రామంలోని ప్రముఖ ముస్లిం పుణ్యక్షేత్రం పిర్ పహాడీ బాబా దర్గా ఉర్సు ఉత్సవాలు ప్రారంభమవుతున్నాయి. బుధవారం నుండి బేగంపేట పిర్ పహాడీ బాబా ఉర్సు ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. బుధవారం సాయంత్రం గంధం కార్యక్రమం జరగనుందని, అనంతరం ఊర్స్ ఉత్సవం రెండు రోజులపాటు కొనసాగుతుందని తెలిపారు. వందల ఏళ్ళ నుండి కులమతాలకతీతంగా సర్వమతాలకు వేదికగా కుల, మత, వర్గ అతీతంగా జరిగే ఉర్సు ఉత్సవాలకు వేదికగా నిలుస్తుంది. ఈ ఉత్సవాల్లో వేలాది మంది భక్తులు సర్వమతాల సమ్మేళనానికి, మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిన బేగంపేట పిర్ పహాడీ బాబా దర్గాను దర్శించుకుంటారు. తమ కష్టాలు తొలగిపోవాలని కోరికలు నెరవేరాలని వేడుకుంటారు. వివిధ జిల్లాల నుండే కాక, మహారాష్ట్రా నుండి కూడా భక్తులు ఉర్సు ఉత్సవాలకు హాజరవుతారు. బేగంపేట పిర్ పహాడీ బాబా విశాలమైన గుట్టలు, ప్రకృతి రమణీయత ఆహ్లాదకరమైన వాతావరణానికి అనుసంధానమై చారిత్రక ఆధ్యాత్మిక ప్రాశస్త్యం గల ఈ దర్గా ఉంది. నిష్టలతో వేడుకునే భక్తుల కోరికలను తీర్చుతారని బేగంపేట పిర్ పహాడీ బాబా ప్రసిద్ధి.ఉర్సు ఉత్సవాల సందర్భంగా ప్రత్యేకంగా దర్గాలోని సమాధులకు ఆలంకరించనున్నారు. బుధ వారం పర్వదినం రాత్రి ముఖ్యఘట్టమైన సంధల్ షరీష్ (గ్రంధలేవనం) ను బేగంపేట్ గ్రామాల నుండి ఉత్సాహపూరిత వాతావరణంలో భక్తుల మేళతాళాల మధ్య సంధల్ ను ఉరేగింపుగా దర్గాకు తీసుకొవచ్చి భక్తిశ్రద్ధలతో సమాధులకు అలరింపజేస్తారు. ఉర్సు సందర్భంగా మహ్మద్ ప్రవక్త ఉపదేశాలను అలపిస్తూ ఖవ్వాలి సమ్మేళనాలు జరుపుతారు. ప్రజల భక్తి విశ్వాసాలకు చారిత్రాక చిహ్నంగా నిలిచిన ఈ దర్గా పై భక్తులకు ఎనలేని విశ్వాసం ఉంది. దర్గాలో జరిగే ఉర్సు ఉత్సవాలకు హిందు, ముస్లిం, సిక్కు తదితర అన్ని మతాల భక్తులు హాజరవుతుంటారు. అనేక రుగ్మతలు దీర్ఘకాలిక రోగాలు, మానసిక రోగాలు నయం కావాలని ఇక్కడ వేడుకుంటారు. ఆరోగ్యం కుదటపడిన తర్వాత కందుర్లు పేరిట తమ మొక్కులు తీర్చుకొంటారు. ప్రతి ఏటా భక్తుల సంఖ్య పెరుగుతుండడంతో ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు త్రాగునీరు, వైద్యం, పోలీస్ బందోబస్తు, విద్యుత్ సౌకర్యం, జనరేటర్,వసతి, బస్సు సౌకర్యం విస్తృతంగా ఏర్పాట్లను చేస్తున్నట్టు తెలిపారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించండి, క్షేమంగా గమ్యం చేరండి...

**- జమ్మికుంట సిఐ వరగంటి రవి**



**జమ్మికుంట జనవరి 13 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట బస్టాండ్ సమీపంలో ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు ప్రమాదాల గురించి రోడ్డు భద్రత కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రజల్లో మార్పు వచ్చేలా వారికి ట్రాఫిక్ రూల్స్ చెప్పడం జరిగింది. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ మరియు వాహనానికి సంబంధించిన పేపర్లు ప్రతి వాహనానికి ఇన్సూరెన్స్ కచ్చితంగా ఉండేలా ప్రజల కు సిఐ వరగంటి రవి అవగాహన కల్పించారు.

## బీజేపీ తొర్రూరు మున్సిపాలిటీ అధ్యక్షుడిగా పైండ్ల రాజేష్



**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** భారతీయ జనతా పార్టీ (బీజేపీ) సంస్థాగత పర్వం లో భాగంగా సోమవారం మండలాల నూతన అధ్యక్షులను ప్రకటించి వారికి నియామక పత్రాలు బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఆరుట్ల ధశమంత్ రెడ్డి అందించడం జరిగింది. బీజేపి తొర్రూరు మున్సిపాలిటీ అధ్యక్షులు గా పైండ్ల రాజేష్ ను ప్రకటించడం జరిగింది.తొర్రూరు పట్టణానికి చెందిన పైండ్ల రాజేష్ 2006నుండి ఏబీవీపి కార్యకర్త.గతంలో ఏబీవీపి తొర్రూరు పట్టణ కార్యదర్శి గా, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గా పనిచేశారు.అనంతరం 2018లో బీజేపీ కార్యకర్త గా ప్రస్థానం మొదలైంది,గతంలో బీజేపీ,బీజేవైఎం లో వివిధ భాద్యతలు నిర్వర్తించి ప్రస్తుతం బీజేపీ తొర్రూరు మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి గా పనిచేస్తున్నారు.ఈసందర్భంగా పైండ్ల రాజేష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు భాద్యతలు అప్పగించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి , జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఆరుట్ల ధశమంత్ రెడ్డి, జిల్లా రిటర్నింగ్ అధికారి డాక్టర్ ఎస్.ప్రకాశ్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగా రాం మోహన్ రెడ్డి , పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ , జిల్లా కో రిటర్నింగ్ అధికారి దొంగరి మహేందర్ల కు కృతజ్ఞతల తెలియజేశారు.బీజేపి పార్టీ పటిష్టత కోసం క్షేత్ర స్థాయిలో అహర్నిశలు కృషి చేస్తానని, రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ గెలుపు కోసం పాటుపడుతానని తెలిపారు.

## కాటారంలో రోడ్డు భద్రత మాసోత్సవాలు





**కాటారం(ది క్రైమ్ న్యూస్) జనవరి -13:** జనవరి -1/2025 నుండి జనవరి 31/2025 వరకు జాతీయ రహదారి భద్రత సమావేశాల దృష్ట్యా కాటారం మండలంలో సోమవారం ఆటో డ్రైవర్లకు సిఐ, ఎస్ఐ లు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించి మరియు అదనపు ప్రయాణికులను ఎక్కించకూడదని డ్రంక్ అండ్ డ్రైవ్ తదితర అంశాలపై వివరించారు.

# బాపట్లలో ఎంపీ వర్సెస్ ఎమ్మెల్యే




**గుంటూరు, జనవరి13 :**
బాపట్ల జిల్లాలుగా విడిపోయింది. గుంటూరు ఎంపీగా ఉన్న పెమ్మసాని చంద్రశేఖర్ సెంట్రల్ మినిస్టర్ పదవి తగ్గించుకున్నారు. పల్నాడు ఎంపీగా లావు శ్రీకృష్ణదేవరాయలు గెలిచారు. బాపట్ల ఎంపీగా మాజీ ఐపీఎస్ ఆఫీసర్ కృష్ణప్రసాద్ కూటమి నుంచి విజయం సాధించారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో మూడు ఎంపీ స్థానాలను తెలుగుదేశం పార్టీనే కైవసం చేసుకుంది.గుంటూరు ఎంపీగా గెలిచిన పెమ్మసాని చంద్రశేఖర్ తన పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలు అందరితో కలిసికట్టుగా ముందుకు వెళ్తున్నారు. ఏదైనా అధికార కార్యక్రమం గనుక గుంటూరులో నగరంలో జరిగితే తప్పకుండా ఎమ్మెల్యేలు, ఎంపీ హాజరవుతున్నారు. ఒకటో రెండో సందర్భంలో తప్ప మిగిలిన సందర్భాల్లో వారి మధ్య ఎలాంటి విభేదాలు లేకుండా కలిసికట్టుగా పనిచేసుకుంటూ వెళ్తున్నారు. పల్నాడు జిల్లాలో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కూడా నరసరావుపేటలో ఏదైనా కార్యక్రమం జరిగితే స్థానిక ఎమ్మెల్యేలతో కలిసికట్టుగా ఆ కార్యక్రమంలో పాల్గొంటున్నారు.గుంటూరుతో పోలిస్తే పల్నాడు జిల్లాలో అంతగా అందరు కలిసి పనిచేస్తున్న పరిస్థితులు కనిపించడం లేదు. కొన్ని సందర్భాల్లో ఎమ్మెల్యేలు మాత్రమే కార్యక్రమాలకు హాజరవుతున్న పరిస్థితులు ఉన్నాయి. ఎంపీతో ఎలాంటి విభేదాలు లేకపోయినప్పటికీ పల్నాడు జిల్లాలో ఉన్న నేతలంతా కూడా సీనియర్లు అవ్వడంతో వారి కార్యక్రమాలు వాళ్లే నిర్వహించుకుంటున్నారు.బాపట్ల జిల్లాకు సంబంధించి బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు.. బాపట్ల ఎంపీకృష్ణ ప్రసాద్‌ల మధ్య విభేదాలు ఉన్నట్లు సోషల్ మీడియా కోడై కూస్తుంది. అయితే దాన్ని ఎమ్మెల్యే ఖండిస్తున్నప్పటికీ ఎంపీ ఆ ప్రచారం గురించి అసలు పట్టించుకోవడం లేదు. అయితే గెలిచిన రోజు నుంచి బాపట్ల పరిధిలోని ఎమ్మెల్యేలకి ఎంపీకి కొంత డిస్టెన్స్ ఉందనేది మాత్రం వాస్తవం అంటున్నారు కూటమినేతలు.. మరీ తీవ్రస్థాయి విభేదాలు లేవు కానీ, ఏదో చిన్న గ్యాప్ ఉందని అందుకే ఆ ఇద్దరు కార్యక్రమాల్లో కలిసికట్టుగా పాల్గొనడం లేదన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది.గుంటూరు పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలో పెమ్మసాని చంద్రశేఖర్ సెంట్రల్ మినిస్టర్‌గా ఉన్నా నియోజకవర్గం పరిధిలోని ఎమ్మెల్యేలందర్నీ కలుపుకుని వెళ్తున్నారు. ఎమ్మెల్యేలు కూడా ఆయనకు అంతే ప్రాధాన్యత ఇస్తున్నారు. అయితేఅలాంటి పరిస్థితి బాపట్ల జిల్లాలో బాపట్ల పార్లమెంటు పరిధిలో లేదంటున్నారు. గతంలో బాపట్ల ఎంపీలుగా గెలిచిన అనేకమంది కేంద్ర స్థాయిలో కూడా చక్రం తిప్పిన వాళ్ళు ఉన్నారు.ప్రస్తుతం ఎంపీ కృష్ణ ప్రసాద్ రాజకీయాలకు కొత్త అయినప్పటికీ విద్యాధికులు కావడం, పోలీసు అధికారిగా రాజకీయాలను దగ్గర నుంచి చూసిన వ్యక్తి కావడంతో బాపట్ల జిల్లా రాజకీయాల్లో కీలకంగా వ్యవహరిస్తారని అందరూ భావించారు. అయితే అలాంటి పరిస్థితి కనిపించడం లేదని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలే అంటున్నారు. ఎంపీతో ఎమ్మెల్యేలు సమావేశాలు పెట్టుకోవడం.. ఎంపీ చొరవ తీసుకుని కోఆర్డినేషన్ మీటింగులు పెట్టడం కాని జరగకపోతుండటంతో ఎంపీకి ఎమ్మెల్యేలకు మధ్య గ్యాప్ ఉందని గట్టిగా ప్రచారం జరుగుతుంది. ముఖ్యమంగా బాపట్ల ఎమ్మెల్యే వేగేశన వర్మ, ఎంపీ కృష్ణ ప్రసాద్‌ల మధ్య గ్యాప్‌పై తీవ్ర స్థాయిలో ప్రచారం జరుగుతోంది. ఎమ్మెల్యే మాత్రం అటువంటిదేమీ లేదని ప్రెస్ మీట్ పెట్టి మరీ ఖండస్తున్నారు.అయితే ఎవరు ఏ కార్యక్రమంలో కలిసి పాల్గొనక పోవడం, ప్రజా సమస్యలకు సంబంధించి కీలకమైనటువంటి నిర్ణయాలు ఇద్దరు కలిసి తీసుకోకపోవడం వల్లే అలాంటి ప్రచారం జరుగుతుంని స్థానికులు అంటున్నారు. మరి ఆ ఇద్దరు అలాంటి ప్రచారాలకి ఫుల్‌స్టాప్ పెట్టేలా కలిసి కనిపిస్తారోలేదో చూడాలి.

# ఏడు నెలల కాలం... మౌనమేలేనోయి..



**విజయవాడ, జనవరి13 :**
జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా మారారు. వైసీపీని అధికారం నుంచి దించి కూటమి ప్రభుత్వాన్ని ఏపీలో తేవడంలో ప్రముఖ పాత్ర పోషించారు. అయితే పదేళ్ల నుంచి ప్రశ్నించడానికే వచ్చానన్న పవన్ కల్యాణ్ కేవలం జగన్ ను మాత్రమే ప్రశ్నిస్తూ పాలనలో లోపం జరిగినా, ప్రభుత్వ వైఫల్యం జరిగినా ఆయన పట్టించుకోవడం లేదు. ప్రశ్నించడం పూర్తిగా మానేసినట్లుందని నెట్టింట విమర్శలు వినిపిస్తున్నాయి. కేవలం పవన్ కల్యాణ్ పొగడ్తలకే పరిమితమయ్యారంటున్నారు. ఏడు నెలల కాలంలో కనీసం ప్రభుత్వాన్ని ప్రశ్నించిన పాపాన పోలేదన్న విమర్శలు ఆయన ఎదుర్కొంటున్నారు. పవన్ కల్యాణ్ అంటే సినీ హీరో గా అందరికీ అభిమానం ఉంటుంది ఆయన రాజకీయ రంగంలోనూ అలాగే వెలుగొందుతారని అభిమానులు నమ్మకం పెట్టుకున్నారు. అలాగే సొంత సామాజికవర్గమైన కాపులు కూడా ఎన్నికలకు ముందు పవన్ పై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. కానీ పవన్ కల్యాణ్ అధికారంలోకి వచ్చిన తర్వాత వాయిస్ మాత్రం పూర్తిగా మ్యూట్ అయిపోయింది. ఏ ఘటన జరిగినా కనీసం ముందుగా స్పందించే పవన్ తన ప్రభుత్వంలో జరిగిన ఘటనలపై మాత్రం పెదవి విప్పకపోవడాన్ని విపక్షాలు సయితం ప్రశ్నిస్తున్నాయి. పార్టీ పదవుల విషయం సంగతి పూర్తిగా పక్కన పెట్టేశారని జనసేన నేతలే అంటున్నారు. నామినేటెడ్ పోస్టుల్లో కూడా తమకు అన్యాయం జరిగిందని నేతలు భావిస్తున్నారుఇదే సమయంలో తిరుపతి తొక్కిసలాట జరిగి గంటలు గడుస్తున్నా పవన్ కల్యాణ్ స్పందించకపోవడంపై నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. నీ ప్రశ్నలేమయ్యాయ్యా? అంటూ నిలదీస్తున్నారు. గేమ్ ఛేంజర్ ఈవెంట్ కు వచ్చి రోడ్డు ప్రమాదంలో అభిమానులు చనిపోతే గత వైసీపీ ప్రభుత్వం రోడ్లు వేయకపోవడమే కారణమని, అందుకే ప్రమాదం జరిగిందని అన్న పవన్ కల్యాణ్ తిరుపతి ఘటనపై ఎందుకు స్పందించడం లేదన్న ప్రశ్నలకు జనసేనాని వద్ద సమాధానం లేదు. ఆయన మౌనంగా ఉండటానికి కారణాలేంటని కూడా విపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. ఇటీవల హైదరాబాద్ లో పుష్ప సినిమా విడుదల సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో అందరినీ తప్పుపట్టిన పవన్ కల్యాణ్ ఇప్పుడు ఎందుకు మాట్లాడరని అడుగుతున్నారు. ఇక నిన్న విశాఖలో జరిగిన బహిరంగ సభలోనూ ప్రధాని మోదీని, ముఖ్యమంత్రి చంద్రబాబును పొగడ్తలతో ముంచెత్తడానికే పవన్ కల్యాణ్ ఎక్కువ సమయం గడిపారని, అదే సమయంలో విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ ఊసు కూడా ఎత్తలేదంటూ కార్మిక సంఘాలు అంటున్నాయి. గతంలో విపక్షంలో ఉన్నప్పుడు అప్పటి వైసీపీ ప్రభుత్వమే ప్రయివేటీకరణకు కారణమని పదే పదే విమర్శలు చేయడమే కాకుండా విశాఖకు వెళ్లి కార్మికుల ఆందోళనకు మద్దతిచ్చిన పవన్ కల్యాణ్ కు ప్రధానిని సభలో ఆ విషయం అడగకుండా ఎందుకు ఉన్నారని కార్మిక సంఘాలు నిలదీస్తున్నాయి. అందుకే అధికారం అనేది ఎవరి చేతుల్లో ఉన్నా చేతులు, నోళ్లు మూతబడిపోతాయని అనుకోవడానికి పవన్ కల్యాణ్ ఉదాహరణ అని కామెంట్స్ వినపడుతున్నాయి.

# మళ్లీ కవ్విస్తున్న చైనా

**న్యూఢిల్లీ, జనవరి13 :**
భారత్ అభివృద్ధి చెందుతున్న విషయాన్ని చైనా జీర్ణించుకోలేకపో తోంది భారత్‌ను ఇబ్బందులు పెట్టే చర్యలకు చైనా సిద్ధమవుతోంది. ఒకవైపు భారత్ సరిహద్దు దేశాలను చంకనెత్తుకొని, రెచ్చ గొడుతూనే.. మరోవైపు, భారత్‌ను పరోక్షంగా ఇబ్బందులు పెట్టే చర్యలు చేస్తోంది. భారత సరిహద్దుకు సమీపంలో బ్రహ్మపుత్ర నదిపై ప్రపంచంలోనే అతి పెద్ద హైడ్రోపవర్ డ్యామ్‌ను నిర్మిస్తోంది. దీనితో, భారత్‌లోని ఈశాన్య రాష్ట్రాలైన అసోం, అరుణాచల్‌ప్రదేశ్‌లు ప్రమాదంలో పడే అవకాశం ఉంది. చైనా వంకర బుద్ధి ఎప్పటికీ మారదేమో అన్నట్లే ఉంది. స్నేహం నటిస్తూనే గోతులు తీయడంలో చైనా చాకచక్యంగా వ్యవహరిస్తోంది. ఇటీవల, భారత్, చైనా బోర్డర్‌లో ఉన్న ఉద్రిక్తతలపై శాంతి ఒప్పందానికి ఓకే చెప్పిన చైనా.. ఆ తర్వాత, తన అసలు రూపాన్ని బయటపెట్టింది. ఇప్పటికే పాకిస్తాన్‌తో సన్నిహిత సంబంధాలను కొనసాగిస్తున్న చైనా.. భారత్‌ను ఇబ్బంది పెట్టే విధంగా పాకిస్తాన్ నడుచుకోడానికి ఉసిగొల్పుతుంది. తాజాగా బంగ్లాదేశ్‌లో నెలకొన్న అంతర్గత సమస్య వెనుక కూడా చైనా కుట్ర దాగి ఉందనీ.. భారత్‌తో ఉన్న సత్సంబంధాలు క్షీణించేలా చైనా పావులు కదిపిందనే ప్రచారం జరుగుతోంది. మాల్దీవుల్ని, శ్రీలంకను కూడా కంట్రోల్ చేసే దిశగా చర్యలు చేపట్టింది.ఒకవైపు భారతదేశం చుట్టూ ఉన్న దేశాలతో వ్యాపార, వాణిజ్య, దౌత్యపరమైన సత్సంబంధాలను కొనసాగిస్తూ ఇబ్బందులు పెట్టే ప్రయత్నం చేస్తూనే.. మరోవైపు యుద్ధం వస్తే భారత్‌ను ఇక్కట్లకు గురి చేసే కీలక నిర్ణయాన్ని చైనా తీసుకుంటోంది. అరుణాచల్ ప్రదేశ్‌కు దగ్గరగా బ్రహ్మపుత్ర నదిపై అతిపెద్ద డ్యామ్ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ప్రపంచంలోనే అతిపెద్ద జల విద్యుత్తు డ్యామ్‌గా పేరున్న ఈ డ్యామ్.. త్రీ గోర్జెస్ డ్యామ్ కంటే మూడు రెట్లు పెద్దదిగా నిర్మించనుంది. తాజాగా, ఈ డ్యామ్ నిర్మాణానికి చైనా ప్రభుత్వం ఆమోదం తెలిపింది. టిబెట్ ప్రాంతంలో భారత సరిహద్దుకు సమీపంలో ఈ డ్యామ్ నిర్మించేందుకు చైనా సిద్ధమవుతోంది.టిబెట్ తూర్పు అంచులో ఉన్న యార్లగు జాంగ్బో నది దిగువ భాగంలో ఈ జలాశయాన్ని నిర్మించనున్నట్లు చైనా మీడియాలో కథనాలు వెలువడ్డాయి. 137 బిలియన్ డాలర్ల వ్యయంతో ప్రపంచంలోనే అతిపెద్దన్నా ప్రాజెక్టుగా ఈ డ్యామ్ నిలుస్తుందని పేర్కొంటున్నారు. ఈ ప్రాజెక్టు విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యం 300 బిలియన్ కిలోవాట్ అవర్స్ అని.. 2020లో చైనా పవర్ కన్స్ట్రక్షన్ కార్పొరేషన్ అంచనా వేసింది. ప్రస్తుతం చైనాలో ఉన్న అతిపెద్దదైన త్రీ గోర్జెస్ డ్యామ్ సామర్థ్యం 88.2 విలియం కిలోవాట్ అవర్స్. అంటే కొత్త డ్యామ్ సామర్థ్యం దానికి మూడు రెట్లు అధికం. హిమాలయాల్లో పుట్టిన బ్రహ్మపుత్ర నది భారత్‌లోకి ప్రవేశించే ముందు అర్ధచంద్రాకారంలో వంగి ప్రవహిస్తుంది.నది పెద్ద యూటర్న్ తీసుకొని ఆరుణాచల్ ప్రదేశ్, అసోం గుండా బంగ్లాదేశ్‌లోకి ప్రవేశిస్తుంది. యూటర్న్ తీసుకునే ప్రాంతంలో భారీ లోయ




దగ్గర ఈ డ్యామ్ నిర్మించాలని చైనా నిర్ణయించింది. 137 బిలియన్ డాలర్ల ఖర్చుతో నిర్మించనున్న ఈ ప్రాజెక్టు ప్రపంచంలోనే అతి ఖరీదైన, భారీ ప్రాజెక్టుగా నిలుస్తుంది. అలాగే, బ్రహ్మపుత్ర నది అరుణాచల్‌ప్రదేశ్‌లో ప్రవేశించడానికి ముందు సుమారు 3 వేల మీటర్ల దిగువకు ప్రవహిస్తుంది. ఇక్కడ ప్రాజెక్టు నిర్మిస్తే భౌగోళికంగానూ చైనాకు అనుకూలంగా ఉంటుంది. తక్కువ ఖర్చుతో ఎక్కువ విద్యుత్‌ను ఉత్పత్తి చేసే వీలుండటం వల్ల ఇక్కడే ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని చైనా భావిస్తున్నట్లు తెలుస్తోంది.యార్లాంగ్ జాంబ్బో నదిపై ప్రాజెక్టు నిర్మించాలని అనుకుంటున్న ప్రాంతం ప్రపంచంలోనే అత్యధిక జల విద్యుత్తును ఉత్పత్తి చేయగలిగే అవకాశం ఉన్నవాటిలో ఒకటి అని చైనా పవర్ కన్స్ట్రక్షన్ అంచనా వేసినట్లు తెలుస్తోంది. అయితే, జల విద్యుత్ ఉత్పత్తి కోసం బ్రహ్మపుత్ర నదిలోని సగం నీటిని దారి మళ్లించేందుకు 20 కిలోమీటర్ల పొడవైన సొరంగాలు? నాలుగు నుంచి ఆరు వరకు తవ్వాలని చైనా ప్లాన్ వేస్తోంది. నమ్ చా బార్వా కొండల్లో తవ్వే ఈ సొరంగాలు ద్వారా సెకనుకు 2000 క్యూబిక్ మీటర్ల నీరు ప్రవహిస్తుంది.రక్షణ పరంగాను భారత్‌కు సమస్యలు పొంచి ఉన్నాయి. ఒకవేళ యుద్ధ పరిస్థితులు తలెత్తితే ప్రాజెక్టులో నిలువ చేసిన నీటిని ఒకేసారి విడుదల చేసి చైనా వాటర్ బాంబుగా ఉపయోగించే ప్రమాదం కూడా ఉందని నిపుణులు అంటున్నారు. అంత ఎత్తు నుంచి నీటిని విడుదల చేస్తే, భారత్‌లో ఈశాన్య ప్రాంతం అల్ల కల్లోలం అవుతుంది. అసోం, అరుణాచల్ వంటి రాష్ట్రాలు పూర్తిగా జల సమాధి అయ్యే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలోనే ఈ ప్రాజెక్టు నిర్మాణంపై ఆందోళన వ్యక్తం అవుతోంది.ప్రధాన నదుల్లో ఒకటైన బ్రహ్మపుత్ర నదిపై భారీ జల విద్యుత్ డ్యామ్ నిర్మాణంపై జిన్‌పింగ్ చాలా కాలంగా ప్లాన్లు గీస్తున్నారు. భారత్‌కు నష్టమని తెలిసినప్పటికీ సూపర్ డ్యామ్ నిర్మాణానికి తయారయ్యారు. గత కొన్నాళ్లుగా ఈ వ్యవహారంలో స్తబ్దుగాఉన్న చైనా ఇప్పుడు ఆ దిశగా చర్యలు వేగవంతం చేసింది. ఈ మేరకు ఆస్ట్రేలియన్ స్ట్రాటజిక్ పాలసీ ఇన్‌స్టిట్యూట్ ఓ నివేదికను విడుదల చేసింది. చైనా ఎత్తుగడలకు సంబంధించిన కీలక అంశాలను ఈ నివేదికలో పొందుపరిచింది. ఈ నిర్మాణంలో సవాళ్లను కూడా ఇందులో పేర్కొన్నారు.బ్రహ్మపుత్ర నదిపై ఇలాంటి భారీ డ్యామ్ నిర్మాణం భూకంపాలకు గురయ్యే టెక్టోనిక్ ప్లేట్ సరిహద్దులో ఉందని తెలుస్తోంది. టిబెటన్ పీఠభూమి టెక్టోనిక్ ప్లేట్‌ల పైన దాని స్థానం కారణంగా తరచుగా భూకంప కార్యకలాపాలకు లోనయ్యే అవకాశం ఉంది. కాబట్టి, ఈ డ్యామ్ నిర్మాణంలో భారీ ఇంజనీరింగ్ ఇబ్బందులను ఎదుర్కొనే అవకాశం కనిపిస్తోంది. ఇక, బ్రహ్మపుత్ర టిబెటన్ పీఠభూమి మీదుగా ప్రవహిస్తుంది. భారతదేశంలోకి ప్రవేశించే ముందు 25 వేల 154 అడుగుల అసాధారణ నిలువుగా ప్రపంచంలోని లోతైన లోయలో ప్రవహిస్తుంది.ఇక, 60 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం కలిగే ఈ మెగా ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే దిగువ ప్రాంతాలకు నీటికి కొరత ఏర్పడుతుందనే ఆందోళనలు ఉన్నాయి. అంతే కాకుండా వరదలు వంటివి సంభవించినప్పుడు గేట్లు ఎత్తేస్తే దిగువ ప్రాంతాలు కొట్టుకొని పోయే ప్రమాదం కూడా ఉంది. ఇంత ప్రమాదకర పరిస్థితుల్లో కూడా? ఈ ప్రాజెక్టు గురించి ఇప్పటివరకు భారత్‌కి చైనా ఎలాంటి సమాచారం అందించలేదు.ఇక, చైనా అభివృద్ధి పేరుతో చేపట్టిన మొత్తం 60 ప్రాజెక్టులకు సంబంధించిన ప్రతిపాదనల్లో ఇది కూడా ఒకటి. ఇక, అరుణాచల్ ప్రదేశ్‌లో సియాంగ్ నదిగా పేర్కొనే బ్రహ్మపుత్రా నదిని సజీవంగా ఉంచాలనే డిమాండ్ అరుణాచల్ ప్రభుత్వం ఎప్పటి నుండో చేస్తోంది.చైనా ఈ నది ప్రవాహాన్ని మళ్లిస్తే, సియాంగ్ సైజు తగ్గిపోతుందనీ.. పెద్ద మొత్తంలో విడుదలయ్యే వరద నీటికి సియాంగ్ లోయ తీవ్రంగా ప్రభావితం కానుందనే ఆందోళనలు పెరుగుతున్నాయి. ఇక, అస్సాం, బంగ్లాదేశ్ కూడా వరదల్లో చిక్కుకునే ప్రమాదం ఉంద గనుక.. ఈ ప్రాంతాల్లో భారీ వరదలు సంభవిస్తాయి. అందుకే, అధిక నీటి విడుదలను అడ్డుకోడానికి భారత్ పెద్ద పెద్ద నిర్మాణాలు కూడా చేయాల్సిన అవసరం వస్తోంది, అలాగే, ఎగువ ప్రాంతంలో ఉన్న చైనా, డ్యామ్ నిర్మాణంలో ఏకపక్షంగా వ్యవహరిస్తోంది కాబట్టి?. అరుణాచల్ ప్రదేశ్‌లో చైనా దూకుడు అడ్డుకట్ట వేయడానికి భారత్ కూడా సాంకేతిక, వనరుల విషయంలో తన సామర్థ్యాన్ని పెంచుకునే ప్రయత్నాలు చేస్తోంది.

# మంచు వాకిట్లో మనుగడ



**న్యూఢిల్లీ, జనవరి13 :**
కూలి చేసుకుంటేనే పూట గడిచే కుటుంబాలు మన చుట్టూ ఎన్నో.. కడుపునిండా ఇంత తిండి తినాలని ఎండ, వానా, చలిని సైతం పట్టించుకోకుండా ఎందరో తమ దైనందిన కార్యక్రమాల్లో నిమగమైపోతుంటారు. పిల్లలు, పెద్దలు, మహిళలు, పురుషులు అన్న లింగ భేదం లేకుండా రాత్రింబవళ్లు కష్టపడుతుంటారు. అలా దట్టమైన మంచులో ప్రాణాలను పణంగా బెట్టి కూరగాయలు అమ్ముకుంటున్న ఈ తల్లులు ఎందరో అమ్మలకు ప్రతినిధులు. కాశ్మీర్.. దాల్ సరస్సు సమీపంలో కనిపిస్తుందీ దృశ్యం. భద్రతా కారణాల దృష్ట్యా చలిని తట్టుకునే వెసులుబాటు ఏర్పాటుచేసుకోలేని పరిస్థితి వారిది. సరస్సు నిండుగా నీరు ప్రవహించే కాలంలో వాళ్ల ప్రయాణం అంత కష్టం కాదు. అయితే గడ్డకట్టిన ఈ మంచులో వారి కష్టం అంతా ఇంతా కాదు. బండిపై కూరగాయలు వేసుకుని దాల్ సరస్సుపై ఈడ్చుకుంటూ రావాలి. ఓపిక లేకపోతే కూలి ఇచ్చి నెట్టుకురావాలి. ఖర్చు పరంగా ఇదో అదనపు భారం. అయినా బతుకు బండి నడవాలని గంటలు గంటలు మంచులో నిలబడి మరీ కూరగాయలు అమ్ముకుంటున్నారు. వారి కష్టం వారి మాటల్లోనే తెలుసుకుందాం.
రోడ్డు పక్కన ఫుట్‌పాత్‌పై 70 ఏళ్ల ఖాతిజా భట్ గంపల నిండా కూరగాయలు పెట్టుకుని కూర్చొంది. ఈ వయసులో ఇంటి నుండి బయటికి రావడమే కష్టం. అటువంటిది ఖాతిజా ఒక్కత్తే బండిపై కూరగాయలను తీసుకొచ్చి అమ్ముకుంటోంది. రోజు మొత్తం అమ్మిన డబ్బులతోనే కుటుంబాన్ని నడపాలి. భర్త, ఇద్దరు మనవళ్ళ పోషణ ఆమే చూసుకోవాలి. అందుకే ఈ భారాన్ని మోస్తోంది. మామూలు రోజుల్లో దాల్ సరస్సుపై తేలియాడే పడవల్లో (షికారా) కూరగాయలు అమ్ముకునేది. 'నా కూతురు, తన రెండో బిడ్డ ప్రసవం అప్పుడు కోమాలోకి వెళ్లిపోయింది. మూడు రోజుల తరువాత చనిపోయింది. అల్లుడు రెండో పెళ్లి చేసుకున్నాడు. బిడ్డలిద్దరినీ నా దగ్గర వదిలేశాడు. నా భర్త అనారోగ్యంతో మంచాన ఉన్నాడు. నాకు వేరే గత్యంతరం లేదు. అందుకే ఈ చలిలో వ్యాపారానికి వస్తున్నాను' అని చెబుతున్న ఈ బామ్మ ఎందరో అమ్మలను మన కళ్లముందుంచుతుంది.65 ఏళ్ల ఫాతిమాకి 15 రోజుల నుండి ఒకటే జ్వరం. దగ్గు, తలనొప్పి. లేచి నిలబడలేని స్థితిలోనే కూరగాయలు తీసుకుని ఇక్కడకి వచ్చింది. 'రోజంతా అమ్మిన డబ్బులతోనే మా జీవితాలు గడుస్తాయి. ఈ పరిస్థితుల్లో అనారోగ్యంతో ఇంట్లోనే ఉండిపోతే పస్తులు పడుకోవాలి. అందుకే కష్టమైనా వచ్చాను' అని చెబుతోన్న ఫాతిమా 30 ఏళ్లుగా ఇక్కడే కూరగాయలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తోంది.
శ్రీనగర్‌లో ప్రతి ఏడాదిలా ఈ ఏడాది లేదు. ఈ శీతాకాలం ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోయాయి. సాధారణంగా కాశ్మీర్ వాసులు, దాల్ సరస్సు గడ్డ కట్టే ఈ చలికాలం తీవ్రతను మూడు దఫాలుగా వర్గీకరిస్తారు. పర్షియన్ భాషలో 'చిల్లై కలాన్' (ఎక్కువ మంచు) అని పిలిచే కాలం డిసెంబరు 21 నుండి జనవరి 31 వరకు ఉంటుంది. ఆ కాలంలో చలి తీవ్రత ఎక్కువ. సరస్సు గడ్డ కట్టిపోతుంది. ఆ తరువాత 'చిల్లై ఖర్ద్' (కొంచెం చలి) జనవరి 31 నుండి ఫిబ్రవరి 19 వరకు లెక్కిస్తారు. ఇక మూడోది 'చిల్లై బచా' (పిల్ల చలి) ఫిబ్రవరి 20 నుండి మార్చి 2 వరకు పరిగణిస్తారు. ఈ మొత్తం కాలంలో 'చిల్లై కలాన్'లో అక్కడి ప్రజలు అప్రమత్తంగా ఉంటారు. అయితే ఈ ఏడాది ఈ కాలం ముందే వచ్చింది. సుమారు 30 ఏళ్ల తరువాత అత్యంత చలి తీవ్రత గల డిసెంబరును శ్రీనగర్ వాసులు ఎదుర్కొన్నారు. దాదాపు 133 సంవత్సరాల క్రితం నాటి అత్యల్ప స్థాయి ఉష్ణోగ్రతలను చూశారు. దీంతో శ్రీనగర్ ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రజలను హెచ్చరించింది. చలి తీవ్రత వల్ల ప్రజలెవరూ బయటకి రావొద్దని ఆదేశించింది. చలి, గాలి కాలుష్యం ఎక్కువై హార్ట్‌ఎటాక్‌లు వచ్చే ప్రమాదం ఉందని కూడా చెప్పింది. అయినా ఈ అమ్మల బతుకుపోరాటం ఆగలేదు. తెల్లవారుజామునే, చుట్టూ కమ్ముకున్న దట్టమైన మంచులోనే తట్టాబుట్టా సర్దుకుని బయలుదేరుతున్నారు. వారి ప్రయాణం, ఎదురైన ఇబ్బందుల గురించి వారు ఏం చెబుతున్నారో చూద్దాం.
'సరస్సులో నీళ్లు ఉన్నప్పుడు షికారా అని పిలుచుకునే పడవల గుండా ప్రయాణించేవాళ్లం. ఇప్పుడు ఆ వెసులుబాటు లేదు. దీంతో సరస్సు చుట్టూ ఉన్న రహదారి గుండా ట్రాలీల మీద ప్రయాణిస్తున్నాం. కూరగాయలు, చేపలు అమ్ముకునేందుకు 8 గంటల సమయం ఉంటాం. ఒక్కోసారి అమ్మకాలు లేనప్పుడు 13 గంటలైనా అలాగే ఉండిపోతాం' అని చెబుతోంది ఖాతిజా. 'అక్టోబరులో జరిగిన మారథాన్‌కి భారతదేశంతో సహా 12 దేశాల నుంచి ఇక్కడికి 17 వందల మంది క్రీడాకారులు వచ్చారు. అప్పుడు మా వ్యాపారులకు అంతరాయం ఏర్పడింది. 15 రోజుల పాటు మమ్మల్ని ఈ దరిదాపుల్లోకి రానివ్వలేదు. గతంలో దాల్ సరస్సును ఆనుకొనే వ్యాపారాలు చేసుకునేవాళ్లం. కానీ స్మార్ట్‌సిటీ ప్రాజెక్టు ప్రారంభమయ్యాక మమ్మల్ని ఇక్కడి నుంచి తరిమేశారు. రోడ్డుకి అవతల పక్కన



ఉండి అమ్ముకుంటున్నాం' అని ఫాతిమా చెబుతోంది.
మహిళలు, పెద్దవయసు వారు చలిలో వ్యాపారాలు చేసుకుంటుంటే అక్కడ ఎక్కడా కనీస వసతులు లేవు. తాగు నీరు లేదు. విశ్రాంత గదులు, మరుగుదొడ్లు లేవు. అయినా వీరు అక్కడే వ్యాపారాలు చేసుకుంటున్నారు. రోడ్డంతా మంచు కప్పేయడంతో కూరగాయల అధిక బరువుతో ప్రయాణాలు చేస్తున్న వీరిలో చాలామంది ప్రమాదాలకు కూడా గురవుతున్నారు. అయినా ఫుట్‌పాత్‌లపై చేపలు, కూరగాయలు అమ్ముకునేందుకు ప్రతి రోజూ ఇక్కడికి తరలివస్తున్నారు. మంచు వాకిట్లో మనుగడ సాగిస్తున్నారు.

## వివాదరహితుడు, అతి సౌమ్యుడు మందా జగన్నాథం

***మంద జగన్నాథానికి నివాళులర్పించిన మాజీ మంత్రి కేటీఆర్***

హైదరాబాద్, జనవరి 13 : వివాదరహితుడు, అతి సౌమ్యుడు మాజీ ఎంపీ, సీనియర్ రాజకీయ నాయకుడు మంద జగన్నాథం అని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. మంద జగన్నాథ: పార్థివ దేహానికి కేటీఆర్ నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ మందా జగన్నాథం ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. జగన్నాథం మరణంతో తెలంగాణ ఒక సీనియర్ రాజకీయవేత్తను కోల్పోయింది. ఆయన పాలమూరు జిల్లా రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. నాలుగు సార్లు ఎంపీగా ఆయన అందించిన సేవలు చిరస్మరణీయం. వివాదరహితుడు, సౌమ్యుడైన మందా జగన్నాథం.. తెలంగాణ మేలు కోరుకున్న వ్యక్తి. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అభివృద్ధి కాంక్షించిన వ్యక్తి జగన్నాథం అని కేటీఆర్ కొనియాడారు. గత కొంతకాలంగా మధుమేహం, రక్తపోటు, గుండె, మూత్రపిండాల సమస్యలతో జగన్నాథం బాధపడుతున్నారు. గత నెల 22న ఊపిరితిత్తుల సమస్య రావడంతో కుటుంబసభ్యులు నిమ్స్‌లో చేర్చారు. రోజురోజుకూ పరిస్థితి విషమించడంతో ఆయనను ఆర్ఐసీయూలో వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందించారు. ఆదివారం సాయంత్రం ఒక్కసారిగా గుండెపోటు రాగా, వెంటనే అత్యవసర వైద్య చికిత్స అందించినా ఫలితం దక్కలేదు. రాత్రి 7.40గంటలకు మృతి చెందినట్టు నిమ్స్ వైద్యులు బులెటిన్ విడుదల చేశారు.



# విశ్వాజ

## పిల్లల ఎదుగుదలకు...

పిల్లల శారీరక ఎదుగుదలకు, మానసిక వికాసానికి పోషకాహారం తప్పనిసరి. పిల్లలు ఆరోగ్యంగా పెరగాలంటే ఏం తినిపించాలో తెలుసుకుందాం!

పాలు: ప్రతిరోజూ పిల్లలకు కనీసం రెండు గ్లాసుల పాలు తాగించాలి. పాలతో తయారయ్యే పెరుగు, జున్ను లాంటివి కూడా తినిపించాలి. వీటిలో కాల్షియం, ప్రోటీన్లు, మంచి కొవ్వులు అధికంగా ఉంటాయి. ఇవన్నీ పిల్లల్లో దంతాలు, ఎముకలు, కండరాల పెరుగుదలకు తోడ్పడతాయి. పిల్లలు ఎత్తుకు తగ్గ బరువు ఉండేలా చేస్తాయి. రక్తపోటు, గుండె పనితీరు నియంత్రణలో ఉండేలా సహకరిస్తాయి.

ప్రోటీన్ పదార్థాలు: ప్రోటీన్లు అధికంగా ఉండే ఆహార పదార్థాలను పిల్లలకు పెట్టాలి. గుడ్లు, మాంసం, చేపలు, నట్ బటర్, బాదం, బీన్స్, బఠానీలు, సోయా పన్నీర్‌లను అల్పాహారంలో చేర్చి తినిపించాలి. దీనివల్ల పిల్లలకు అవసరమైన ప్రోటీన్లు, పీచుపదార్థాలు అంది మెదడు, కణజాలం వృద్ధి చెందుతాయి.

పండ్లు: పిల్లలకు తరచూ పండ్లను తినిపించడం వల్ల వారి ఎదుగుదలకు కావాల్సిన విటమిన్లు, ఖనిజ లవణాలు, ఇతర పోషకాలు అందుతాయి. నారింజ, స్ట్రాబెరీ లాంటి సిట్రస్ జాతి పండ్లను తినిపిస్తే పిల్లలకు సి విటమిన్ లభిస్తుంది. ఇది వారిలో రోగనిరోధక శక్తిని పెంచుతుంది. యాపిల్స్, అరటి పండ్లు తినిపించడం వల్ల యాంటీఆక్సిడెంట్లు, పీచుపదార్థాలు, పొటాషియం లభిస్తాయి. ఇవి పిల్లల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.

తృణ ధాన్యాలు: బ్రౌన్ బ్రెడ్, టోర్టిల్లా, ఫ్లాట్ బ్రెడ్, పాస్తా, నూడుల్స్‌ను పిల్లలకు తినిపించాలి. బియ్యం, మొక్క జొన్న, క్వినోవా, ఓట్స్, బార్లీ లాంటి ధాన్యాలతో తయారు చేసిన వంటకాలను పిల్లలకు పెట్టాలి. దీనివల్ల వారికి శక్తి లభిస్తుంది. జీవక్రియలు వేగవంతమై పిల్లలు ఆరోగ్యంగా పెరుగుతారు.

కూరగాయలు: టమాటా, కేరెట్, చిలగడదుంప, గుమ్మడికాయ, బీట్‌రూట్ లాంటి తాజా కూరగాయలను పిల్లలకు తప్పకుండా తినిపించాలి. వీటిలో ఎ విటమిన్, ఖనిజాలు, పీచుపదార్థం, ఫైటోకెమికల్స్, బీటా కెరోటిన్లు, కెరోటినాయిడ్స్ ఉంటాయి. ఇవి పిల్లల శారీరక నిర్మాణానికి సహకరిస్తాయి. కళ్లు, చర్మం, తల వెంట్రుకలు, గోళ్లు ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి.



## భోగ భాగ్యాలనిచ్చే బొమ్మల కొలువు



సంక్రాంతి అనగానే గుర్తొచ్చే ప్రధాన వేడుక బొమ్మల కొలువు. దీనిని భోగి నాడు ప్రారంభించి కనుమ పండుగ రోజు వరకు కొనసాగిస్తారు. బొమ్మల కొలువుని మూడు, అయిదు, తొమ్మిది మెట్ల వారీగా పేర్చడం తెలుగువారి సంప్రదాయం. ఓ పద్ధతి ప్రకారం మెట్ల మీద బొమ్మలను అందంగా అమరుస్తారు.

మొదటి మెట్టు మీద చిన్న ఇళ్లు, గుడులు, గోపురాలు, పొలాలు, రకరకాల చెట్లు, పూల తీగలు లాంటి ప్రకృతి సంబంధిత బొమ్మలు పేరుస్తారు.

రెండో మెట్టు మీద శంఖం, చేప, తాబేలు, నత్త, పీత, ఇతర జలచరాల బొమ్మలు పెడతారు.

మూడు, నాలుగు మెట్ల మీద చిన్న క్రిమి కీటకాల బొమ్మలు, చీమలు, తుమ్మెదలు, తేనెటీగల బొమ్మలు అమరుస్తారు.

అయిదో మెట్టు మీద రకరకాల పక్షులు, జంతువుల బొమ్మలను కనువిందుగా పెడతారు.

ఆరో మెట్టు మీద మనుషుల బొమ్మలు, ఏడో మెట్టుమీద మహనీయుల బొమ్మలు పెడతారు ఎనిమిదో మెట్టుమీద అష్ట దిక్పాలకులు, నవ గ్రహాల నాయకులు, పంచభూతాల బొమ్మలు పేరుస్తారు. తొమ్మిదో మెట్టు మీద త్రిమూర్తులు అంటే బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల బొమ్మలతోపాటు సరస్వతి, లక్ష్మి, పార్వతి బొమ్మలను పెడతారు.

వినాయకుడు, కుమారస్వామితో ఉన్న శివ పార్వతుల బొమ్మ.... చిన్న బాబుని ఎత్తుకున్న తల్లి, ఆవు దూడ, పంచాంగం చదువుతున్న బ్రాహ్మణుడు, పెద్ద ముత్తైదువ, పచారీ కొట్టు కోమటి బొమ్మలను తప్పనిసరిగా బొమ్మల కొలువులో ఉంచుతారు. కాల క్రమంలో మట్టి బొమ్మలు, స్వాతంత్ర్య సమరయోధుల బొమ్మలు, వాహనాల బొమ్మలు, బార్బీ బొమ్మలు, పింగాణీ బొమ్మలు కూడా ఈ కొలువులో చోటు సంపాదించుకున్నాయి. ఏటా ఓ కొత్త బొమ్మను తప్పనిసరిగా కొని కొలువులో పెడతారు.

బొమ్మల కొలువు పెట్టిన తరవాత చుట్టు పక్కల ఉండే మహిళలందరిని పేరంటానికి పిలుస్తారు. బొమ్మలకు ధూప దీప నైవేద్యాలు సమర్పిస్తారు. బొమ్మల కొలువు చూడడానికి వచ్చిన ముత్తైదువలను పసుపు, కుంకుమ, తాంబూలంతో సత్కరించి గోదాదేవి బొమ్మనిచ్చి పంపుతారు. బొమ్మల కొలువు పెట్టిన ఇల్లు భోగభాగ్యాలతో వర్థిల్లుతుందని ఒక నమ్మకం.

కొన్ని ప్రాంతాల్లో రాజు, రాణి, పెళ్లి కూతురు, పెళ్లి కొడుకు, మేళతాళాలు, పెళ్లితంతు బొమ్మలు పెట్టి బొమ్మల పెళ్లి చేసే వేడుక కూడా ఉంది.

బొమ్మల పెట్టె

బొమ్మల కొలువులో పెట్టే బొమ్మలను జాగ్రత్తగా దాచడానికి ఓ చెక్క పెట్టె ఉంటుంది. బొమ్మలన్నింటినీ కాగితాలు లేదా సన్నని బట్టలో చుట్టి ఈ పెట్టెలో పెడతారు. దీనిని ఎవరూ ముట్టుకోకుండా ఇంట్లో అటక మీద భద్ర పరుస్తారు.

బొమ్మల కొలువు పెట్టే రోజున ఈ పెట్టెను జాగ్రత్తగా కింది దించుతారు. ఇంట్లోని పురుషులు అంటే తాత, తండ్రి, పినతండ్రి కలిసి పెట్టెకు పూజ చేసి హారతి ఇస్తారు. పిల్లల చేత చప్పట్లు కొట్టిస్తూ ఆనందోత్సాహాల మధ్య పెట్టె తెరుస్తారు. ఇది భోగినాడు జరిగే అద్భుతమైన వేడుక.

## మూడు తరాల కథ

ప్రస్తుతం ఓటీటీల్లో సినీ సెలబ్రిటీల డాక్యుమెంటరీల ట్రెండ్ నడుస్తోంది. ఈ కోవలో వస్తున్న మరో డాక్యుమెంటరీ 'ది రోషన్స్'. బాలీవుడ్‌లో ప్రముఖ కుటుంబాల్లో ఒకటైన రోషన్స్ ఫ్యామిలీకి సంబంధించిన ఈ డాక్యుమెంటరీ నెట్‌ఫ్లిక్స్‌లో ఈ నెల 17 నుంచి స్ట్రీమింగ్‌కు రానుంది. అగ్రహీరో హృతిక్ రోషన్ సినీ కెరీర్‌తో పాటు వ్యక్తిగత, కుటుంబ విశేషాలను ఇందులో ప్రముఖంగా చూపించనున్నారు. అలాగే వారి కుటుంబంలోని మూడు తరాల గురించి ఇందులో చూపించబోతున్నారు. హృతిక్‌రోషన్ తండ్రి రాకేశ్ రోషన్, తాతయ్య రోషన్‌లాల్ నగ్రత్ సినీ పరిశ్రమకు అందించిన సేవలను ఆవిష్కరించనున్నారు. అనిల్ కపూర్, షారూఖ్‌ఖాన్, ప్రియాంక చోప్రా లాంటి సన్నిహితులు రోషన్స్ కుటుంబం గురించి చెప్పిన ఆసక్తికర విషయాలు అభిమానులు అలరించనున్నాయి. ఈ డాక్యుమెంటరీకి శశిరంజన్ దర్శకుడు.




# వ్యాపారం

## దేశీయ స్టాక్ మార్కెట్ కుదేలు.. రూ.12.39 లక్షల కోట్ల సంపద ఆవిరి

అంతర్జాతీయ మార్కెట్‌తో పాటు ఆసియా మార్కెట్‌లో నెలకొన్న ప్రతికూల పరిస్థితులు



భారత దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలపై తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపాయి. సెన్సెక్స్ 1000 పాయింట్లు, నిఫ్టీ 350 పాయింట్ల మేర నష్టపోయింది. దీంతో సోమవారం ఒక్క రోజే మదుపర్ల సంపద ఏకంగా రూ.12.39 లక్షల కోట్లు ఆవిరయ్యింది.

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం (13 జనవరి) నాడు భారీ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్‌తో పాటు ఆసియా మార్కెట్లో నెగటివ్ సెంటిమెంట్ నెలకొనడం దేశీయ స్టాక్ మార్కెట్లపై తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపాయి. ఇన్వెస్టర్లు విక్రయాలపై మొగ్గు చూపడంతో ఉదయం ప్రారంభం నుంచి సాయంత్రం క్లోజింగ్ వరకు సూచీలు నష్టాల్లోనే ట్రేడ్ అయ్యాయి. సెన్సెక్స్ 1000 పాయింట్లకు పైగా నష్టపోగా.. నిఫ్టీ కూడా 350 పాయింట్ల నష్టంతో 23,100 పాయింట్ల దిగువున క్లోజ్ అయ్యింది.

బీఎస్ఈ సెన్సెక్స్ 1049 పాయింట్ల నష్టంతో 76,330 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 346 పాయింట్ల నష్టంతో 23,085 పాయింట్ల దగ్గర క్లోజ్ అయ్యింది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, జొమాటో, ఎల్ అండ్ టీ షేర్లు భారీ నష్టాలను మూటగట్టుకున్నాయి. అటు అమెరికా డాలర్ విలువ 2022 తర్వాత గరిష్ఠ స్థాయికి చేరింది.

భారీ నష్టాల కారణంగా మదుపర్లకు సోమవారంనాడు పీడకలగా మిగిలిపోయింది. ఒక్క రోజే ఏకంగా రూ.12.39 లక్షల కోట్ల మదుపర్ల సంపద ఆవిరయ్యింది. మరీ ముఖ్యంగా మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్ ఫండ్స్ ఏకంగా 4 శాతానికి పైగా నష్టాలను మూటగట్టుకున్నాయి.

డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ మరింత క్షీణించింది. జీవన కాల కనిష్ఠ స్థాయిలో రూ.86.18 డాలర్ల వద్దకు పడిపోయిన రూపాయి మారకం విలువ.. చివరకు రూ. 86.61 వద్ద రూపాయి విలువ స్థిరపడింది. రూపాయి మారకం విలువ 2 ఏళ్ల కనిష్ఠ స్థాయికి పడిపోవడం ఎగుమతిదారులను ఆందోళనకు గురిచేసే అంశం.

## రిటైర్మెంట్ అయినా నో టెన్షన్.. ఈ మూడు పథకాలతో ఎన్నో ప్రయోజనాలు




రిటైర్మెంట్ ప్లానింగ్ అనేది ప్రతి ఒక్కరికీ అత్యంత కీలకం. దాన్ని సక్రమంగా అమలు చేసినప్పుడే జీవితంలో ఆర్థిక ఒడిదొడుకులు ఉండవు. ఉద్యోగ విరమణ అనంతరం ప్రశాంతంగా జీవించే అవకాశం కలుగుతుంది. ఈ విషయం చ్చాలా మంది తెలిసిందే అయినప్పటికీ, దాని ప్రణాళికాబద్ధంగా అమలు చేయలేకపోతున్నారు. దీనికి ప్రధాన కారణం వారికి రిటైర్మెంట్ పథకాల గురించి తెలియకపోవడమే. ఈ నేపథ్యంలో మన దేశంలో అమల్లో ఉన్న మూడు ప్రధాన రిటైర్మెంట్ పథకాల గురించి తెలుసుకుందాం. వాటిలో డబ్బులను పెట్టడానికి ఉన్న అవకాశాలు, రాబడి, వడ్డీ, రిస్కు వివరాలు ఇవే.

పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ అనేది ప్రభుత్వ మద్దతు కలిగిన దీర్ఘకాలిక పొదుపు పథకం. ఎటువంటి రిస్కు లేకుండా ఆదాయం కోరుకునే వారికి చాలా ఉపయోగంగా ఉంటుంది. ఈ పథకం కాల వ్యవధి 15 సంవత్సరాలు. దీనిపై ఏడాదికి 7.1 శాతం వడ్డీ రేటు అందిస్తారు. ఈ రేటును ప్రతి త్రైమాసికంలో ప్రభుత్వం నిర్ణయిస్తుంది. దీనిలోని డిపాజిట్లకు ఆదాయపు పన్ను చట్టం కింద మినహాయింపులు లభిస్తాయి. సెక్షన్ 80 సీ కింద రూ.1.50 లక్షల వరకూ అందజేస్తారు. ఈ పథకంపై డిపాజిట్ పై వడ్డీకి పన్ను ఉండదు. పీపీఎఫ్ కు ప్రభుత్వం మద్దతు ఉంటుంది. వచ్చే రాబడికి దాదాపు హామీ లభిస్తుంది. పన్ను రహిత వడ్డీ, మెచ్యూరిటీ ఆదాయం అదనపు ప్రయోజనాలు. అయితే 15 ఏళ్ల లాక్ ఇన్ పిరియడ్ లిక్విడిటీని పరిమితం చేస్తుంది. దీనిలో వచ్చే రాబడులు.. ద్రవ్యోల్బణాన్ని అధిగమించకపోవచ్చు.

ఉద్యోగుల భవిష్యనిధి (ఈపీఎఫ్)

ఈపీఎఫ్ అనేది చాలా మందికి తెలిసిన పథకం. 20 లేదా అంతకన్నా ఎక్కువ మంది ఉద్యోగులు, కార్మికులు ఉన్న ప్రతి సంస్థలోనూ దీన్ని అమలు చేస్తారు. ప్రతి నెలా ఉద్యోగి, కార్మికుడికి వచ్చే జీతంలో కొంత మొత్తాన్ని దీనిలో జమ చేస్తారు. దానికి సమాన మొత్తాన్ని కంపెనీ యాజమాన్యం అందజేస్తుంది. ఉద్యోగి జీతంలో సుమారు 12 శాతం కట్ చేసి ఈపీఎఫ్ లో జమ చేస్తారు. ఈ ఆర్థిక సంవత్సరంలో దీనిపై 8.15 శాతం వడ్డీ రేటు అందజేస్తున్నారు. ప్రభుత్వం పర్యవేక్షణ ఉండడంతో రిస్కు ఉండదు. ఈపీఎఫ్ డిపాజిట్లపై రూ.1.50 లక్షల వరకూ ఉద్యోగులకు ఆదాయపు పన్ను మినహాయింపు లభిస్తుంది. పదవీ విరమణ వరకూ ఉంచితే మెచ్యూరిటీ రాబడులపై పన్ను ఉండదు. ఉద్యోగితో పాటు యజమాని కూడా డబ్బులను జమ చేయడంతో పొదుపు పెరుగుతుంది. విద్య, ఇంటి కొనుగోలు, వైద్యం, అత్యవసర పరిస్థితుల్లో పాక్షిక ఉపసంహరణలు చేసుకోవచ్చు. పీపీఎఫ్ తో పోల్చితే వడ్డీరేటు ఎక్కువగా ఉంటుంది. అయితే జీతం పొందే వ్యక్తులకు మాత్రమే దీన్ని పరిమితం చేశారు.

నేషనల్ పెన్షన్ స్కీమ్ (ఎన్పీఎస్)

పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్మెంట్ అథారిటీ (పీఎఫ్ఆర్డీఏ) నియంత్రణలో ఎన్పీఎస్ అమలవుతుంది. ఇది మార్కెట్ లింక్డ్ రిటైర్మెంట్ సేవింగ్స్ ప్లాన్. దీనిలో ఈక్విటీ, కార్పొరేట్ బాండ్లు, ప్రభుత్వ సెక్యూరిటీలు కలిపి ఉంటాయి. దేశంలోని పౌరులందరూ దీనిలో డబ్బులను ఇన్వెస్ట్ చేయవచ్చు. పదవీ విరమణ అంటే దాదాపు 60 ఏళ్ల వచ్చే వరకూ ఉంటుంది. వడ్డీ, రాబడులు 8 నుంచి 10 శాతం వరకూ ఉంటాయి. షరతులతో కూడిన పరిమిత ఉపసంహరణలకు అవకాశం ఉంటుంది. ఎన్పీఎస్ నుంచి వచ్చే రాబడులు మార్కెట్ రిస్కులకు లోబడి ఉంటాయి. మెచ్యూరిటీ కార్పస్ లో 60 శాతం పన్ను రహితం, మిగిలిన 40 శాతాన్ని యాన్యుటీ కొనుగోలు చేయడానికి తప్పనిసరిగా ఉపయోగించాలి. దీనిపై పన్ను విధిస్తారు.

## పండుగ వేళ కస్టమర్లకు అలర్ట్.. ఆ రోజు కూడా బ్యాంకులకు సెలవే..

సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటుతున్నాయి..
ఇప్పటికే.. పాఠశాలలకు, కళాశాలలకు సెలవులు
ఇవ్వడంతో అందరూ ఊర్లకు చేరుకుని సందడి
చేస్తున్నారు.. అయితే.. బ్యాంకు హాలిడేస్ పై ఇప్పటికీ..
సందిగ్ధత కొనసాగుతోంది.. భోగి రోజున సెలవు లేదు..
మకర సంక్రాంతి రోజున బ్యాంకులకు సెలవు ఉంది..
సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటుతున్నాయి..
ఇప్పటికే.. పాఠశాలలకు, కళాశాలలకు సెలవులు
ఇవ్వడంతో అందరూ ఊర్లకు చేరుకుని సందడి
చేస్తున్నారు.. అయితే.. బ్యాంకు హాలిడేస్ పై ఇప్పటికీ..
సందిగ్ధత కొనసాగుతోంది.. భోగి రోజున సెలవు లేదు..
మకర సంక్రాంతి రోజున బ్యాంకులకు సెలవు ఉంది..
అయితే.. కనుమ నాడు సెలవుపై క్లారిటీ వచ్చింది.. 15వ తేదీ కనుమ రోజు బ్యాంకులకు సెలవు ఇచ్చినట్లు బ్యాంకు ప్రతినిధులు తెలిపారు. యునైటెడ్ ఫోరం ఫర్ బ్యాంక్ యూనియన్స్, స్టేట్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ కోరిక మేరకు నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్ యాక్ట్ కింద ఏపీ ప్రభుత్వం




సెలవు ప్రకటించింది.. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం జీఓ జారీ చేసింది..
అయితే.. కనుమ నాడు..
తెలంగాణలో మాత్రం బ్యాంకులు యథావిధిగా కొనసాగుతాయి..
దీనిపై బ్యాంకర్ల నుంచి ఎలాంటి ప్రకటన వెలువడలేదు..
కాగా.. జనవరి 15న ఏపీలో బ్యాంకులకు సెలవు ప్రకటించిన నేపథ్యంలో కస్టమర్లు దానికి తగినట్లు బ్యాంకు లావాదేవీలు నిర్వహించుకోవాలని బ్యాంకర్ల ప్రతినిధులు కోరుతున్నారు.. ఆ తర్వాత మరుసటి రోజు అంటే.. గురువారం బ్యాంకులు యథావిధిగా తెరుచుకోనున్నాయి..

# వారానికో బాతు గుడ్డు తినండి..!

## ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే అస్సలు వదులుకోరు



బాతు గుడ్లు వివిధ ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటాయి. కోడి గుడ్లకు రుచికరమైన, పోషకమైన ప్రత్యామ్నాయం బాతుగుడ్లు. వాటిలో ప్రోటీన్, విటమిన్లు, విటమిన్ బి12, విటమిన్ డి, ఐరన్, సెలీనియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. అదనంగా బాతు గుడ్లు, కోడి గుడ్ల కంటే ఒమేగా-3 కొవ్వు ఆమ్లాల సాంద్రతను కలిగి ఉంటాయి. ఇవి గుండె, మెదడుకు మేలు చేస్తాయి. బాతు గుడ్లు కొంతమందికి సులభంగా జీర్ణమవుతాయి. మీ ఆహారంలో బాతు గుడ్లను చేర్చుకోవడం వల్ల మీ మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. వారానికి ఒకసారి బాతు గుడ్లు తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను ఇక్కడ తెలుసుకుందాం.. కోడి గుడ్ల కంటే రెట్టింపు ప్రయోజనం బాతు గుడ్లు వల్ల



కలుగుతుంది. బాతు గుడ్లలో ప్రొటీన్లు, విటమిన్లు, విటమిన్ బి12, విటమిన్ డి, ఐరన్, సెలీనియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. అంతే కాదు ఇందులో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ కూడా చాలా ఎక్కువ. మన గుండె, మెదడు, జ్ఞాపకశక్తికి ఈ ప్రయోజనాలన్నీ చాలా మంచివి. బాతు గుడ్లు అనేక ఆరోగ్య సమస్యలను దూరం చేస్తాయి. ఇది బరువు నిర్వహణ, కండరాల పెరుగుదల, వ్యాయామం తర్వాత కోలుకోవడానికి సహాయపడుతుంది. బాతు గుడ్లు చాలా తేలికగా జీర్ణమవుతాయి. కోడి గుడ్ల కంటే బాతు గుడ్లు చాలా ప్రయోజనాలను కలిగి ఉన్నాయని, పరిమాణం పరంగా మరింత మెరుగ్గా ఉంటాయి. ఈ విషయంలో ఎటువంటి సందేహం లేదు. వారానికి ఒకసారి బాతు గుడ్డు మీ ఆహారంలో చేర్చుకోవడం మంచిది. యాంటీఆక్సిడెంట్ లక్షణాలు.. బాతు గుడ్లలో యాంటీఆక్సిడెంట్ చర్యలో గణనీయమైన పెరుగుదల గమనించబడింది. బాతు గుడ్లలో ఉండే కెరోటినాయిడ్స్, అమినో యాసిడ్స్ యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటుంది. క్యాన్సర్ నివారణకు బాతు గుడ్లను ముఖ్యమైన ఆహారంగా తీసుకోవచ్చు. కోడి గుడ్ల కంటే డీసాల్టెడ్ బాతు గుడ్డులోని తెల్లసొన మంచి కాల్షియం శోషణను కలిగి ఉంటుంది. బరువు నియంత్రణతో పాటు, బాతు గుడ్లు కండరాల ఆరోగ్యానికి, బలానికి సహాయపడతాయి. వ్యాయామం తర్వాత వారానికి ఒకసారి బాతు గుడ్లు తినడం ఆరోగ్యానికి చాలా మంచిది. బాతు గుడ్లు కండరాల బలాన్ని పెంచుతుంది. కండరాల నొప్పిని తగ్గించడంలో సహాయపడతాయి.

## ఎండు ద్రాక్ష నీరు ఇలా తాగారంటే.. కేవలం 10 రోజుల్లోనే ఆ సమస్యలన్నీ పరార్..!



ప్రస్తుత కాలంలో ఎంతో మంది ఎదుర్కొంటున్న సమస్యల్లో అధిక బరువు కూడా ఒకటి. అధిక బరువు కారణంగా చాలా మంది అనేక అనారోగ్య సమస్యల్ని ఎదుర్కొంటున్నారు. వెయిట్ లాస్ అయ్యేందుకు ఎన్నో రకాల ప్రయత్నాలు చేస్తున్నారు. వ్యాయామం, వాకింగ్, హెల్దీ డైట్, జిమ్ ఇలా చాలానే ట్రై చేస్తున్నారు. అయితే కొన్ని రకాల సింపుల్ చిట్కాలతో కూడా వెయిట్ లాస్ అవ్వొచ్చని నిపుణులు చెబుతున్నారు. వెయిట్ లాస్ అయ్యేందుకు ఎండు ద్రాక్ష వాటర్ ఎంతగానో సహకరిస్తుంది. ప్రతిరోజూ ఎండు ద్రాక్ష నీరు తాగుతూ, మంచి డైట్ మెయిన్ టైన్ చేస్తూ.. వ్యాయామం చేస్తే మీకు కేవలం 10 రోజుల్లోనే రిజల్ట్ కనిపిస్తుంది. ఇలాంటి వాటర్ తాగడం వల్ల మీ బాడీ కూడా ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉంటుంది. మరి ఇంకా ఎండు ద్రాక్ష నీటిని తీసుకుంటే ఎలాంటి లాభాలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం. బాడీని డిటాక్సిఫికేషన్ చేస్తుంది: ఎండుద్రాక్ష నీటిని తాగడం వల్ల శరీరం డీటాక్సిఫై అవుతుంది. రోజు వారీ జీవితంలో మనకు తెలియకుండానే కాలుష్యం, తినే ఆహారం ఇలా రకరకాల కారణాల వల్ల శరీరంలో మలినాలు అనేవి చేరతాయి. కాబట్టి ఎండు ద్రాక్ష నీటిని తాగడం వల్ల శరీరంలో ఉండే మలినాలు బయటకు పోతాయి. శరీరం ఫ్రీ రాడికల్స్‌తో పోరాడే శక్తి కూడా లభిస్తుంది. నిద్ర లేమి సమస్యలను దూరం చేస్తుంది: బరువు పెరిగేందుకు నిద్ర లేమి సమస్యలు కూడా ఒక కారణంగా ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. సరైన నిద్ర లేకపోతే.. తిన్నది అరగక.. పొట్టలో కొవ్వు అనేది నిల్వ ఉండిపోతుంది. అంతే కాకుండా గ్యాస్ అసిడిటీ సమస్యలు కూడా వస్తాయి. కాబట్టి మీరు ఎండు ద్రాక్ష నీటిని తాగితే నిద్ర లేమి సమస్యల్ని దూరం చేస్తుంది. ఎలక్ట్రోలైట్ సమతుల్యత: ఎండు ద్రాక్ష నీటిలో పొటాషియం, మెగ్నీషియం వంటివి లభ్యమవుతాయి. ఇవి శరీరంలోని ద్రవాల స్థాయిల్ని కంట్రోల్‌లో ఉంచుతుంది. చెమట వల్ల కోల్పోయిన శక్తి ఈ నీళ్ల వల్ల తిరిగి వస్తుంది. నాడీ వ్యవస్థ పనితీరు, కండరాల తీరును సరి చేస్తుంది. గట్ హెల్త్: ఎండు ద్రాక్ష నీరు తాగడం వల్ల గట్ హెల్త్ కూడా మెరుగు పడుతుంది. శరీరంలో నుంచి మలినాలన్నీ బయటకు పంపుతుంది. ఎండు ద్రాక్షలో ఉండే ఫైబర్ జీర్ణ శక్తిని, మలబద్ధకం వంటి సమస్యలు రాకుండా చేస్తుంది. వెయిట్ లాస్: ఎండు ద్రాక్ష నీరు తాగడం వల్ల తక్కువ రోజుల్లోనే బరువు తగ్గుతారు. ఎండు ద్రాక్ష నీటిలో ఫైబర్ కంటెంట్ మెండుగా ఉంటుంది. కాబట్టి ఈ నీటిని తీసుకుంటే కడుపు నిండిన భావన కలుగుతుంది. గోరు వెచ్చటి నీటిలో 3 లేదా 4 ఎండు ద్రాక్షను వేసి రాత్రంతా నానబెట్టాలి. ఉదయం లేవగానే ఆ నీటిని తాగి ఎండుద్రాక్ష తినాలి.

## క్యాన్సర్ భూతాన్ని పారదోలే అద్భుత ఫలం.. ఎక్కడ కనిపించినా వదిలిపెట్టకండీ!

ఆప్రికాట్ పండు చాలా రుచికరమైన పండు. యాంటీఆక్సిడెంట్లతో నిండిన ఈ పండులో పోషకాలు కూడా ఎక్కువగా ఉంటాయి. రోగనిరోధక శక్తిని పెంచడంలో కీలకంగా వ్యవహరిస్తుంది. వీటిని రోజు వారీ ఆహారంలో క్రమం తప్పకుండా తింటే ఎన్నో ప్రయోజనాలు పొందుతారు. ఆప్రికాట్ పండును సూపర్ ఫుడ్ అని కూడా అంటారు. ఇందులో చాలా తక్కువ కేలరీలు ఉంటాయి. అయితే పోషకాలు మాత్రం పుష్కలంగా ఉంటాయి. ఆప్రికాట్ పండ్లలో బీటా కెరోటిన్, లుటిన్, పొటాషియం, విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ ఇ, జియాక్సంతిన్ అధికంగా ఉంటాయి. ఇవన్నీ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఆప్రికాట్ పండ్లు కళ్లకు కూడా చాలా మేలు చేస్తాయని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. ఇందులో బీటా కెరోటిన్, విటమిన్ ఎ, జియాక్సంతిన్ ఉంటాయి. ఈ మూడు పదార్థాలు కళ్లకు ఎంతో మేలు చేస్తాయి. ఆప్రికాట్‌పండ్లు కంటిశుక్లం, రేచీకటి ప్రమాదాన్ని తగ్గిస్తాయి. ఆప్రికాట్ పండ్లలో వివిధ రకాల ఫైబర్ ఉంటుంది. కాబట్టి ఈ పండు తింటే జీర్ణం సులువుగా కడుపు క్లీన్ చేస్తుంది. బరువు తగ్గాలనుకునే వారికి కూడా ఈ పండు ఎంతగానో ఉపయోగపడుతుంది. బీటా-కెరోటిన్, లుటిన్, జియాక్సంతిన్, విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ ఇ, యాంటీఆక్సిడెంట్లు వంటి పదార్థాలు శరీరంలోని యాంటీ-క్యాన్సర్ ఏజెంట్లుగా పనిచేస్తాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ నుండి కణాలను రక్షిస్తాయి. ఆప్రికాట్ పండ్లు శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుతాయి. ఆప్రికాట్ పండ్లలో అధికంగా పొటాషియం ఉంటుంది. కాబట్టి ఇది రక్తపోటును పెంచదు. ఆప్రికాట్ కూడా కాలేయం దెబ్బతినకుండా కాపాడుతుంది. ఈ పండు కాలేయ ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఆప్రికాట్ పండ్లు శరీరంలోని ఎలక్ట్రోలైట్స్ తగ్గకుండా కాపాడుతాయి. అంటే మీరు ఎంత కష్టపడి పనిచేసినా శరీరం బలహీనపడకుండా ఉంటుంది.

## తమలపాకును నీళ్లలో మరిగించి తాగితే ఏమవుతుందో తెలుసా..? నమ్మలేని లాభాలు..



ఇందుకోసం ముందుగా పొయ్యి మీద ఒక పాత్ర పెట్టి, ఒక గ్లాసు నీళ్లు పోసి, ఒక తమలపాకును ముక్కలుగా కట్ చేసి అందులో వేయాలి. 5 నుంచి7 నిమిషాలు మరిగించి ఆ నీటిని వడకట్టి తాగాలి. మలబద్దకం సమస్య ఉన్నవారికి ఈ తమలపాకు నీరు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. పేగు కదలికలు బాగా జరిగేలా చేస్తుంది. శరీరంలో వాపులను తగ్గిస్తుంది. తమలపాకులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు ఉండటంవల్ల ఛాతీలో పేరుకుపోయిన కఫాన్ని తొలగిస్తుంది. అలాగే జలుబు, దగ్గు, గొంతు నొప్పి నుండి ఉపశమనం కలిగిస్తుంది. మధుమేహం నియంత్రణలో కూడా తమలపాకు నీరు తోడ్పడుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచటమే కాకుండా, మధుమేహం కారణంగా వచ్చే సమస్యలను కూడా తగ్గిస్తుంది. చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్స్ స్థాయిలను కూడా తమలపాకు నీరు నియంత్రిస్తుంది. తద్వారా గుండె ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. తమలపాకులో యాంటీ ఆక్సిడెంట్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉండుటవల్ల ఆస్తమాను కూడా అదుపులో ఉంచుతుంది. అంతేగాక తమలపాకును మౌత్ ఫ్రెషనర్‌గా ఉపయోగిస్తున్నారు. ఇది నోటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. తమలపాకు నోటిలో బ్యాక్టీరియా పెరుగుదలను నిరోధిస్తుంది. అయితే తమలపాకు నీటిని ఎప్పుపడితే అప్పుడు తాగడం కూడా మంచిదికాదు. రోజులో ఒకసారి మాత్రమే తీసుకోవాలి.

## వయసు పెరిగినా యవ్వనంగా కనిపించాలంటే.. ఈ పండ్లు తినండి! ఏంజెల్స్‌లా మెరిసిపోతారు

ప్రతి ఒక్కరూ ఎల్లప్పుడూ యవ్వనంగా, అందంగా కనిపించాలని కోరుకుంటారు. దీని కోసం అనేక రకాల చికిత్సలు కూడా తీసుకుంటూ ఉంటారు. బ్యూటీ పార్లర్లలో రకరకాల చర్మ సంరక్షణ ఉత్పత్తులను వినియోగిస్తుంటారు. కానీ ప్రతీసారి ఆశించిన ఫలితాలు అందకపోవచ్చు. నిజానికి, చర్మం యవ్వనంగా కనిపించాలంటే కొన్ని ఆహారాలను డైట్‌లో చేర్చుకోవాలి. అలాగే చెడు జీవనశైలి కారణంగా కూడా చర్మ సంబంధిత సమస్యలు తలెత్తుతాయి. ఏది ఏమైనప్పటికీ, వేసవి కాలంలో సూర్యుని కిరణాల కారణంగా చర్మం దెబ్బతింటుంది. అటువంటి పరిస్థితిలో చర్మాన్ని జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం. ఆహారపు అలవాట్లు సరిగా లేకపోవడం వల్ల అతి చిన్న వయసులోనే వృద్ధాప్య సంకేతాలు కనిపిస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖంపై, ముడతలు, మచ్చలు కనిపించడం ప్రారంభిస్తాయి. చర్మం ఆరోగ్యంగా ఉండాలంటే ఏయే ఆహారాలు తీసుకోవాలో ఇక్కడ తెలుసుకుందాం.. బెర్రీ పండ్లు యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు బెర్రీలలో పుష్కలంగా లభిస్తాయి. స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీస్, బ్లాక్బెర్రీస్ తినడం వల్ల చర్మం యవ్వనంగా ఉంటుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మంలో వేగవంతమైన మార్పులను నెమ్మదించేలా చేస్తాయి. దీనితో పాటు బెర్రీలు ఆక్సీకరణ ఒత్తిడిని తొలగించడంలో కూడా సహాయపడతాయి. డ్రై ఫ్రూట్స్ బాదం, వాల్‌నట్, జీడిపప్పు, వాల్‌నట్, గుమ్మడికాయ గింజలు వంటి డ్రై ఫ్రూట్స్ చర్మానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. చర్మానికి మేలు చేసే డ్రై ఫ్రూట్స్ రోజూ తినడం వల్ల ఇందులో ఉండే విటమిన్-ఇ, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్‌లు పుష్కలంగా చర్మానికి అందుతాయి. కొవ్వు చేప నాన్ వెజ్ ఫుడ్ ఇష్టపడే వారు చర్మాన్ని కాపాడుకోవడానికి ఫ్యాటీ ఫిష్ ను తమ డైట్ లో చేర్చుకోవచ్చు. చర్మంపై కనిపించే వృద్ధాప్య సంకేతాలను నివారించడంలో ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. కొవ్వు



చేపలలో ఒమేగా -3 కొవ్వు ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మాన్ని యవ్వనంగా ఉంచడంలో సహాయపడతాయి. వీటితోపాటు గ్రీన్ టీ ద్వారా కూడా చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. గ్రీన్ టీని రెగ్యులర్ గా తీసుకోవడం వల్ల చర్మ కణాలు ఆరోగ్యంగా ఉంటాయి.

## అధిక రక్తపోటు ఎంత ప్రమాదమో తెలుసా? నిర్లక్ష్యం చేస్తే ప్రాణాపాయం తప్పదంటున్న నిపుణులు



హైపర్ టెన్షన్ కూడా ఓ విధమైన సైలెంట్ కిల్లర్. అధిక రక్తపోటు ప్రాణాలను నెమ్మదిగా హరిస్తుంది. మీకూ అధిక రక్తపోటు సమస్య ఉంటే ప్రతిరోజూ తప్పకుండా మెడిసిన్ తీసుకోవాలి. అధిక రక్తపోటు వల్ల గుండెపోటు, పక్షవాతం వంటి సమస్యలు వస్తాయి. అసలు అధిక రక్తపోటు ఎందుకు దాడి చేస్తుంది? ఈ సమస్యను ఎలా నియంత్రించవచ్చు వంటి వివరాలు నిపుణుల మాటల్లో తెలుసుకుందాం. బిర్లా హార్ట్ హాస్పిటల్‌లోని కార్డియాలజీ విభాగం సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ సబ్యసాచి పాల్ మాట్లాడుతూ.. రక్తపోటు వెనుక అనేక జీవనశైలి కారకాలను వివరించారు. వీటిలో వ్యాయామం నుంచి ఊబకాయం, ధూమపానం వరకు అనేక కారకాలు ఉన్నాయి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుందని డాక్టర్ సబ్యసాచి పాల్ అంటున్నారు. కానీ రోజువారీ ఏరోబిక్ వ్యాయామం రక్తపోటును పెంచుతుంది. ముఖ్యంగా రక్తపోటు అదుపులో లేని వారు, శరీర బరువు పెరిగినవారికి, ఊబకాయంతో బాధపడుతున్నవారికి గుండెపోటు ప్రమాదం పెరుగుతుంది. ఊబకాయం కారణంగా అబ్స్ట్రక్టివ్ స్లీప్ అప్నియా తరచుగా సంభవిస్తుంది. ఇది రక్తపోటు ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. ప్రిజర్వేటివ్స్, చక్కెర, ఉప్పుతో కూడిన ప్రాసెస్ చేసిన ఆహారాలు రక్తపోటుకు కారణమని డాక్టర్ సబ్యసాచి పాల్ చెబుతున్నారు. ఇందులో అధిక మొత్తంలో కేలరీలు, సోడియం ఉంటుంది. ఇవి అధిక రక్తపోటుతో పాటు కిడ్నీ సమస్యలు, మధుమేహం ప్రమాదాన్ని పెంచుతాయి. అధిక రక్తపోటు ప్రమాదాన్ని నివారించడానికి ఫాస్ట్ ఫుడ్ మానుకోవడం, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. రక్తపోటు ప్రమాదాన్ని నివారించడానికి, ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండాలని డాక్టర్ పాల్ సూచిస్తున్నారు. జీవనశైలి కారకాలు మాత్రమేకాకుండా, రక్తపోటుకు మరొక కారకం కూడా ఉంది. అధిక రక్తపోటుకు ఒత్తిడి కూడా కారణం. ఒత్తిడిని తగ్గించుకుని ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించడం ద్వారా అధిక రక్తపోటును అదుపులో ఉంచుకోవచ్చు. మీరు హైపర్‌టెన్షన్ రోగి అయితే, ప్రతిరోజూ తప్పనిసరిగా మందులు వాడాల్సి ఉంటుంది. బిఎమ్ బిర్లా హార్ట్ హాస్పిటల్ కార్డియాలజీ విభాగాధిపతి డాక్టర్ అంజన్ సియోటియా ఈ విషయాన్ని సూచిస్తున్నారు. చాలా మంది హైపర్ టెన్షన్ కు చికిత్స తీసుకోరని డాక్టర్ అంజన్ అంటున్నారు. సగం కంటే ఎక్కువ మందికి తమకు అధిక రక్తపోటు ఉందనే విషయమే తెలియదు. ఎందుకంటే వారు ఎప్పుడూ రక్తపోటును క్రమం తప్పకుండా టెస్ట్ చేయించుకోరు. అలాగే దీనిపై అవగాహన ఉన్న రోగులలో కూడా సగం మంది రోగులు రోజూ మందులు తీసుకోరు. ఈ కారణంగా మరణాల సంఖ్య పెరుగుతుంది. చికిత్స చేయకపోతే సమస్య మరింత తీవ్రతరం అవుతుంది. దీంతో పక్షవాతం, గుండెపోటు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి తరచుగా రక్తపోటు పరీక్షించుకోవాలి. అలాగే మందులు తీసుకోవాలని సిఫార్సు చేస్తున్నారు. ఇలాచేస్తే రక్తపోటును నియంత్రించడం సులభతరం అవుతుంది.

CINEMA NEWS

https://epaper.tarajyothi.com

# గేమ్ ఛేంజర్ పైరసీ వెనుక ఇంత మంది కుట్రదారులా

ఇటీవలే విడుదలైన గేమ్ ఛేంజర్ మొదటి రోజే హెచ్డి క్వాలిటీతో పైరసీ ప్రింట్ ప్రత్యక్షం కావడం అభిమానులను నివ్వెరపరిచింది. రెగ్యులర్ గా ఆన్ లైన్ వ్యవహారాలతో టచ్ ఉన్న వాళ్లకు ఇది తెలిసిన విషయమే. తక్కువ నాణ్యతతో సరిగా వినిపించని థియేటర్ సౌండ్ తో లీకులు జరగడం ఎప్పటి నుంచో ఉన్నదే.

[illegible] సినిమా మొత్తం బయటికి వచ్చేయడం ఇండస్ట్రీ వర్గాలను దిగ్భ్రాంతికి గురి చేసింది. దీని వెనుక ఉన్నదెవరో కనుక్కునేందుకు నిర్మాత దిల్ రాజు బృందం రంగంలోకి దిగింది. అసలేం జరిగిందనే దాని మీద పోలీసులకు కంప్లయింట్ చేయడం నుంచి చర్యలు మొదలుపెట్టింది.



గేమ్ ఛేంజర్ విడుదలకు ముందే పలువురు టీమ్ లోని కీలక సభ్యులకు కొందరు సోషల్ మీడియా, వాట్సాప్ ద్వారా మెసేజులు పంపించి భారీ మొత్తాన్ని డిమాండ్ చేశారు. ఒకవేళ ఇవ్వకపోతే హెచ్డి ప్రింట్ లీక్ చేస్తామని బెదిరించడంతో పాటు సినిమాకు సంబంధించిన కొన్ని కీలకమైన ట్విస్టులను ఎక్స్ తదితర మాధ్యమాల్లో షేర్ చేశారు. రిలీజ్ తర్వాత వాళ్ళు అన్నంత పని చేయడంతో పాటు వివిధ మార్గాల్లో వేలాది మందికి షేర్ చేశారు. దాని ప్రభావం వసూళ్ల మీద తీవ్రంగా పడింది. ఈ కుట్ర వెనుక 45 మందికి పైగా ఉన్నారని గుర్తించి పూర్తి ఆధారాలతో పాటు వాళ్ళ మీద ఫిర్యాదు చేయడంతో ప్రస్తుతం విచారణ జరుగుతోంది.

నిజానిజాలు ఎలాగూ బయట పడతాయి కానీ ఇది మాత్రం ప్రతిఒక్కరు తీవ్రంగా ఖండించాల్సిన దారుణం. మూడు సంవత్సరాలకు పైగా నిర్మాణంలో ఉండి, వందల కోట్ల పెట్టుబడిని మోస్తూ, ఇండియా నుంచి ఓవర్సీస్ దాకా పెద్ద బిజినెస్ జరుపుకుని థియేటర్లలో వచ్చిన సినిమా ఇలా అన్యాయానికి గురి కావడం చిన్న నేరం కాదు. పైరసీ కట్టడికి ప్రభుత్వాల నుంచి ఇంకా ఎక్కువ సహకారం కావాలని ఇండస్ట్రీ డిమాండ్ చేస్తున్న టైంలో గేమ్ ఛేంజర్ ఉదంతం ఒక హెచ్చరిక లాంటిది. గత రెండు నెలలుగా ఇతర తమిళ, హిందీ సినిమాలు కూడా హెచ్డి పైరసీ బారిన పడ్డాయి. త్వరగా దోషులను బయటికి తేవడం అత్యవసరం.

# వార్ 2 దర్శకుడి పాత సినిమాకు బ్రహ్మరథం



అయాన్ ముఖర్జీ అంటే తెలుగు ప్రేక్షకులకు ఇంతకు ముందు సుపరిచితమైన పేరు కాదు. జూనియర్ ఎన్టీఆర్ హృతిక్ రోషన్ కలయికలో వార్ 2కి దర్శకుడిగా ఎంపికయ్యాక సినీ ప్రియులకు రిజిస్టరయ్యాడు. బాలీవుడ్లోనే అత్యంత ఖరీదైన మల్టీస్టారర్ గా రూపొందుతున్న ఈ యాక్షన్ డ్రామా ఆగస్ట్ 14 విడుదల కానుంది. ఇక అసలు విషయానికి వద్దాం. ఇతని రెండో సినిమా 2013లో వచ్చిన ఏ జవానీ హై దివాని ఇటీవలే రీ రిలీజయ్యింది. పదకొండేళ్ల క్రితం విడుదలైనప్పుడు భారీ విజయం నమోదు చేసుకుని 188 కోట్లతో బ్లాక్ బస్టర్ గా నిలిచింది. రన్బీర్ కపూర్, దీపికా పదుకునే జోడికి చాలా పేరు తీసుకొచ్చింది. కట్ చేస్తే ఇన్ని సంవత్సరాల తర్వాత ఏ జవానీ హై దివానిని రీ రిలీజ్ చేస్తే పది రోజులుగా బ్రహ్మాండమైన ఆదరణ దక్కించుకుంటోంది. అప్పుడు మిస్ అయిన డబుల్ సెంచరీని పూర్తి చేసింది.

ఇప్పటిదాకా 12 కోట్ల 50 లక్షలు వసూలు చేసి ఫస్ట్ రన్ లో సాధ్యం కానీ రెండు వందల కోట్ల మైలురాయిని అందుకుంది. ఇప్పటికీ నగరాలు, పట్టణాల మల్టీప్లెక్సుల్లో వీకెండ్ టికెట్లు దొరకడం లేదు. బాలీవుడ్ రీ రిలీజుల్లో ఈ మధ్యకాలంలో ఇంత భారీ స్పందన దేనికీ రాలేదు. తాజాగా వచ్చిన కహోనా నా ప్యార్ హై కూడా వెనుకబడే ఉంది. ఎలాగూ గేమ్ ఛేంజర్, ఫతే తప్ప కొత్తవి లేవు కాబట్టి రన్బీర్ మూవీకి కాసులు ఇంకా వస్తాయి. ముఖ్యంగా యూత్ ఏ జవానీ హై దివానిని ఎగబడి చూస్తున్నారు. ఎలాంటి అసభ్యత లేని క్లీన్ రొమాన్స్, ఛార్ట్ బస్టర్ పాటలు, రన్బీర్ దీపిక కెమిస్ట్రీ మాములుగా పేలలేదు. 2013 స్థాయిలో రెస్పాన్స్ రావడం చూసి నిర్మాత కరణ్ జోహార్ ఆనందం మాములుగా లేదు. ఈ మధ్య వరస ఫ్లాపులతో కుదేలవుతున్న ఇతనికి పెద్ద రిలీఫ్ దక్కింది.

దేవర హిందీ వెర్షన్ డబ్బులు తేవడం తప్ప పెద్దగా ఆనందం మిగలని టైంలో ఇదిస్తున్న ఊరట అంతా ఇంతా కాదు. ఎంత సక్సెస్ అయినా, కల్ట్ స్టేటస్ దక్కించుకున్నా ఏ జవానీ హై దివాని స్ఫూర్తితో చాలా సినిమాలొచ్చాయి కానీ ఇది ఇతర భాషల్లో రీమేక్ కాకపోవడం గమనార్హం. ఏ జవానీ హై దివాని భారతదేశంలో రీ రిలీజ్ అయిన సినిమాల్లో తలపతి విజయ్ నటించిన గిల్లి (26.50 కోట్లు), తుమ్బాడ్ (37.34 కోట్లు) తర్వాత మూడవ అత్యధిక వసూళ్లు చేసిన చిత్రంగా నిలిచింది.

# ఇండస్ట్రీలో నాకు ఎవరు సాయం చెయ్యలేదు : గౌతం



ఎంత గొప్ప దర్శకుడైనా ఒక దశ దాటాక ఔట్ డేట్ అయిపోవడం.. ఫెయిల్యూర్లు ఎదుర్కోవడం.. సినిమాలు సరిగా ఆడక ఇబ్బంది పడడం మామూలే. మార్కెట్ లేని పరిస్థితుల్లో కెరీర్ ముగించడం కూడా సహజమే. కానీ ఒక దర్శకుడు ఇంకా ఫామ్‌లోనే ఉండగా.. బ్లాక్ బస్టర్లు కొట్టగల సామర్థ్యానికి ఢోకా లేకపోయినా సినిమాలు తీయలేని, తీసినా విడుదల చేసుకోలేని స్థితిలో ఉండడం విచారకరమైన విషయం. తమిళ గ్రేట్ డైరెక్టర్ గౌతమ్ మీనన్ ఇప్పుడు ఇలాంటి పరిస్థితిలోనే ఉన్నాడు. చెలి, కాక్క కాక్క ఏమాయ చేసావె, వేట్టయాడు విలయాడు లాంటి మరపురాని చిత్రాలను అందించిన ఈ దర్శకుడు.. చాలా ఏళ్ల నుంచి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. తన ప్రొడక్షన్ హౌస్ 'ఫాంటమ్ ఫిలిమ్స్' ఆర్థిక సంక్షోభంలో చిక్కుకోవడమే అందుక్కారణం. దీని వల్ల గౌతమ్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కించిన, ప్రొడ్యూస్ చేసిన చిత్రాలు ఇబ్బందుల్లో పడ్డాయి. పెండింగ్‌లో పడ్డ ఒక్కో చిత్రాన్ని బయటికి తీసుకొచ్చే ప్రయత్నాలు చేశాడు కానీ.. విక్రమ్ హీరోగా చేసిన 'ధృవ నక్షత్రం' మాత్రం మరుగునే ఉండిపోయింది. ఈ చిత్రాన్ని రిలీజ్ చేయడానికి కొన్నేళ్ల నుంచి గౌతమ్ చేస్తున్న ప్రయత్నాలేవీ ఫలించడం లేదు. చాలామందితో చర్చలు జరుపుతున్నాడు. సినిమా రిలీజ్ డేట్ అనౌన్స్ చేస్తున్నాడు. కానీ తీరా రిలీజ్ దగ్గర పడేసరికి సినిమాకు మోక్షం కలగట్లేదు. గత ఏడాది నవంబరులో రిలీజ్ అనౌన్స్ చేసి వెనక్కి తగ్గాడు.

ఈ నేపథ్యంలో గౌతమ్ చేసిన వ్యాఖ్యలు అతడి దయనీయ స్థితిని తెలియజేస్తున్నాయి. “నాకు ఇండస్ట్రీలో సాయం చేయడానికి ఎవ్వరూ లేరు. నమ్మడానికి కష్టంగా ఉన్నా ఇది నిజం. 'ధృవనక్షత్రం' విడుదల విషయంలో సమస్యల గురించి ఎవ్వరూ స్పందించలేదు. కనీసం ఏం జరుగుతోందో తెలుసుకోవడానికి కూడా ప్రయత్నించడం లేదు. ధనుష్, లింగుస్వామి మాత్రమే దాని గురించి అడిగారు. విడుదల చేయడానికి ప్రయత్నించారు. కానీ కొన్ని స్టూడియోలకు సినిమాను చూపించాను. కొన్ని సమస్యల వల్ల వాళ్లు సినిమాను తీసుకోలేదు. ప్రేక్షకులు ఇంకా నా సినిమాలను చూడాలని కోరుకుంటున్నారు. కాబట్టే నేనింకా బతికి ఉన్నా” అని గౌతమ్ వ్యాఖ్యానించాడు. మరి 'ధృవ నక్షత్రం' సినిమాను ఎప్పుడు మోక్షం కలుగుతుందో.. గౌతమ్ కష్టాలు ఎప్పటికి తీరుతాయో చూడాలి.

## చిరంజీవి వద్దనుకోవడం సరైన నిర్ణయమే



నిన్న సందీప్ కిషన్ మజాకా టీజర్ విడుదలయ్యింది. కొన్ని నెలల ముందు సంక్రాంతి రిలీజనుకున్నారు కానీ పోటీ దృష్ట్యా వాయిదా వేసుకుని ఫిబ్రవరి 27కి వెళ్లిపోయారు. రవితేజకు ధమాకా లాంటి బ్లాక్ బస్టర్ ఇచ్చాక దర్శకుడు త్రినాధరావు నక్కిన చేసిన సినిమా ఇది. నిజానికిది చిరంజీవితో ప్లాన్ చేసుకున్న చిత్రం. రచయిత బెజవాడ ప్రసన్నకుమార్ ఈ కథను ముందు మెగాస్టార్ కే వినిపించాడు. పగలబడి నవ్వుతూ విన్న చిరు సానుకూలంగా స్పందించారు కానీ రకరకాల కారణాల వల్ల కార్యరూపం దాల్చలేదు. కట్ చేస్తే అదే పాత్రని రావు రమేష్ కి అనుగుణంగా పూర్తి వినోదాత్మకంగా మార్చేశారు. అదే మజాకా. ఇదంతా ప్రెస్ మీట్ లో భాగంగా మజాకా బృందం పంచుకున్న విశేషమే. టీజర్ చూశాక ఎవరికైనా కలిగే అభిప్రాయం ఒకటే. చిరంజీవి ఇది వద్దనుకోవడం ముమ్మాటికీ సరైన నిర్ణయమే. ఎందుకంటే ఆయన ఇమేజ్, మార్కెట్ దృష్ట్యా కొడుకు ఉండగా మరో మహిళకు లైన్ వేసి పెళ్లి చేసుకోవాలనుకునే అల్లరి పాత్ర సూటవ్వదు. ఒకవేళ ఒప్పుకుని ఉంటే మార్పులు చేసేవారేమో కానీ మెయిన్ పాయింట్ అయితే మారదుగా. అందుకే కథ రాసుకున్న టైంలో ప్రసన్న కుమార్ ఎవరినైతే దృష్టిలో పెట్టుకుని డెవలప్ చేశాడో తిరిగి అదే రావు రమేష్ దగ్గరికి వెళ్లిపోవడం ఫైనల్ ట్విస్ట్. కంటెంట్ ఇప్పుడు వర్కౌట్ అవ్వొచ్చు. అఫీషియల్ గా టీమ్ చెప్పిన ముచ్చట పక్కనపెడితే ఈ స్టోరీనే చిరంజీవి హీరోగా దర్శకుడు కళ్యాణ్ కృష్ణతో చేయాలనే దిశగా స్క్రిప్ట్ పనులు జరిగాయని అప్పట్లో టాక్ వచ్చింది. భోళా శంకర్ ఫలితం చూశాక ఆయన మనసు మార్చుకుని విశ్వంభరకు ఓటేశారని చెప్పుకున్నారు. అటుఇటు తిరిగి ఎంటర్ టైన్మెంట్ ని హ్యాండిల్ చేయగల త్రినాధరావు చేతికి వచ్చింది. మారుతినగర్ సుబ్రహ్మణ్యంకి మించి రావు రమేష్ కి ఇందులో పెర్ఫార్మన్స్ పరంగా మరో మంచి ఛాన్స్ దొరికింది. ఒకప్పటి నాగార్జున మన్మథుడు హీరోయిన్ అన్షు రెండు దశాబ్దాల తర్వాత టాలీవుడ్ రీ ఎంట్రీ ఇవ్వడం విశేషం. ఆమెనే రావు రమేష్ జోడి.



# సోలోగా వచ్చి ఉంటే 'గేమ్' మారేది!

సంక్రాంతి రిలీజుల్లో రెండు వచ్చేశాయి. డాకు మహారాజ్ సూపర్ హిట్ దిశగా వెళ్తున్నట్టు మొదటి రోజు వసూళ్లు స్పష్టం చేస్తున్నాయి. గేమ్ ఛేంజర్ మిక్స్డ్ టాక్ కలెక్షన్ల మీద ప్రభావం చూపిస్తోంది. హిందీలో పర్వాలేదనుకున్నా తెలుగులో మాత్రం నెమ్మదించిపోవడం బయ్యర్లను కొంత ఆందోళనకు గురి చేస్తోంది. సంక్రాంతి సెలవులు జనవరి 19 దాకా ఉన్నాయి కాబట్టి వీలైనంత ఆలోపే రాబట్టుకోవడం కీలకం కానుంది. మొదటి రోజు వసూళ్లను 186 కోట్లుగా ప్రకటించిన నిర్మాణ సంస్థ తర్వాత సైలెంటయ్యింది. బహిర్గత పరిచిన నెంబర్ల మీద సోషల్ మీడియాలో వచ్చిన నెగటివిటినే కారణంగా చెప్పుకుంటున్నారు. పండగ టాపిక్ ని కాసేపు పక్కనపెడితే గేమ్ ఛేంజర్ కనక ఇప్పుడు కాకుండా ముందు అనుకున్నట్టు డిసెంబర్ లో సోలోగా లేదా ఫిబ్రవరి మార్చిలో సింగల్ గా వచ్చి ఉంటే ఎలా ఉండేదన్న చర్చ అభిమానుల్లో జరుగుతోంది. ఒకవేళ నిజంగా అలా చేసుకుంటే కంటెంట్ అయితే మారేది కాదు కానీ రెస్పాన్స్ పరంగా మరింత మెరుగ్గా ఉండేదన్న మాట వాస్తవం. గత ఏడాది పుష్ప 2, దేవర, కల్కి లాంటివన్నీ ఏ కాంపిటేషన్ లేకుండా వచ్చినవి. కానీ గేమ్ ఛేంజర్ ఒకేసారి డాకు మహారాజ్, సంక్రాంతికి వస్తున్నాంతో తలపడాల్సి రావడంతో చిక్కులు తప్పలేదు. ఇక్కడ తమిళ వెర్షన్ ప్రస్తావన కూడా తేవాలి. దర్శకుడు శంకర్ బ్రాండ్ మీద ఎక్కువ మార్కెటింగ్ జరిగిన గేమ్ ఛేంజర్ కు తమిళంలో విశాల్ మదగజరాజా, బాలా వనంగాన్, జయం రవి కాథలిక్క నేరమిల్లై స్పీడ్ బ్రేకర్స్ లా అడ్డుపడ్డాయి. తెలుగుని మినహాయించి కేవలం తమిళం మాత్రమే తీసుకున్నా గేమ్ ఛేంజర్ కు పది కోట్ల లోపే వచ్చిందనే ట్రేడ్ టాక్ ఆందోళన కలిగించేదే. ఇండియన్ 2, ఐ కన్నామెరుగ్గా ఉన్నా గేమ్ ఛేంజర్ కేవలం పోటీలో ఉండటం వల్లే ఎక్కువ ప్రభావితం కావడం రేంజ్ మారుస్తోంది. ఇంకోవైపు ప్రొడక్షన్ హౌస్, హీరో, దర్శకుడు అందరూ పోస్ట్ రిలీజ్ ప్రమోషన్లను పక్కన పెట్టేశారు. కనీసం వారం పది రోజులు సౌండ్ చేసి ఉంటే బాగుండేదని మెగా ఫ్యాన్స్ కామెంట్.

# బాలీవుడ్ పాలిట ఆపద్బాంధవులు మనమే

ఒకప్పుడు హిందీలో తెలుగు హీరోల డబ్బింగులు రిలీజ్ చేయాలంటే పెద్ద రిస్క్. కనీస ఆదరణ దక్కుతుందో లేదోననే అనుమానం నిర్మాతలకు వెనక్కు లాగేది. సీనియర్ హీరోలు బాలీవుడ్ స్ట్రెయిట్ మూవీస్ చేసి హిట్లు కొట్టినా అవి మరీ పెద్ద రేంజ్ కు చేరుకోలేకపోయాయి. కానీ బాహుబలి నుంచి పుష్ప దాకా సీన్ మొత్తం మారిపోయింది. ఎంతగా అంటే ఉత్తరాది రాష్ట్రాల థియేటర్లు, మల్టీప్లెక్సులు, డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థకు మన సౌత్ డబ్బింగ్ లే ప్రాణవాయువయ్యేంత. ఒకరకంగా చెప్పాలంటే ఆపద్బాంధవుడి పాత్రను పోషిస్తున్నట్టే. అదెలాగో 2024 ఆర్ మ్యాక్స్ బాక్సాఫీస్ రిపోర్ట్ చూస్తే అర్థమవుతుంది. ఇండియాలో గత ఏడాది మొత్తం అన్ని బాషల బాక్సాఫీస్ గ్రాస్ 12 వేల కోట్లు. అంతకు ముందు సంవత్సరంతో పోలిస్తే 167 కోట్లు ఎక్కువ. కేవలం హిందీనే పరిగణనలోకి తీసుకుంటే 4679 కోట్ల గ్రాస్ తీసుకొచ్చింది. అందులో 31 శాతం డబ్బింగ్ సినిమాలే. ఒక్క పుష్ప 2 ది రూల్ హిందీ వెర్షనే 889 కోట్లు ఇచ్చింది. స్ట్రెయిట్ సినిమాలనే పరిగణనలోకి తీసుకుంటే బాలీవుడ్ మొత్తం గ్రాస్ 37 శాతం



తగ్గిపోవడం ఆందోళన కలిగించే విషయం. స్త్రీ 2, ముంజ్యా, భూల్ భులయ్యా 2 లాంటి దెయ్యాల చిత్రాలు ఆదుకోబట్టి సరిపోయింది కానీ లేదంటే పరిస్థితి ఇంకా దారుణంగా ఉండేదనే మాట వాస్తవం. తెలుగు చూసుకుంటే స్థిరంగా 15 నుంచి 20 శాతం ఎదుగుదల ఉండటం విశేషం. కల్కి 2898 ఏడి, దేవర, పుష్ప 2 లాంటివి ప్యాన్ ఇండియా రేంజ్ లో సక్సెస్ కావడం దీనికి దోహదం చేసింది. ఇప్పుడీ 2025లోనూ హిందీ మార్కెట్ సౌత్ మీదే ఆశలు పెట్టుకుంది.దహరిహర వీరమల్లు, విశ్వంభర. కోహినూర్, ది రాజా సాబ్, ఫౌజీ లాంటివి మన స్థాయిని మరింత పైకి తీసుకెళ్ళబోతున్నాయి. ఇక్కడ మిక్స్డ్ టాక్ తో పోరాడుతున్న గేమ్ ఛేంజర్ హిందీలో మంచి వసూళ్లతో రన్ కావడం మన సినిమాలకు వాళ్ళెంత కనెక్ట్ అవుతున్నారో చెప్పేందుకు సరిపోయే ఉదాహరణ. క్రికెట్ కి ఐసిసి లాగా భారతీయ సినిమాకు టాలీవుడ్ అవుతుందేమో.

# పంజా విసిరిన డాకు - మొదటి రోజు రికార్డు బ్రేకు

హ్యాట్రిక్ బ్లాక్ బస్టర్స్ తో ఊపుమీదున్న బాలకృష్ణ మరో ఘనవిజయంతో కొత్త రికార్డుకి శ్రీకారం చుట్టబోతున్నట్టు డాకు మహారాజ్ ఓపెనింగ్స్ తో అర్థమైపోయింది. తొలి రోజు ప్రపంచవ్యాప్తంగా 56 కోట్ల గ్రాస్ వసూలైనట్టు సితార సంస్థ అధికారికంగా ప్రకటించింది. నిన్న తెల్లవారుఝామున ఏపీలో బెనిఫిట్ షోలతో మొదలైన పాజిటివ్ టాక్ క్రమంగా పెరగడంతో దాని ప్రభావం సానుకూలంగా ఇతర షోల మీద పడి ఆక్యుపెన్సీలు భారీగా నమోదయ్యాయి. ముఖ్యంగా నైజాం, సీడెడ్ లాంటి ప్రాంతాల్లో డాకు ముద్ర బలంగా ఉందని, పలు కేంద్రాల్లో రికార్డు నెంబర్లు నమోదు కావడం ఖాయమని డిస్ట్రిబ్యూటర్ల టాక్. ఇది బాలయ్య కెరీర్ లో అత్యధిక డే 1 రికార్డు. గతంలో ఇది వీరసింహారెడ్డి పేరు మీద ఉండగా ఇప్పుడు డాకు మహారాజ్ దాన్ని దాటేసింది. దర్శకుడు బాబీ ఇచ్చిన ఎలివేషన్లు, తమన్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ కి అభిమానులు ఊగిపోతున్నారు. పెద్ద డైలాగులు లేకుండా ఇంత మాస్ హీరోయిజం పండించడం పట్ల ప్రశంసల వర్షం



కురిపిస్తున్నారు. హెచ్చుతగ్గుల మీద కొన్ని కామెంట్స్ ఉన్నప్పటికీ పండగ సీజన్ లో మాస్ కి కాలక్షేపం చేయించడంలో డాకు మహారాజ్ విజయవంతం కావడంతో కలెక్షన్లు భారీగా ఉన్నాయి. రేపు సంక్రాంతికి వస్తున్నాం టాక్ బట్టి ఏ మేరకు ప్రభావం ఉంటుందో అంచనా వేయొచ్చు. ప్రమోషన్ టైంలో నిర్మాత నాగవంశీ చెప్పినట్టు యాక్షన్ బ్లాక్స్ బ్రహ్మాండంగా వర్కౌటయ్యాయి. రిపీట్ ఆడియన్స్ వచ్చేందుకు ఇది దోహదం చేయనుంది. పాటలు తక్కువగా ఉన్నప్పటికీ ఇంత ఫలితం దక్కడం విశేషం. ఊర మాస్ అంశాలు తగ్గినట్టు అనిపించినా ఆ లోటేమి తెలియనివ్వకుండా ఒక సరికొత్త ట్రీట్ మెంట్ తో డాకు మహారాజ్ ని తీర్చిదిద్దిన వైనం ప్రశంసలు అందుకుంది. ఫైనల్ స్టేటస్ ఎక్కడ నిలబడుతుందనేది చెప్పడానికి కనీసం పది రోజులు పడుతుంది కాబట్టి అప్పటిదాకా వెయిట్ చేయాలి. యుఎస్ లో మొదటి రోజే 1 మిలియన్ దాటేసిన డాకు మహారాజ్ అక్కడా మైలురాళ్ళు నమోదు చేయనుంది.

Printed & Published Owned by, B.Srinivas,H No:6-3-439,Kishan Nagar,Karimnagar, Telangana,505001.Printed at Sri Balaji Printing Press.
H No. 4-4-55, Tilak Road, Karimnagar.(TS). RNI No: APTEL/2006/19056, Cell : 63055 84064, Mail: tarajyothi999@gmail.com